30030 3

File Copy
Public Relations Dept. A.P.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రత్యేక వ్యాసాలతో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం మీ పత్రిక చదువుచున్నారా?

ఆంధ్రపత్రిక

కవిరాజ్ యునాన్ యన్ సేన్ & కంపెనీ
కలకత్తా వారిచే తయారు చేయబడిన ప్రసిద్ధమైన
దంతధావనచూర్ణ
సమస్త దంతవ్యాధులయందు అమోఘముగా పనిచేయును
కవిరాజ్ యన్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా-1.
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలే డిస్ట్రిబ్యూటర్స్
ఉమ్మెట్రెడ్ బిజినెస్ మిలు 30 గుంటూరు

Regd. H. No. 506 FOUNDER DESODDARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 302

విజయవాడ ఆదివారం 4—2—1968 THE ANDHRA PATRIKA MORNING ** 10 పుటలు : 15 పైసలు

ఎక్కువ దిగుబడి ఇచ్చే ముతకరకం ధాన్యాలపై పరిశోధన ఆవశ్యకత

ఆహార కొరత నివారణకు ఒక మార్గంగా కేంద్ర మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ సూచన

రాపూరు ఉపఎన్నిక

పోటీలేకుండా సంజీవరెడ్డి ఎన్నిక

నెల్లూరు, ఫిబ్రవరి 3 : రాపూరు అసెంబ్లీ నియోజకవర్గంనుండి శ్రీ ఆనెం సంజీవరెడ్డి గారు పోటీ లేకుండా ఎన్నికయినట్లు ప్రకటించబడింది.

వీరితోబాటు నామినేషన్లు చేసిన శ్రీయుతులు ఎం. ఆదినారాయణరెడ్డి, డి. రావుగోపాలరెడ్డి, సోమసెట్టి నరసింహులుచెట్టి, డి. మస్తాన్‌నాయుడు గార్లు గడువులోగా నామినేషన్‌పత్రాలనుఉపసంహరించుకొన్నారు.

ఈ ప్రకటన జరుగుతున్న సమయంలో అక్కడ చేరిన జనం శ్రీ సంజీవరెడ్డిగారు పోటీ లేకుండా ఎన్నిక అవడానికికృషిచేసిన మంత్రి శ్రీ కె. విజయభాస్కర్‌రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డికిజై జైధ్వానాలుచేశారు.

పోటీలేకుండా ఎన్నికకు అవకాశం కల్పించినందుకు శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లకు, రాపూరు వోటరు మహాశయులకు శ్రీ సంజీవరెడ్డిగారు కృతజ్ఞత తెలియజేశారు. (స్వ.వి.)

వ్యవసాయం పట్లగతంలో చూపిన నిర్లక్ష్యమే ఈనాటి మనదుస్థితికి కారణమని హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 3:

"పెక్కు సంవత్సరాలపాటు ప్రయాసపడి, అనుభవంలో పరీక్షించి మన భూసారానికి, వర్షపరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకున్న కొన్ని రకాల ముతక ధాన్యాలకు, మన వ్యవసాయ పరిశోధనలో సముచితమైన స్థానం లభించలేదనీ, మన పరిశోధకులు, నిపుణులు వీటిని గూర్చి కట్టుదిట్టమైన పరిశోధన జరపాలనీ కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నేడు ఇక్కడి సూచించారు.

"ఈ ధాన్యాలలో హెచ్చు దిగుబడి ఇచ్చే వంగడాలను రూపొందించుకోగలిగితే, మన ఆహారోత్పత్తి బాగా పెరుగుతుంది. ఆహారరంగంలో ఈనాటి కొరతను నివారించుకొని తగినంత ఆహారాన్ని పండించుకునేందుకు సర్వవిధాల కట్టుదిట్టమైన కృషిజరపడం అత్యంతావశ్యకం" అనికూడా శ్రీ జగ్జీవన్‌రామ్ రాజేంద్రనగర్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తృతీయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ వివరించారు.

వ్యవసాయకార్యక్రమాలకు కేవలము మాటలలోనూ వ్రాతలలోనుమాత్రమేకాక, ఆచరణలో కూడా అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ఉద్ఘాటించారు.

దేశంలో నెలకొన్న ఆహార కొరతను, ఆహార దిగుమతులపై ఆధారపడవలసి వస్తున్న పరిస్థితిని ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు : వ్యవసాయంపట్ల ఏళ్ల తరబడి మనం చూపిన అశ్రద్ధ ఫలితాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నాం. అది మన ప్రధాన పరిశ్రమ కావలసింది.

మనకు ఉన్న సాధనసంపత్తిని వినియోగించుకొని, ప్రజల స్వచ్ఛంద కృషిద్వారా చేయగలిగింది చాలా ఉన్నదనికూడా శ్రీ జగ్జీవన్‌రామ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తృతీయ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు. "అట్టి పెట్టుబడితో నిమిత్తం లేకుండా కేవలం మట్టివనితో పూర్తి అయ్యే చిన్ననీటిపారుదల పథకాలపట్ల, భూసార పరిరక్షణ కార్యక్రమాలపట్ల ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించినట్లయితే, గొప్ప ఫలితాలను సాధించవచ్చు. గ్రామాల పునర్నిర్మాణపు కృషిలో ప్రజలు పాల్గొనడానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి" అనికూడా ఆయన వివరించారు.

వ్యవసాయ పరిశోధనకు తగినంత ప్రాధాన్యం ఇవ్వక హెచ్చు వంటలు వండించేందుకై విజ్ఞానశాస్త్రాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోనడానికి చేస్తున్న ప్రయత్నం మూలంగా కాలం వృథా అవుతున్నందుకు కేంద్రమంత్రి విచారం వ్యక్తంచేశారు. ముతక ధాన్యాల విషయమై కట్టుదిట్టమైన పరిశోధన జరుపవలసిందని పరిశోధకులను, నిపుణులను ఆయన కోరారు.

మన ఆహార సమస్య జాతీయ ఆదాయం పెరగడంవల్ల కలిగిన పరిణామాలలో ఒకటున్న విషయం విస్మరించే దోరణి కనిపిస్తున్నదనీ, జీవనప్రమాణం పెరగడం మూలంగా ముతక ధాన్యాల స్థానే సన్నధాన్యాలు వాడకంలోకి వచ్చాయన్న సంగతి తరచు మరచిపోతున్నా

(మిగతా 2 వ పేజీలో)

అమ్మకం పన్ను చట్టం సవరణ

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో బిల్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—మోటారు స్పిరిట్ విక్రయాన్ని అమ్మకం పన్ను చట్టం క్రిందకు తీసుకొని రావడానికి వీలుగా రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశంలో 1957 ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టాన్ని సవరిస్తారు.

ప్రస్తుతం 1960 ఆంధ్రప్రదేశ్ మోటారు స్పిరిట్ పన్ను చట్టం క్రింద మోటారు స్పిరిట్‌పై ఈ రాష్ట్రంలో పన్నును విధించడం జరుగుతోంది.

అమ్మకం పన్ను సవరణ బిల్లును గెజెట్‌లో ప్రకటించారు. మోటారు స్పిరిట్ విక్రయం పన్ను విధించడానికి ప్రత్యేకమైన చట్టం అవసరంలేదని భావించడం జరిగిందని బిల్లులో పేర్కొన్నారు.

సింగిల్ పాయింటు పన్ను విధించే కొన్ని సరకులపై ప్రస్తుతపు పన్నురేటును మూడు శాతంవరకు పెంచడానికి మరి కొన్ని వస్తువులపై ఏడుశాతంనుంచి 9 శాతానికి హెచ్చించడానికి బిల్లు ఉద్దేశించబడింది. అలాంటి సరకులపై పొరుగు రాష్ట్రాలలో పది శాతం పన్ను విధిస్తున్నందువల్ల ఈ చర్యను తీసుకొన్నారు.

సవరణ బిల్లు వల్ల పన్ను పెరిగే వస్తువులు ఇనుప కుర్చీలు, ట్యూబులు, రబ్బర్‌తో చేసిన ఇతర వస్తువులు. నగలు, ప్రత్తి నూలు తుక్కు, వేరుశనగనూనె, శుద్ధి చేసిన నూనె, వేరుశనగ పిండి, కోల్‌స్టైట్, బొగ్గు. వెదురు, కృత్రిమ సిల్కునూలు, నాపరాళ్లు, మొదలైన రాళ్లు, ట్రాక్టర్లు, బుల్‌డోజర్ల విడిభాగాల విషయంలో పన్ను విధాన్ని మల్టీ పాయింట్‌నుంచి సింగిల్ పాయింట్‌కు మార్చడానికికూడా బిల్లు ఉద్దేశించబడింది.

గోవులు వెచ్చిన ఘోరప్రమాదం

కొద్దిలో తప్పిన ఉపద్రవం

బొంబాయి, ఫిబ్రవరి 3 : న్యూయార్క్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం నేటి తెల్లవారు రూమున బయలుదేరినప్పుడు రన్‌వేలో రెండు ఆవులను ఢీకొన్నది. 65 మంది ప్రయాణం చేస్తున్న ఆ విమానం పెద్ద ప్రమాదాన్ని తప్పించుకున్నది. ప్రయాణికులను మరొక విమానంలోకి మార్చగా వారు 8 గంటలు ఆలస్యంగా బయలుదేరారు.

తెల్లవారుఝామున ఒంటిగంటకు విమానం బయలుదేరుతుండగా ఆవులు ఇంజనులో చిక్కుకుపోయాయి. విమాన సారథి కెప్టెన్ లాల్‌కాకా రెండు గంటల అనంతరం విమానాన్ని తిరిగి స్థావరానికి తేగలిగారట.

సమాజ జీవితంపై ధనప్రభావం

ప్రజల స్వాతంత్ర్యానికి, స్వేచ్ఛకు ముప్పు అని శ్రీ నందా హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 3—దేశంలోని అన్ని రంగాలపైనా ధన ప్రభావం అది విదేశాలనుంచి వచ్చినా, స్వదేశంలోనిదైనా—వున్నంతకాలం దేశంలో నిజమైన స్వాతంత్ర్యం గాని లేదా స్వరాజ్యంగాని వుండదని మాజీ కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నే డిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

తాను ఇటీవల స్థాపించిన "నవజీవన సంఘం" ఆదర్శాలు, కార్యక్రమాలను గురించి వివరించిన సందర్భంలో పై విధంగాచెప్పారు.

అన్ని అవినీతి చర్య లలోకి ధన ప్రభావం నిక్కీలి అవినీతికరమైనదని దేశంలో రాజకీయాలు ధనం ప్రభావానికి పూర్తిగా లోనైనవని ఆయన విమర్శించారు.

కాంగ్రెసుపార్టీ సోషలిజాన్ని సాధించగలదన్న నమ్మకం తనకు లేదని, అది ప్రస్తుతమున్న రూపంలో సోషలిజాన్ని తీసుకురాలేదని, కాంగ్రెసువాదులకు ముఖ్యతత్వం, అధికారదాహం తప్ప సోషలిజం పట్ల ఆసక్తి లేదని ఆయన అన్నారు.

తాను ప్రభుత్వంలో వున్నప్పుడు తాను కనుగొన్న లోపాలను సరిదిద్దడానికి అశక్తుడనైనానని అటువంటి వాతావరణం వుండేదని, సాధువుల ప్రదర్శన సందర్భంలో దవర్జన్యం, హత్యాకాండ జరిగినందుకుగాక, కలుషిత వాతావరణం పున్న కారణంగానే తాను ప్రభుత్వంనుంచి వైదొలగానని శ్రీ నందా పేర్కొన్నారు.

సాంఘిక న్యాయం, సంక్షేమం లక్ష్యంగాగల నవజీవన సంఘం అభివృద్ధికి ముఖ్యత్మని అడుగుజాడలలో కృషి చేయగలదని, ఇప్పటికే నాలుగు రాష్ట్రాలలో తమ సంస్థ శాఖలు పని చేస్తున్నవని, త్వరలో ఆంధ్రలోకూడా ఏర్పాటు కానున్నదని ఆయన తెలిపారు.

దానాంగ్‌పై మళ్లీ వియత్నాంగ్‌ల దాడి

హ్యూలో తీవ్రపోరాటం : సైగాన్ వీధులలో సంఘర్షణ అంతం

సైగాన్, ఫిబ్రవరి 3:

దానాంగ్ విమాన స్థావరంపై నేడు వియత్నాంగ్‌లు మరల దాడిచేసి గుళ్ళవర్షం కురిపించారు. కాని నష్టం చాలా తక్కువగా కలిగిందని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు.

హ్యూ పట్టణంలో నేటికూడ పోరాటం కొనసాగింది.

దాలాత్ పట్టణాన్ని వియత్నాంగ్‌ల నుంచి మిత్రసైన్యాలు వశం చేసుకున్నాయి. కాని ఈ పట్టణంలో తీవ్ర సంఘటనం కనిపిస్తోంది.

వెంకాంగ్ డెల్టాలోని విన్‌లాంగ్‌లో 300 మంది గెరిల్లాలు పట్టణం అంతటా చెదురుమదురుగావ్యాపించివున్నట్లుతెలుస్తోంది. ఇక్కడి అమెరికా నౌకా స్థావరాన్ని వియత్నాంగులు ఆక్రమించుకున్నారు. కాని దానిని అమెరికా సైనికులు తిరిగి తమ స్వాధీనం చేసుకున్నారు.

సైగాన్ ప్రాంతంనుంచి వెళ్లిపోతున్న ఒక వియత్నాంగ్ దళానికి, అమెరికా, దక్షిణ వియత్నాం సైన్యాలకు సైగాన్ బయట ఘర్షణ జరిగింది.

అదనంగా 3వేలమంది ఉత్తర వియత్నాం సైనికుల రాక

సైగాన్, ఫిబ్రవరి 3 : దక్షిణ వియత్నాం పాత రాజధాని అయిన హ్యూనగరం సమీపానికి ఉత్తర వియత్నాం సైనికులు 3000 మంది కొత్తగా చేరుకున్నారని, ఆ నగరంలో ఉన్న 2500 మంది అమెరికన్, దక్షిణ వియత్నాం సైనికులు వారిలో తీవ్ర పోరాటం సాగిస్తున్నారని తెలియవచ్చింది. నిన్న దేశమంతటా కూడా కమ్యూనిస్టు గెరిల్లాలకు ప్రభుత్వ సైనికులకు మధ్య మూడవ రోజుగా తీవ్ర పోరాటం సాగింది. గెరిల్లాలకు అధిక సంఖ్యం కలిగించినట్లు ప్రభుత్వదళాలు పేర్కొంటున్నప్పటికీ, వియత్‌కాంగ్, ఉత్తర వియత్నాం దళాలు దక్షిణ వియత్నాం పట్టణాలపై తమ

(మిగతా 6 వ పేజీలో)

పేద ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు

ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 3: అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరాలు హెచ్చుగా వనరులు తగ్గుగా వుంటూన్నాయి. అట్టి పరిస్థితులలోకార్యక్రమాలు ఏవి, ఎందుచేత వెనుకనని నిర్ణయించుకోడంలో పరిపాలకుల ప్రతిభ ఆధారపడి వుంటుందని నగరపాలక సంఘం మురికి వాడల నిర్మూలన పథకం క్రింద పదిలక్షల రూపాయలతో నిర్మించిన రెండు అంతస్తుల భవనానికి మలక్ పేటలో ప్రారం

(మిగతా 3 వ కాలంలో)

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ మహాసభలం
తెనాలిలో — ఫిబ్రవరి 9, 10 తేదీలలో
అధ్యక్షులు : ఆచార్య రంగా (భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు)
ప్రారంభకులు : శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్ ఒరిస్సా ముఖ్యమంత్రి
కార్యక్రమం : 9—2—68 రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ కార్యవర్గ, సర్వసభ్య సమావేశములు. 10—2—68 ఉ. 9—1 గం. వరకు ప్రతినిధుల సమావేశము (గెయిటీ థియేటరులో) సా. 3—30నుండి పూరేగింపు. సా. 6 గం. నుండి బహిరంగసభ
సభానంతరం భరతనాట్య కళాభూషణ శ్రీమతి కనకదుర్గ నాట్య ప్రదర్శన.
ప్రజలు పేరాదిగా పాల్గొని జయప్రదం చేయండి. ఆహ్వాన సంఘం.





సంఘ వ్యతిరేక ధోరణులం

రూపురూపాలని రచయితలకు శ్రీ గోపాలరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

వరంగల్, ఫిబ్రవరి 3: సమాజంలో ప్రబలుతున్న భయంకర సంఘంవ్యతిరేక దోరణులను రూపుమాపి తద్వారా పతనావస్థను అందుకొంటున్న భారత దేశాన్ని బలమైన పునాదులపై పునర్నిర్మించడానికి రచయితలుతమ రచనలద్వారా కృషిచేయాలని ఆంధ్ర రచయితుల తృతీయ మహాసభలను ప్రారంభిస్తూ ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ ఉద్బోధించారు.

శ్రీపురి దుర్గాభాయ్‌దేశముఖ్ సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర విద్యా వర్ధని బహుజాల సాధక ఉన్నత పాఠశాల ఆవరణలో రమణీయ వాతావరణంలో సభ ప్రారంభమైంది.

సభకు ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలలోని రచయితలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

(7వ కాలం తరువాయి)

భోజనం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అన్నారు.

సభకు నగర మేయరు శ్రీ కొండారెడ్డి అధ్యక్షత వహించారు.







అమ్మకము

అమ్మకమునకు 5Y.H.R.శక్తిగల హారిజాంటల్ ఆయిల్ ఇంజను 26H.P.ఒక సంవత్సరం వాడినది. వివరములకు ఎస్. వెంకటస్వామి నాయుడు, బాంబే స్టేటు ఫ్యాక్టరీ, మార్కాపురం, కర్నూలుజిల్లా.

వైద్యము

శ్రీ వెంకటేశ్వర వైద్య నిలయము కోస్వారు వయా కాకినాడ, తూ. జిల్లా. ఉబ్బసమువివిధమైన నరైవసు త్రిగాగుచేయగల నమర్థులు డా. యస్. రాయుడు & బ్రదర్సు వివరములకు: పచ్చిగోళ్ళ సూర్యనారాయణ, కాపేరు, వయా రాజమండ్రి, తూ.గో.జిల్లా.

TRAINING

TYPEWRITER MECHANIC గా శిక్షణ పొందగోరు యువకులకు మంచి అవకాశము. ప్రాస్పెక్టస్ కొరకు రు.1/— M.O చేయుండి. Principal, Typewriter Mechanic's Training Institute, Kothapet, Guntur—1.

వైద్యము

నత్తి, యుందా డా. సూరత్‌కర్, "అంటి స్టామర్‌సెట్" వాడి చక్కగా మాట్లాడండి, అనేకులాభపడ్డారు. Ramakant Bros, 480, Shanwarpeth, Poona 2. ఉత్తరాలు. ఇంగ్లీషులో వ్రాయవలయును.

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12 నెలలకు జాతకము రు2/— ప్రశ్నలు 3. రు. 2/—పూర్తిపేరు, జాబు(వానినైనా పంపి వెళ్లినవాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ నైన్, అరండల్ పేట,గుంటూరు—2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ, చిత్తూరు తూర్పు డివిజను

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా చిత్తూరుజిల్లా ఈస్టు డివిజనులోని 1968—69వంటచెరుకు కంపలు చిత్తూరు ఈస్టు డివిజను ఫారస్టు ఆఫీసు ఆవరణములో 12—2—68వ తేదీన సాయంత్రం 2 గంటలకు చిత్తూరు ఈస్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమించబడిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

వేలం చేయదలచినవారు, వారికి కావలసిన ఇతరవివరాలకు చిత్తూరుజిల్లా ఈస్టు ఫారెస్టు ఆఫీసరువారిచేగాని లేక ఈ డివిజను రేంజి ఆఫీసర్లమగాని సేరుగాగాని పోస్టుద్వారాగాని సంప్రదించవచ్చును.

సి. హెచ్. లక్ష్మీపతి,
జిల్లా అటవీశాఖాధికారి
చిత్తూరు తూర్పు డివిజను.

వేలం నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా డోకిపర్రు గ్రామములో వేంచేసియున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి దేవస్థానమునకు చెందిన సంపూర్ణ పొక్కుభుక్తములుగల డోకిపర్రు గ్రామములో సర్వేనెం.549 5 యు0—40 సెంట్లు ఖండ్లు కట్టుకొనుటకు పనికివచ్చు జాళి నివేసస్థలమును పదరు దేవస్థానమువద్ద ది. 24—2—68 వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బందరు యండోమెంట్సు డిపార్టుమెంటు లసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున పై దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే బహిరంగ వేలంలో విక్రయింపబడును. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా రూ. 500—లు ధరావతు చెల్లించవలెననియు మరియు పదరు వేలంపాట షరతులు పగ్గేలా వివరములు దేవస్థానం ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరువద్దనుండి పొందవచ్చుననియు యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

కోట జగన్‌మోహనరావు, ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు
డోకిపర్రు, 1—2—68.

ఆంధ్రప్రదేశ్ సర్వే డిపార్టుమెంటు

వేలం నోటీసు

నెం. III సర్వే పార్టీ, హైదరాబాదు వారికి చెందిన ఉపయోగంలేని APV 780 పార్డ్ మోడల్ జీపు, ఉన్నది ఉన్నట్లే, ఉన్న చోటనే అను పద్ధతిన సెక్రస్ రూమా మోటార్ వర్క్సు విశాఖపట్టణంనందు 8—3—68తేది ఉ. 11 గంటలకు బహిరంగవేలములో విక్రయింపబడును. పని దినములలో వీనాథైనను శుభ్రపరుచు తగిన చేసుకొన వచ్చును.

2. ప్రభుత్వముపారి పాట రు. 1500 లతో ప్రారంభమగును. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా పాటలను బరువు ఆఫీసరు వద్ద రు. 200 వంతును డిపాజిట్టు చేయవలయును.

3. పాట కొట్టివేసిన వెంటనే హెచ్చు పాటదారు, పాట మొత్తమును పూర్తిగా చెల్లించి, బండిని తీసుకునిపోవలెను. అట్లు చెల్లించి తీసుకొనిపోవుదల ధరావతు మొత్తమును ప్రభుత్వము భుక్తపరచుకొనును.

4. సాధారణముగా హెచ్చు పాట అంగీకరించబడును. కాని బండిని వేంనేయు అధికారి ఎట్టి కారణములను తెలియజేయకనే పాటను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు లేక రద్దుపరచుటకు అధికారము కలిగియున్నారు మరియు హెచ్చుపాటదారుని లేక మరి ఏ ఇతర పాటదారుని అంగీకరించు బాధ్యత కూడా వహించరు.

ఎస్. రామలింగేశ్వరరావు,
అసిస్టెంట్ డైరెక్టర్
నెం. III సర్వే పార్టీ, హైదరాబాదు

క్షీరోత్పత్తిలో ప్రతి టా 2 పథకాలు బహూకరణ

డాక్టర్ అయ్యా వెల్లడి: హైదరాబాదులో 5 నుంచి పాడి పరిశ్రమ మహాసభ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: పాల ఉత్పత్తిలో ఉత్తమ ఫలితాలను సాధించినవారికి ఈ పిటమంచి ప్రతి సంవత్సరమూ రెండు స్వర్ణ పతకాలను యిస్తారు. వీటిలో ఒకటి విజయవాడ ప్రాంతానికి, రెండవది తెలంగాణా ప్రాంతానికి యిస్తారు. ఈ విధంగా పాల ఉత్పత్తికి మొదటి సారిగా గుర్తింపు లభిస్తాంది.

ఈ విషయాలను భారత పాడి పరిశ్రమ శాస్త్రజ్ఞులసంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. అయ్య నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

పాడి పరిశ్రమకు సంబంధించిన ఐదవ మహాసభను యిక్కడ జ్యూబిలీ హాల్‌లో ఈనెల 5 వ తేదీన కేంద్ర ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ ప్రారంభిస్తారు.

ఈసందర్భంగా శ్రీ అయ్య పత్రికలవారితో మాట్లాడుతూ, యీ దేశంలో గత రెండు దశాబ్దాలలోను పాడి పరిశ్రమ త్వరితగతిని అభివృద్ధి చెందిందనీ, దీనితోపాటు పాలపొడి సింగరే అనేక సాంకేతిక సమస్యలు కూడా ఎదురయ్యాయని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రముఖ అనధికారులు, అధికారులు— మొత్తం 400 మంది ప్రతినిధులు పాల్గొన గలరన్నారు.

ఇంగ్లండ్‌లోని పాల మార్కెటింగు బోర్డు అధ్యక్షుడు సర్ రిచర్డ్ టిథోస్, ప్రపంచ ఆహార సంస్థకు చెందిన డాక్టర్ ఎం. పాంచ్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరు అవుతారు.

ఈ సమావేశం ప్రాముఖ్యం — పాడి పరిశ్రమకు వెన్నెముక అయిన యీ ప్రాంతం పాల ఉత్పత్తిదారులు పాల్గొనడమే అన్నారు.

పాల ఉత్పత్తిదారులకు ప్రతి యేటా స్వర్ణ పతకాలు యిస్తారన్నారు. ఇందువల్ల పాల ఉత్పత్తిదారులలో పోటీ నచ్చి, ఎక్కువ పాలఉత్పత్తికి దోహదం కాగలదన్నారు.

ఈ సమావేశంసందర్భంగా పాడిపరిశ్రమలు సాధించిన ఫలితాలను వివరించే ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలోనే కాక, పాడి అభివృద్ధిలో కూడా అభ్యుదయ రాష్ట్రమన్నారు.

స్వాతంత్ర్యంతర్వాత భారతదేశంలోనిస్వతంత్ర ప్రాతిపదికపై పాడిపరిశ్రమను అభివృద్ధిచేయడంలో విజయం సాధించామనీ, ప్రపంచంలో ఉత్తమ పాడిపరిశ్రామికకేంద్రాలు కొన్నిభారత దేశంలో కలవని అన్నారు.

ఇతోధికంగా క్షీరోత్పత్తి జరగడానికి, పశుగణాభివృద్ధి, పరిశ్రమను విస్తరం చేయడానికి, కొన్ని పథకాలను రూపొందించారన్నారు. వివిధ రాష్ట్రాలలో పశుగణాభివృద్ధికి 21 పథకాలు అమలులో ఉన్నవనీ, వీటిలో నాలుగింటికి కేంద్రం సుమారు 25 కోట్లు వంజారు చేసిందని చెప్పారు.

రంగయ్య చౌదరికి బహుమతి

ఈ ఏడాది కిచ్చే స్వర్ణ పతకాలలో ఒకటి గుడ్డవల్లేరుకు చెందిన శ్రీ రంగయ్య చౌదరికి, రెండవది భువనగిరికి చెందిన శ్రీ పి. కృష్ణమూర్తికి లభించాయి.

మెంగుళూర్లో కాల్పులు

మెంగుళూరు, ఫిబ్రవరి 3 : ఇక్కడకు సమీపంలోగల పారిశ్రామిక శిక్షణసంస్థ వద్ద నేటి ఉదయం విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల సంఘటనలో ఎవరూ గాయపడలేదు.

రెండు రోజులు ప్రశాంతంగా గడిచిన తర్వాత హింసాత్మకరికార్యక్రమం చేపు ఇక్కడ మళ్ళీ ఉద్రతరూపం దాల్చింది.

పారిశ్రామిక శిక్షణసంస్థ (ఐ.టి.ఐ) విద్యార్థులు తరగతులకు గైరుహాజరై, అక్కడకు సమీపంలో గల కర్నాటక పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్ళి సెలవు ప్రకటించవలసిందిగా ప్రిన్సిపాల్‌ను కోరారు. ఇతరులు కూడా తమ కళాశాలలోకి ప్రవేశించడం చూచి ప్రిన్సిపాల్ వెంటనే సెలవు ప్రకటించారు.

విద్యార్థులు బయటకు వస్తుండగా పోలీసులు అక్కడకు వచ్చారు. పోలీసులను చూచి విద్యార్థులు రాళ్ళు విసరడంతో అల్లరి చెలరేగింది. తాము పట్టణంలోకి వూరేగింపుగా వెళ్ళదలచామని విద్యార్థులు పోలీసు అధికారితో చెప్పారు. కాని నిషేధాజ్ఞలు అమలులోవున్నందున పోలీసులు ఇందుకు అంగీకరించలేదు.

చెల్లాచెదరయిందిగా మొదట కోరి, ఆ తర్వాత లాఠీచార్జీ ప్రారంభించారు. విద్యార్థులు మరింత రెచ్చిపోయి అధికంగా రాళ్ళు విసరడంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగం, తర్వాత కాల్పులు జరిపారు.

హ్యూజెలులో 3వేల రాజకీయ ఖైదీలు

సైగాన్, ఫిబ్రవరి 3—హ్యూనగరాన్ని ఎత్తివరుచుకున్న తర్వాత సెంట్రల్ జైలునుంచి సుమారువేల మంది రాజకీయ ఖైదీలను విడుదల చేశారు. వియత్నాంగ్ దళాలు విడుదల చేశాయని, అమెరికా సీనియర్ అధికారి ఒకరు నే డిక్కడ తెలియజేశారు.

అమెరికా మరైన్ దళాలు ఈజైలును పెల్లి చూడగా ఒక్క ఖైదీ కూడా లేదని ఆయన చెప్పాలు.

హ్యూనగరం కోట ఇప్పటికీ వియత్నాంగ్ ఆధీనంలోనే కలదన్నారు.

ప్రధాని ఈ నెల 5న అండమాన్ పయనం

మద్రాసు, ఫిబ్రవరి 3: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు బి.ఎస్.ఎస్. మైసూరు నౌకలో అండమాన్‌దీవులలో పర్యటనకై బయలుదేరివెళ్లారు.

విమానాశ్రయంనుండి ఒక కారులో గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్, ముఖ్యమంత్రి శ్రీ అన్నాదొరై వెంటరాగా ప్రధాని సరాసరి రేవుకు వెళ్లారు. రేవువద్ద శ్రీమతి గాంధికి ప్రధానాధికారి శ్రీ కార్తికేయన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణన్ స్వాగతం ఇచ్చారు.

కొచ్చిన్‌నుండి శ్రీమతి ఇందిరాగాంధి మధ్యాహ్నం 11.15 గంటలకు ఇచ్చటకు వచ్చారు.

విమానాశ్రయంలో ప్రధానికి మద్రాసు గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్, శ్రీమతి ఉజ్జల్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ అన్నాదొరై ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

విమానాశ్రయంలో 5000 మంది కాంగ్రెసు కార్యకర్తలు త్రివర్ణపతాకంతో "ఇందిరా గాంధి జిందాబాదు" అంటూ నినాదాలు చేశారు.

అలగప్ప కళాశాల విద్యార్థులు మాత్రం ప్రధాని కారు వెనుతూండగా "పాంధీ డవున్" అనీ "శ్రీమతి గాంధి డవున్" అని నినాదాలు చేశారు.

రేవులో ప్రధానికి పీడ్కోలు ఇచ్చినవారిలో శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎం.ఎ. మాణిక్యవేలు, శాసనసభాపతి శ్రీ ఆదిత్యన్, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మంత్రులు, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ, త్రివిధబలాల ప్రతినిధులు ఉన్నారు.

గోదావరి బిరాజ్

విరాళా లివ్వడానికి రైతుల సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: గోదావరి బ్యారేజి విషయంలో తూర్పుగోదావరి జిల్లా రైతులు తమవంతు విరాళాలుఇవ్వడానికి,బ్యారేజి నిర్మాణానికితమఆమోదాన్నితెలియజేస్తూ ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాస్తున్నారని, 100కి 60 వంతులు ఆమోదం తెలపడంతోనే పని ప్రారంభం అవుతుందని దేవాదాయశాఖమంత్రి శ్రీ రుద్రరాజ రామలింగరాజు తెలియజేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల ఎకరాల్లోదాదాపుతిలక్షలకరాలరైతులుసమ్మతులు తెలిపారని, పశ్చిమ గోదావరి జిల్లాలో గూడా రైతుల సమ్మతులు క్రమంగా వస్తున్నాయని మంత్రి చెప్పారు. రైతులు తమ సమ్మతులను ఎంత త్వరితంగా ఇస్తే పని అంత త్వరితంగా జరిపించడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని శ్రీ రాజు తెలిపారు.

—:o:—

పయత్నాలలో పోరు నిరసన

రష్యా సహకారానికై బ్రిటన్ విజ్ఞప్తి

బర్మింగ్‌హామ్, ఫిబ్రవరి 3: వియత్నాంలో యుద్ధాన్ని నిలిపివేయవలసిందిగా తనతో కలసి విజ్ఞప్తి చేయవలసిందిగా బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్, సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రిగ్రోమికోను అభ్యర్థించారు.

సుంచి 46 48 సుంచి 50 90 సుంచి 99 3100 సుంచి 3110

బి. ఇ. ii/iii మెకానికల్

ప్యాసైనవారు : 3591 3592

పూర్తి చేసిన వారు :— 3593 94 95 96 97 98 3600 03 04 05 06

సంపన్న దేశాల ఉత్పత్తి, దిగుమతులపై సుంకాలు

మార్కెట్లను క్రమబద్ధం చేసేందుకు ప్రపంచ వాణిజ్య మహాసభ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:

నిమయ వస్తువుల మార్కెట్లను క్రమబద్ధం చేసేందుకు అభివృద్ధి చెందిన దేశాలు దిగుమతులపైన లేదా ఉత్పత్తులపైన సుంకాలు విధించాలన్న మునాయిదా తీర్మానం, ప్రపంచ వాణిజ్య మహాసభ కార్యదర్శివర్గం రూపొందించింది.

ఉత్పత్తులు, లేదా వ్యాపారం ఏకేంద్రీకరణకుగాను, సంపన్నమైన ఎగుమతి దేశాలు తమ దేశాలలో సుంకాలద్వారా ప్రయోజన నిధులను, ఎగుమతుల రంగంలోగల పర్యవసాన దేశాలలో అంగీకృత కార్యక్రమాల అమలుకై తగిన అంతర్జాతీయ సంస్థద్వారా పంపిణీ చేయాలని పై ముసాయిదా తీర్మానంలో సూచించబడింది.

వీటికితోడు ధరలను స్థిరీకరించాలని, కొటాలు నిర్ణయించాలని, ద్వైపాక్షిక లేదా బహుపక్ష దీర్ఘకాలిక ఒప్పందాలు లేదా కాంట్రాక్టులు కుదుర్చుకొనాలని, ఖరీదిల్వల పథకాలు అమలుపరచాలని కూడా సూచించింది.

నిర్మిత వస్తువులుగల మార్కెట్ పథకంలో పై సూచనలను అమలు పరచేటప్పుడు పర్యవసానదేశాల ఆర్థికవ్యవస్థపైనా, ఆర్థికాభివృద్ధిపై అవసరమైన వాణిజ్యావకాశాలపైనా ఎటువంటి ప్రభావాన్ని కలిగిస్తుందో పరిశీలించాలని తీర్మానంలో పేర్కొనబడింది.

అభివృద్ధిచెందిన దేశాలలోను, పర్యవసాన దేశాలలోనగల ఉత్పత్తుల విషయంలో ఉత్పత్తి దాదాపు సమస్థాయిలో పంపిణీ జరిగేటట్లు చేస్తాయని జరగాలన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలలో ఉత్పత్తులపై మార్కెట్‌లో పోటీ నివారించేందుకు, మార్కెట్ స్థిరత్వాన్ని కాపాడేందుకు, పర్యవసాన దేశాలనుంచి సరకులను దిగుమతి చేసుకొనడంద్వారా అభివృద్ధి చెందిన దేశాలలోని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయవచ్చునని సూచించబడింది.

కొన్ని ప్రత్యేకమైన వస్తువులు [illegible]

సంపన్న, పర్యవసాన దేశాలమధ్య ఒప్పందాలు జరుగుతున్నవని, ఈ ఒప్పందాలలో ఏవైనా ఇతర పర్యవసానదేశాల వాణిజ్యానికి అవరోధంగా వుంటే అట్టి సందర్భాలలో లోపాలు అన్నవి తొలగించాలని, దాదాపు అన్ని పర్యవసాన దేశాలు సమస్థాయిలో ప్రయోజనాలు పొందేటట్లు చూడాలని ఈ తీర్మానం కోరింది.

పర్యవసాన దేశాలమధ్య వినిమయ వస్తువుల వాణిజ్య విస్తరణకు, అంతర్జాతీయ వినిమయ వస్తు ఒప్పందాలు కుదుర్చుకొనాలని సూచించింది.

—:o:—



అంతర్జాతీయ ప్రదర్శనంలో అణుశక్తి పరిశోధనశాల

మద్రాసు, జనవరి 31—అంతర్జాతీయ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనంలో మధ్య నిర్మించిన ఉన్నతమైన శిఖరం చివరన ఒక వింత స్వరూపం, అత్యద్భుతాతన కళాఖండమేమోననే [illegible] కలిగిస్తూ వుంటుంది ప్రేక్షకులకు. నిజానికి ఇది ఆధునిక కళాఖండంకాదు. పరమాణు స్వరూపాన్ని తెలిపే వాస్తవమైన నిర్మాణం. అది పక్కనే వున్న అణుశక్తి పరిశోధన ప్రకదర్శనశాలను సూచిస్తుంది.

ఈ అణుశక్తి పరిశోధన ప్రదర్శనశాల వున్న అల్యూమినియం గట్టాల గుడారం పైకి ఆకర్షకంగా కనిపించకపోయినా, అత్యాధునికమైన అతిసంక్లిష్టమైన విజ్ఞానశాలలో అణుశక్తిరంగంలో భారతదేశం జరుపుతున్న అసమాన పరిశోధనలను, అపూర్వ విజయాలను ప్రేక్షకులకు ప్రత్యక్షం చేస్తున్నది.

ఈ ప్రదర్శనశాల ఉద్దేశం "మానవజాతికి సేవ అణుశక్తి వినియోగం" అన్న విషయాన్ని సృష్టికరించడమేనని తోస్తుంది. ప్రదర్శనశాల—అణుశక్తికి సంబంధించిన మూలసూత్రాల చిత్రీకరణ అణువనేటి ఏమిటి? అణుభంజనం అంటే ఏమిటి? శృంఖలా ప్రతి క్రియ అంటే ఏమిటి? మొదలయిన నాటితో ప్రారంభమయి రకరకాల చైతన్యవంతమైన నమూనాలతో, చిత్రమయమైన నమూనాలతో ట్రేలలో అణుశక్తి మానవజాతి శ్రేయస్సు కు ఏవిధంగా విజయవంతంగా వినియోగించబడుతున్నదీ కదలికపాకంగా వివరిస్తుంది. వ్యవసాయం, జీవశాస్త్ర, పశిశ్రమ, చికిత్సారంగాలలో అణుశక్తి ఎంతటి అమూల్యమైన ప్రయోజనాలు కలిగిస్తున్నదీ, విద్యుచ్ఛక్తి ఉత్పాదనాలు దేశంలో పెంపొందించడంలో ఎంత ప్రధాన పాత్ర వహిస్తున్నదీ ప్రత్యేకంగా తెలుపడానికి ప్రయత్నం చేయడం జరిగింది.

అణుశక్తిని నియంత్రించి వాడడానికి వినియోగించే రియాక్టరు నమూనా ప్రదర్శింపబడింది. ఇటాటి రియాక్టర్లు [illegible] మూడున్నాయి. వీటిలో రెండు—అప్సర, జెర్లినా భారతీయ పి జ్ఞాన శాస్త్రజ్ఞులు ఇంజనీర్లు రూపొందించి, నిర్మించినట్టివి. మూడవది స్పైరల్ కెనడా సహాయంతో నిర్మించినట్టిది. ఇది ప్రపంచంలో దనాటోలు వుత్పత్తి చేసే గొప్ప రియాక్టర్లలో ఒక్కటి. వీటి కేటలు ఈ శాలలో వున్నాయి. రియాక్టరు నమూనా అందరినీ ఆకరి ను ంది.

అణు విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి వుత్పత్తిని చేసే రియాక్టరును పరర్‌రియాక్టరు అంటారు. భారతదేశంలో ఇప్పుడు జలజనుంచి, ఇతర విధాలుగానూ వుత్పత్తి అయ్యేవిద్యుత్తు చాలడంలేదు. కనుక అణుశక్తివల్లనూ తయారు చేయడానికి కృషి జరుగుతున్నది. కేరళ, మద్రాసు సముద్ర తీరపు ఇసుకలో తోరియం, బీహారులోను, దేశంలోని ఇతర ప్రాంతాలలోను యురేనియం దొరుకుతుంది. అణువిద్యుచ్ఛక్తి విషయంలో భారత భవిష్యత్తు ఉజ్జ్వలంగా వుంది. నిర్మాణంలోని మూడు అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలు మహారాష్ట్రంలోనితారాపూర్‌లో,రాజస్థాన్‌లోని రాణాప్రతాప్ సాగర్‌వద్ద, మద్రాసులోని కల్పాకంలో వున్నాయి. వీటి చిత్రాలు,నమూనాలు ప్రదర్శింపబడ్డాయి.

ఐసోటోప్ విభాగం

అణుశక్తి వుత్పత్తి అనుసంధానంగా వుత్పత్తి అయ్యేనాటలో రేడియో ఐసోటోపులు ముఖ్యమైనవి. వీటివినియోగం వ్యవసాయ పరిశ్రమ, చికిత్సారంగాలలో చాలా ప్రయోజనకరం. వ్యవసాయరంగంలో ఐసోటోపల ప్రసారంవల్ల కొత్త మొక్కలు ఉత్పత్తి అవుతున్నాయి. పంట తెగుళ్లనివారణకు, ఆహార పదార్థాల నిలవకు ఇవి చాల ప్రయోజనకరమయినవి. పరిశ్రమలలో సోతకు, పెట్టింగులకు, ఇది తోడ్పడుతాయి. చికిత్సారంగంలో రోగనివారణకి పుట్టుకురువు గండమాలవంటి నాటి నివారణకు నీటి ప్రసారం గుణమిస్తుంది. ఈ విషయంలో బాబా పరమాణు పరిశోధన కేంద్రం చేస్తున్న కృషిని నిరూపించే చిత్రాలు, యంత్రాలు, నమూనాలు ఈ విభాగంలో వుంచబడ్డాయి.

తోరియా, యురేనియం యంత్రాలు, రియాక్టర్లకు అవసరమైన వస్తువులు తయారుచేసే యంత్రాలు, ప్లుటోనియం యంత్రాలు మొదలయినవి మరోక విభాగంలో వివరించబడ్డాయి.

ఎలెక్ట్రిక్ కార్పొరేషన్ ఆఫ్‌ఇండియాసంస్థ తయారు చేసినయంత్ర పరికరాలు ప్రదర్శించబడ్డాయి.

రకరకాలరాకెట్ల నమూనాలు ప్రత్యేకాకర్షణ. చదువుకొన్నవారికి, ప్రజాసామాన్యానికి తెలియడానికి అక్కాక్ అంబెర్లన్" ద్వారా వివరాలు తెలుపబడుతున్నాయి.

భారత రక్షణ శాఖ శాల

మద్రాసు, జనవరి 31:— భారతీయ అంతర్జాతీయ వ్యాపార పారిశ్రామిక ప్రదర్శనంలోని భారత ప్రభుత్వం రక్షణ శాఖ ప్రదర్శన శాల ఏవైపు నుంచి శత్రువులు వచ్చినా ఎదిరించ గల శక్తి సామర్థ్యాలు ఆధునికాయుధ సంపత్తి భారతదేశానికి ఉన్నవన్న విశ్వాసం కలిగించే రక్షణ వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని ప్రేక్షకులకు కలిగిస్తుంది.

ఈ రక్షణ శాఖ శాల ప్రపంచ ప్రదర్శనంలో ఉత్తర భాగాన నెలకొల్పబడింది. దీని విస్తీర్ణం 50 వేల అడుగులు. ఈ శాలను విన్న పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా చూపించారు.

మద్రాసు, కేరళ ప్రాంతం కమాండర్ బ్రిగేడియర్ కె. ఎం. పందాలే పత్రికా ప్రతినిధులకు ప్రదర్శనశాల సింహద్వారంలో స్వాగతమిచ్చారు. రక్షణశాఖ శాల నిర్వాహకులు కాప్టెన్ రవీంద్ర కుమార్ భటూరా.

ఈ ప్రదర్శనశాలలో స్థావ్యానికి కావలసిన వివిధ వస్తువులు ఆయుధాలు ప్రదర్శించబడ్డాయి. దేశంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో తయారయిన వస్తువులు ప్రభుత్వ అంగంలో రక్షణ శాఖ పరికరాలు తయారు చేసే సంస్థల వస్తువులు ప్రదర్శింపబడ్డాయి.

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణలో భారత ప్రభుత్వం వాడిన భారత దేశంలోనే తయారయిన గ్నాట్ యుద్ధ విమానం కూడా ఈ ప్రదర్శనంలో ఉంది. ఇది పని చేసే పద్ధతి వివరించ బడింది. ఈ విమానం ప్రేక్షకులకు చాల కుతూహలం కలిగించింది.

ఆర్డినెన్స్ విభాగంలో భారత దేశంలో తయారయిన ఫిరంగులు వుంచబడ్డాయి. ఈ ఫిరంగులు విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే ఆయుధాలకు ప్రత్యామ్నాయంగా వాడబడినవని, దీనివల్ల విదేశీ ద్రవ్యం ఎంతో పొదుపు అయిందని, ఆ విభాగం నిర్వాహకుడు వివరించారు. ఫిరంగులు విషయంలో దేశం పస్తుతం స్వయం సమృద్ధంగా ఉన్నదని కూడా ఆయన అన్నారు.

ఆహారపు బిళ్ళల సాఫ్ట్‌వేర్

మైసూర్‌లో ఉన్న రక్షణ శాఖ ఆహార పరిశోధనా ప్రయోగ శాలలో తయారయిన పదార్థాలశాల సామాన్య ప్రజలను కూడా ఆకర్షించింది. వివిధ వాతావరణాలలో చాలా కాలం నిలువ ఉండగల ఆహారం నమూనాలు ఈ విభాగంలో ప్రదర్శించ బడ్డాయి. అత్యవసరపరిస్థితులలో ఆహారం సరఫరా లేనప్పుడు సైనికులు మూడు బిళ్లలు మాత్రం తింటే రోజంతా నిభాయించుకోగల "సాఫ్ట్‌బార్" అనే ఆహారపు బిళ్లలు ఈ విభాగంలో ప్రత్యేకంగా చెప్పుకోదగినవి. ఏ శీతోష్ణస్థితిలోను చపాలీలు మొదలైన వండిన వస్తువులు చెడిపోకుండా నిలవ చేయగల పద్ధతిలో నిలవ చేసిన చపాతీలు మొదలైన వస్తువులు ఈ విభాగంలో మరికొన్ని ప్రత్యేకాకర్షణలు. ఈ చపాతీలు సంవత్సరం పాటు చెడకుండా ఉంటాయని అవిభాగం నిర్వహకుడు అన్నారు

22 వేల అడుగుల ఎత్తున హిమమయమైన ఊహాత్మక రంగంలో మన సైనికులు శత్రువులోనే కాక, ప్రకృతితోను ఎంతగా పోరాడ వలసి ఉందో వీరా పరిస్థితి విభాగం తెలియ జెప్పింది. ఈ ప్రాంతంలో పని చేసే సైనికులు ఏ విషయంలోను వింత మాత్రము బాధపడకుండా ఉండడానికి దుస్తులు మొదలయిన సకల సౌకర్యాలు కలిగిస్తున్నామని ఆ విభాగం [illegible]

అణుశక్తి సమాచారం

మార్పిడికి ఒప్పందం

జపాన్, బ్రిటన్‌లచే త్వరలో సంతకాలు

టోక్యో, ఫిబ్రవరి 1 : అణుశక్తికి సంబంధించిన సమాచారం పరికరాలు పరస్పరం అందజేసుకొనటానికి 30 సంవత్సరాల ఒప్పందాన్ని నేడు బ్రిటన్, జపాన్‌లు కుదుర్చుకొన్నాయని జపాన్ విదేశాంగశాఖ ప్రకటించింది.

ఈ ఒప్పందంపై త్వరలో సంతకాలు జరుగుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న 10 సంవత్సరాల ఒప్పందం వచ్చే డిసెంబర్‌తో ముగుస్తుంది.

గుడ్డలతో కప్పిన ఈ విభాగం మంచ కప్పిన పీపా ప్రాంతం దృశ్యాన్ని నూటికి నూరు పాళ్ళు ప్రత్యక్షం చేస్తున్నది.

కృత్రిమ అవయవాల విభాగం చూడదగింది. ఇని యుద్ధంలో క్షతగాత్రులై వికలాంగులయిన వారికి ఈ అవయవాలు ఉపయోగ పడతాయి. ఇతరులకు కూడా వుపయోగ పడతాయి.

ప్రొటూల్స్ విభాగం

రక్షణశాఖకు, ఇతర శాఖలకు కూడా అవసరమైన యంత్ర పరికరాలు ప్రొటూల్స్ విభాగంలో చూపబడ్డాయి. ఆ పరికరాలు విదేశాలకు కూడా ఎగుమతి అయి, వాటి విదేశీ ద్రవ్యం ఆర్జిస్తున్నాయని ఆవిభాగం అధికారి తెలియజేశారు. లేత్ చక్ మొదలయిన యంత్ర పరికరాలకు విదేశాలలో చాల గిరాకీ ఉన్నదని ఆయన తెలిపారు.

ఈ రక్షణ శాఖ ప్రదర్శనలో ఇన్‌స్ట్రుమెంట్ శాఖ, పరిశోధనశాఖ, ఎలక్ట్రానిక్ హైదరాబాద్ శాఖలు తయారు చేసిన 'స్పీడ్ గజ్' వంటి తూనికి యంత్రాలు మొదలయినవి ఎంతో జ్ఞానదాయకాలు, మొత్తం 19రక్షణ శాఖలు పాల్గొంటున్న ఈ ప్రదర్శనం ప్రేక్షకులకు భారత స్వావలంబనకు సంబంధించిన కృషి చాల అవగత మవుతుంది.

మజగాంవ్ నౌకా నిర్మాణ కేంద్రంలో తయారవుతున్న రకరకాల పోడల నమూనాలు, మజగాంవ్ నౌకా నిర్మాణ కేంద్రం నమూనా ప్రదర్శించబడింది.

ప్రదర్శన శాల నిర్వాహకుడు కెప్టెన్ రవీంద్రకుమార్ భటూర్, సమాచార శాఖాధికారి శ్రీ ప్రభాస్ కపూర్ మొదలయిన వారు పత్రికా ప్రతినిధుల వెంట వచ్చి వివిధ విభాగాల చూపారు. అన్ని విభాగాలు చూపిన మీదట తేనీటి విందు చేయబడింది.

పి. టి. ఐ వార్తా సంస్థ కృషి

ప్రధాని ప్రభృతుల అభినందన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పి.టి.ఐ. వార్తాసంస్థ ప్రధాన కేంద్రం కొత్త భవనానికి శంకుస్థాపన చేస్తూ, ఈ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఈ వార్తాసంస్థకు అభివృద్ధి చేయడంలో ఎదురైన చిక్కులను అధిగమించి, ఇప్పటికీ ఈ సంస్థ బాగా అభివృద్ధి చెందిందనీ, పెద్ద, చిన్న పత్రికలకు నేడీ

తుంబా కేంద్రం సమితికి అంకితోత్సవం

అంతర్జాతీయతగురించి మాట్లాడేముందు జాతీయైక్యత సాధించాలని ప్రధాని ఉద్బోధ

తిరువేంద్రం, ఫిబ్రవరి 2:

దేశంలో సమైక్యత అవసరం ఎంతగానో వున్నదని, అన్ని విధాలా పురోగతిని సాధించడానికి ఈ సమైక్యత అత్యావసరమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడి తుంబా రాకెట్ కేంద్రాన్ని అంతర్జాతీయ కేంద్రంగా సమితికి అంకితం చేస్తూ పేర్కొన్నారు. ఇలా అంకితం చేసినప్పుడు గురుతుగా బటన్ నొక్కడంద్వారా ఆమె ఒక రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు.

మనం అంతర్జాతీయత గురించి మాట్లాడేముందు, మన దేశంలో మనలో మనం సమైక్యతను సాధించుకోనే విషయాన్ని గురించి ఆలోచించుకోవాలని ఆమె చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి ముందుగా సిద్ధం చేసుకొన్న ప్రసంగం పాటంతో సంబంధం లేకుండా ప్రసంగిస్తూ మనం అంతర్జాతీయత గురించి మాట్లాడినప్పుడు, అన్ని రంగాలలో పురోగతికి అత్యవసర ప్రాతిపదిక అయిన ఐక్యతకు, జాతీయ తత్వానికి స్థిరమైన పునాదిని మనం కల్పివున్నామా అని అడిగే హక్కు ప్రజలకు వున్నదన్నారు.

దేశక్షేమాన్ని కోరేవారు, సాంకేతిక, శాస్త్రీయ, తదితర రంగాలలో మనదేశం పురోగమించాలని కోరేవారు, ఈ పురోగతితో పాటు సమైక్యత పునాదికూడా బలపడేటట్లు, శాశ్వతమయ్యేటట్లు చూడవలసివున్నదని ఆమె అన్నారు.

మనలో ఐక్యతవున్నప్పుడే భారతదేశ్ర ధానికి విదేశీయులమై వున్నప్పుడే అంతర్జాతీయ దృక్పథం విషయంలోను, మనం అనేక సంవత్సరాలుగా దేనికోసమైతే ప్రయత్నిస్తూన్నామో ఆ పనుల్లో క్ర ప్రవంచంకోసం మనచింతనలో విజయం సాధించగలమని ఆమె ప్రకటించారు.

ప్రధానిచేసిన యీ వ్యాఖ్యలకు సభికులు హర్షధ్వానాలు చేశారు.

ఈ ఉత్సవంలో దేశసమైక్యతను గురించి ఎందువల్ల ప్రస్తావించారని ఆ తర్వాత జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రధానిని విలేకరులు అడిగారు. ఎన్నిసార్లయినా ప్రస్తావించవలసివున్న అంశం యిదని, ఈ సమయం అందుకు తగినదని తాను భావించానని ప్రధాని చెప్పారు.

రాకెట్ ప్రయోగం

రోదసిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే అవకాశాల గురించి పరిశీలించడానికి అన్ని దేశాల శాస్త్రవేత్తలకు అవకాశం కల్పించడంకోసం తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ప్రధాన మంత్రి నేత్రత్వంగా జరిగిన ఉత్సవంలో సమితికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా "స్నో-అపాచ్" రాకెట్‌ను ప్రధాని విజయవంతంగా ప్రయోగించారు. లుంబాలోని కంట్రోల్ రూమునుండి నేటి సాయంకాలం 6—55 గంటలకు శ్రీమతి ఇందిరాగాంధి ఒక బటన్‌ను నొక్కగానే రాకెట్ పెద్దధ్వని చేసుకొంటూ పంటలు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకొని పోయింది.

మధ్యాహ్నం 2—45 గంటలకు రోహిణి అనే రాకెట్‌ను, రాత్రి 7—15 గంటలకు సెంట్యూర్ రాకెట్‌ను కూడా విజయవంతంగా ప్రయోగించారు.

అంతర్జాతీయ రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీచే అంకితం అని వ్రాయబడివున్న శిలాఫలకాన్ని కూడా బటన్ నొక్కడంద్వారా ప్రధాని ఆవిష్కరించారు.

అమెరికా, రష్యా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, ఇటలీ, ఇండోనేసియా, ఆస్ట్రేలియా, తూర్పు పశ్చిమ జర్మనీల నుంచి వచ్చిన 35 మందితో సహా 100 మంది శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాలను తిలకించారు.

ప్రధాని ప్రసంగించిన పదిన సమావేశంలో సమితి భారతదేశకాలను ఎగుర వేశారు.

ప్రధాని తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఈ సంతోష సమయంలో మన అతిథులందరికీ స్వాగత మిస్తున్నాను. మన సమక్షంలో సమితి ప్రధాన కార్యదర్శి వుంటారని ఎదురుచూశాము. కాని అంతర్జాతీయ సంక్షోభం ఆయనను న్యూయార్క్‌లోనే వుంచింది.

"మానవుడు తనకు తెలియని అద్భుత విజయాలు సాధిస్తూ ముందుకు సాగేందుకు నిర్విరామ కృషి చేస్తున్నట్లు ఈ మహోత్సవంలో నేను చూస్తున్నాను. చంద్రమండలానికి సయితం రాకెట్లు పంపగలిగిన అంతరిక్షప్రయోగాలకు సంబంధించిన విస్తృత కార్యక్రమాలలో తుంబాకేంద్రం ఒక చిన్న భాగం మాత్రమే.

ప్రపంచం కుంచించుకు పోతున్నదని లోగడ చెప్పిన మాటలన్నీ ఇప్పుడు అర్థరహితమైనవి. ఎందుకంటే విశ్వం యీవత్తు ఇప్పుడు కుదించుకుపోతున్న విషయాన్ని మనం కళ్ళారా చూస్తున్నాము. విశాల విశ్వంలోని అసంఖ్యకమైన నక్షత్రగోళాలలో భూగోళం ఏకైక చిన్నగ్రహం.

"సామాజిక పురోగతికి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మూలసాధనం అయినప్పటికీ పారిశ్రామిక, సాంకేతిక విజ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని, విలక్షణతను చంపడానికి అనుమతించడం విచారకరం.

"ఏది ఏమైనా, మానవుడు ఉపయోగించే సాధనాలకంటే, అతడి స్వభావం ముఖ్యమైనది. భారతదేశం తన ప్రజల సృజనాత్మకశక్తిని ఇనుమడింప జేసుకునేందుకు తీవ్ర కృషి చేస్తున్నది. గత 15 సంవత్సరాలలోను మా దేశం పేర్కొనదగిన అభివృద్ధి సాధించింది. కాని మేము ఇంకా పురోగమించవలసి వున్నదన్న విషయం మీకు తెలుసు. ఈ పూర్వంలో తుంబా కేంద్రం ఒకమైలు రాయి.

"అంతర్జాతీయ సహకారానికి ప్రతీకగా వున్న ఈ తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ప్రపంచ సంస్థకు సంతోషంగా అంకితం చేస్తున్నాము."

సమితి ప్రధాన కార్యదర్శి తరపున శ్రీ రిచర్డ్‌పిసియెక్ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

డాక్టర్ విక్రంసారాభాయ్ స్వాగతంచెబుతూ రోదసి శాంతియుత ప్రయోజనాలకు భారత్‌కు అందజేయడానికి, అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధి పరచడానికి తాము కృషి చేయగలమన్నారు.

"ఐక్యరాజ్య సమితి, తదితర మిత్రదేశాల సహాయంతో తుంబారాకెట్ ప్రయోగ కేంద్రాన్ని అభివృద్ధి చేసుకోగలిగినందుకు మనం గర్వపడు తున్నాము. ఫ్రాన్స్, అమెరికా, సోవియట్ యూనియన్‌ల రోదసి పరిశోధన సంస్థలు భారత జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థతో సహకరించిన ఫలితంగా తుంబా కేంద్రం అభివృద్ధి సాధ్యమైంది.

రాకెట్ కేంద్రం విభాగాలు సందర్శన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం తుంబారాకెట్ కేంద్రంలోని వివిధ విభాగాలను రెండు గంటలపాటు సందర్శించారు.

యువ శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు సాధించిన విజయాలను ఆమె అభినందించారు.

తుంబా ప్రాజెక్టు ప్రాంతంనుంచి ఖాళీ చేసి పునరావాసం కలిగించబడిన కుటుంబాలున్న గ్రామాన్ని కూడా ప్రధాని సందర్శించారు. ఈ గ్రామంలోని బాలికి కుటుంబాలవారు ప్రధాని సహాయనిధికి 101 రూపాయలు విరాళంగా శ్రీమతి గాంధికి సమర్పించారు.

జాలరి కుటుంబాలవారితో శ్రీమతిగాంధి మాట్లాడుతూ అభివృద్ధి సాధించేందుకు మనం ఇంకా ఎక్కువ దక్షతను అధిగమించవలసి వున్నదని చెప్పారు.

సమితి వాణిజ్య సభనుంచి ఆఫ్రేషియా దేశాల వాకౌట్

సభలో దక్షిణాఫ్రికా ఉనికికి నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:

ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి మహా సభలో దక్షిణాఫ్రికా పాల్గొంటున్నందుకు నిరసనగా ఆఫ్రేషియా దేశాల ప్రతినిధులు, అన్ని కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు నేడు మహాసభనుంచి వాకౌట్ చేశారు.

మహాసభలో దక్షిణాఫ్రికా ఉనికిని అందరు ఖండించు రష్యా, అల్జీరియాలు వ్యతిరేకిస్తూ, మహాసభ నుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించాలని కోరాయి. మహాసభ నుంచి దక్షిణాఫ్రికా బహిష్కరణలో ఆఫ్రికా దేశాలు తగు చర్యలు గైకొన గలవని అల్జీరియా ప్రతినిధి శ్రీ లాచీయాకర్ హెచ్చరించారు.

అల్జీరియా, సోవియట్ యూనియన్‌ల ప్రతినిధుల ప్రసంగాలకు సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ పెటోలిచన్ మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా పాల్గొనడానికి అనుకూలంగా నున్న కొన్ని సాంకేతిక కారణాల్ల చెప్పడం జరిగిందనీ, యిలాంటి విషయాల్లో సాంకేతిక కారణాలు చెప్పడం జరిగిందనీ, యిలాంటి విషయాల్లో సాంకేతిక కారణాలు గాక హేతు బుద్ధినిబట్టి మహాసభ నడవవలసి ఉంటుందనీ అన్నారు.

జాతి వివక్షణతో కూడిన దక్షిణాఫ్రికాను తాము మొత్తం ఆఫ్రికా దేశాల తరపున వ్యతిరేకిస్తున్నామని శ్రీ యాకర్ అన్నారు. జాతి వివక్షణను, వలస రాజ్యాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిన దేశాన జరిగే మహాసభలో, సమితి ప్రణాళికను ఉల్లంఘించిన దక్షిణాఫ్రికా పాల్గొనడం విచారకరమని ఆయన చెప్పారు.

దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌తో సహకరించరాదని ఆఫ్రికా దేశాలు నిర్ణయించుకున్నవని, ఆ నిర్ణయాన్ని అమలు పర్చాలని అవి కృతనిశ్చయంలో ఉన్నవని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి శ్రీ ఎస్. సి. నాక్, మాట్లాడుతూ 'మానవాళి శుభం కోసం తమ దేశం ఈ మహాసభలో పాల్గొంటున్నదన్నారు.

వాకౌట్ జరిగినప్పుడు సింహళ ప్రతినిధి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. మహాసభ అధ్యక్షుడు శ్రీ దినేష్‌సింగ్ అంతకు కొద్ది నిముషాల క్రిందట అధ్యక్ష స్థానం వదిలి వెళ్లారు.

భారత ప్రతినిధివర్గం ఉప నాయకుడు శ్రీ ఎం. ఎస్. ఖురేషి (వాణిజ్య శాఖ ఉపమంత్రితో) సహా భారతీయ ప్రతినిధి వర్గం మొత్తం వాకౌట్ చేశారు.

వాకౌట్ చేసినవారందరు ఆ తరువాత మహాసభ హాలులోకి తిరిగి వచ్చారు.

మహాసభ వివిధ సంఘాల ఎన్నికలు

ప్రపంచ ఆర్థికపరిస్థితిపై సోమవారంనాడు సాధారణ చర్చ ప్రారంభించడానికి అవసరమైనంతవరకు సమితి వాణిజ్య అభివృద్ధి మహాసభ నేడు పూర్తి చేసింది.

నేటి ఉదయం జరిగిన మహాసభలో అయిదు ప్రధాన సంఘాలకు అధ్యక్షులను, 27 మంది ఉపాధ్యక్షులను, ఒక సంధానకర్తను ఎన్నుకొనడం జరిగింది.

ఇందులో మొదటి సంఘం నిస్సు విషయక సమస్యలు, విధానాలకు సంబంధించినది. దీనికి శ్రీ జిన్ యెమర్‌గలు (సెనెగాల్) అధ్యక్షులుగా ఎన్నికైనారు.

వర్తమాన దేశాల ఉత్పత్తులు, సగం ఉత్పత్తులు ఎగుమతుల వైవిధ్యకరణ, విస్తరణల సంఘానికి శ్రీ కె. డబ్ల్యు. రియన్ (ఆస్ట్రేలియా) అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

పెట్టుబడులు, సహాయం అభివృద్ధి సంఘానికి శ్రీ జాకబ్ ఎవర్స్ (నెదర్లాండ్స్) అధ్యక్షుడుగా ఎన్నికైనారు. సౌకా రవాణాలో సహా వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న కంటికి కనిపించని సమస్యల సంఘానికి శ్రీ లూయా పాలోలింద్‌బర్గ్ (బ్రెజిల్) అధ్యక్షులు. ప్రపంచ వాణిజ్యం, అభివృద్ధి సమస్యలు, పోరణులపై సంఘానికి శ్రీ జోసోస్ నైర్జీస్ (హంగరీ) అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

నేటి ఉదయం ప్రైవేటుగా జరిగిన సమాలోచనల్లో సాధ్యమైన అవగాహన ప్రాతిపదికగా ఈ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

శ్రీ జోస్ ఆంటోనియో ఎన్రినాస్ జెల్ పాండో (పెరూ) సంధానకర్తగా ఏకగ్రీవంగా

(మిగతా 1వ కాలంలో)

వర్తమాన దేశాల ఆర్థికాభివృద్ధి

ప్రపంచ వ్యాప్తమైన వ్యూహం అవసరమని వాణిజ్య సభలో ప్రధాన కార్యదర్శి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:

ఆర్థికాభివృద్ధి పథంలోవస్తున్న అడ్డంకులను ఎదుర్కొనడానికి అలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు, యిటు వర్తమానదేశాలు నిర్మాణాత్మకమైన చర్యలను పెక్కింటిని తీసుకోవాలని సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల్ ప్రెబిచ్ నేడిక్కడి విజ్ఞప్తిచేశారు.

మహాసభ విస్తృత సమావేశంలో డాక్టర్ బంధించిన దీర్ఘకాలికమైన వ్యూహాన్ని రచించాలని ఆయన తెలిపారు.

ప్రపంచ వ్యాప్తమైన వర్తమాన దేశాల ప్రాథమిక, పారిశ్రామిక ఉత్పత్తులకు తమ మార్కెట్లలో ఇతోధికమైన అవకాశాలను కలుగజేయడమే కాకుండా, ఆ దేశాల అభివృద్ధికి అందజేసే ఆర్థిక సహాయం పరిమాణాన్ని పెంపొందించవలసిన బాధ్యత సంపన్న దేశాలకు వున్నదని అన్నారు.

పోతే వర్తమాన దేశాలు తమకు సంబంధించినంత వరకు సుస్పష్టమైన, విధానాన్ని అవలంబించాలని ఆయన సూచించారు.

అంతర్జాతీయ సహకారంద్వారా అభివృద్ధిని సాధించడం కోసం ప్రపంచానికంతటికీ సంబంధించిన పరిస్థితిని మరింత పెద్దమనిషి తరహాగా పరిశీలించాలనిచెబుతూ "అయితే, యితరులపై నింద వేయడం కొందరికి సౌకర్యంగా వుండవచ్చునని" ప్రధాని పేర్కొన్నారు.

బియ్యంఫర యిటీవల పెంచినందున సబ్సిడీని పెంచవలసి రావడంవల్ల, ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని పెంచడంవల్ల అభివృద్ధి పథకాలకు ప్రభుత్వంవద్ద డబ్బు లేదని కేరళ ప్రభుత్వం చేసిన ప్రకటనను విలేకరుల సమావేశంలో ఒక విలేకరి ప్రధాని దృష్టికితేగా ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు.

ఈ పరిస్థితి నుంచి బయట పడడానికి ధరల స్థిరీకరణ, ఉత్పత్తి పెంపుదల ఒక్కటే మార్గమని ప్రధాని అన్నారు. తుంబారాకెట్ కేంద్రాన్ని సమితికి అంకితం చేసిన అనంతరం ఆమె విలేకరులతో కొద్దిసేపు మాట్లాడారు.

భాషా సమస్యపై అన్ని పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం గురించి యింత వరకు ఎట్టి నిర్ణయం జరుగలేదని ప్రధాని అన్నారు. అయితే అలాంటి సమస్యలపై ప్రజలతో చర్చలకు తాము ఎల్లప్పుడూ సుముఖులమేనని ఆమె చెప్పారు.

మొత్తం దేశాన్ని దృష్టిలో వుంచుకొని ఈ రాంటి సమస్యలను పరిశీలించ వలసివున్నదని ఆమె చెప్పారు. ప్రతి రాష్ట్రమూ తాము ప్రత్యేక భాగంగా భావించుకొంటే వాటికి శ్రేయోదాయకంగాని ఫలితాలు సంభవిస్తాయని ఆమె హెచ్చరించారు.

ప్రతిదానికి కేంద్రంపై నింద

కాంగ్రెసేతర ప్రభుత్వాల సమస్యలకు పరిష్కారం కావాలని ప్రధాని హితవు

త్రివేంద్రం, ఫిబ్రవరి 2:

ప్రతిదానికీ కేంద్రాన్ని నిందించడంవల్ల కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్యలు సరిష్కృతం కావని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడి అన్నారు.

"పరిస్థితిని మరింత పెద్దమనిషి తరహాగా పరిశీలించాలనిచెబుతూ" "అయితే, యితరులపై నింద వేయడం కొందరికి సౌకర్యంగా వుండవచ్చునని" ప్రధాని పేర్కొన్నారు.

బియ్యంఫర యిటీవల పెంచినందున సబ్సిడీని పెంచవలసి రావడంవల్ల, ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని పెంచడంవల్ల అభివృద్ధి పథకాలకు ప్రభుత్వంవద్ద డబ్బు లేదని కేరళ ప్రభుత్వం చేసిన ప్రకటనను విలేకరుల సమావేశంలో ఒక విలేకరి ప్రధాని దృష్టికితేగా ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు.

ఈ పరిస్థితి నుంచి బయట పడడానికి ధరల స్థిరీకరణ, ఉత్పత్తి పెంపుదల ఒక్కటే మార్గమని ప్రధాని అన్నారు. తుంబారాకెట్ కేంద్రాన్ని సమితికి అంకితం చేసిన అనంతరం ఆమె విలేకరులతో కొద్దిసేపు మాట్లాడారు.

భాషా సమస్యపై అన్ని పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం గురించి యింత వరకు ఎట్టి నిర్ణయం జరుగలేదని ప్రధాని అన్నారు. అయితే అలాంటి సమస్యలపై ప్రజలతో చర్చలకు తాము ఎల్లప్పుడూ సుముఖులమేనని ఆమె చెప్పారు.

మొత్తం దేశాన్ని దృష్టిలో వుంచుకొని ఈ రాంటి సమస్యలను పరిశీలించ వలసివున్నదని ఆమె చెప్పారు. ప్రతి రాష్ట్రమూ తాము ప్రత్యేక భాగంగా భావించుకొంటే వాటికి శ్రేయోదాయకంగాని ఫలితాలు సంభవిస్తాయని ఆమె హెచ్చరించారు.

హనోయ్ నగరంపై బాంబుల వర్షం

వియత్నాంగ్‌లను తరిమివేయడానికి అమెరికన్, సైగాన్ విమానాల చర్య

సైగాన్, ఫిబ్రవరి 2:

అమెరికన్, దక్షిణ వియత్నాం విమానాలు నేడు వియత్నాంగల అధీనంలోవున్న హ్యూకోటపై బాంబులతో దాడి చేశాయి. దక్షిణ వియత్నాం పట్టణాలు, నగరాల వీధులలో ఉభయవర్గాల మధ్య పోరు ప్రారంభమై నేటికి మూడవరోజు.

వైమానిక దాడి జరుగుతూ వుండగానే ఒక జాలికల స్కూలు పిల్లల కొమ్ముల మోతలమధ్య గెరిల్లాలు సాగిస్తున్న కాల్పులను ఎదుర్కొంటూ అమెరికా సైనికులు దక్షిణ వియత్నాం ప్రభుత్వ బలగాలు మరుసు పురోగమించాయి.

హ్యూనగరంలో పరిస్థితి ప్రశాంతంగా వుంటే, దేశమంతటావున్న అన్ని పట్టణాలలోను మామూలు సంఘర్షణలు జరిగాయి. అయితే సైగాన్‌లోనూ చాలా నగరాలు ప్రశాంతంగానే వున్నాయి.

వ్యతిరేకులుగా పోరాడుతున్న శత్రువులు యిష్టమొచ్చినట్లు పౌరులతోనే పోరాడినట్లు వుంటుందనీ, అమెరికన్ దళాలు తమ భారీయుద్ధపాటలతో ఎంతమాత్రం కూడా కుదించకుండా పోవడంతో, ప్రతిచోట పరాజయం పాలవుతున్నారు.

సుమారు 10,500 మంది విదేశీయులు, తర్వాత వియత్నామీయులు అని నమ్మబడినట్లు, తమ వైపు నలభై 917 మంది మరణించినట్లు, 2817 మంది గాయపడినట్లు అమెరికన్ అధికారులు చెప్పారు.

పట్టణాలలోనుంచి శత్రువులను తరిమివేయడానికి దక్షిణ వియత్నాం, అమెరికన్ దళాలు చేసిన ప్రయత్నంలో ఎందరు పౌరులు హతులైనారో ఎవరికీ తెలియదు.

కేవలం ఒక్క హ్యూనగరంలోనే 2 వందల మంది వియత్నాంగ్‌లు వధించబడ్డారు.

థియూ విజ్ఞప్తి

కమ్యూనిస్టులప్రస్తుతం సాగిస్తున్న దురాక్రమణకు ప్రతీకారంగా అమెరికా, సహాయాలు ఉత్తర వియత్నాంపై బాంబుల దాడులు తీవ్రతరం చేయాలని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు ఎన్‌గుయెన్‌వాన్‌థియూ నేడు కోరారు.

కమ్యూనిస్టుల దాడి నేపథ్యంలో, కమ్యూనిస్టులలో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు అమెరికాలో పత్రికలిచ్చిన సలహా విదంతులలో నిత్యమేమాత్రం లేదని ఆయన అన్నారు.

కొనసాగిన వియత్నాంగ్‌ల వశం

సైగాన్‌కు నాయ్యంగా కంబోడియా సరిహద్దులోవున్న చెనన్ పట్టణాన్ని వియత్నాంగ్‌లు వశపర్చుకున్నారు. ఈ పట్టణాన్ని రక్షిస్తున్న దక్షిణ వియత్నామీయులు పారిపోయారు.

ఉత్తరప్రదేశ్ విధాయక్ దళ్ నాయకుడుగా చరణ్ సింగ్

ఉపసంఘంలో అధికుల సుముఖత

లక్నో, ఫిబ్రవరి 2:

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్ దళానికు ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నాయకుడుగా వుండటానికి, నాయకత్వ సమస్యపై ఏర్పాటైన దళ్ ఉపసంఘంలోని సభ్యులలో అధిక సంఖ్యాకులు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ చరణ్‌సింగ్ నాయకుడుగా ఉండడానికి సంసిద్ధులు కాకపోతే ఈ ఉపసంఘం నేడు నాయకత్వ సమస్యపై మరిన సలహాలు సైతం కోరవలసి వుంటుంది.

ఉపసంఘం కన్వీనర్ శ్రీ ప్రభాత్ దాస్ యాదవ్ తరాలి (బహుజనులు) నేటి సమావేశ అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నాయకత్వం సమస్య మహాంతాన్ని అంతంచేసి పార్టీ ఐక్యతకు ఎలాంటి భంగం కలగకుండా, దళ్‌లోని అన్ని పార్టీల ప్రతినిధులు ఈ సమస్యపై తమ అభిప్రాయాలు వ్రాసివలసిందిగా కోరామని తెలిపారు.

శ్రీ చరణ్‌సింగ్ పార్టీ అసంతృప్తిలో ఉన్నట్లు వార్తలు, సంయుక్త సోషలిస్టు పార్టీ తమ సైనికిని పునరుద్ధరించినట్లు తెలుస్తున్నది. శ్రీ చరణ్‌సింగ్‌కు నాయకుడుగా ఉండడానికి సోషలిస్టు పార్టీ వ్యతిరేకత పార్టీ ఐక్యంగా ప్రకటించగా, శ్రీ సింగ్ తమ "నిరంతర విద్యార్థులు" పార్టీకు కొనసాగుతారనే అయితే తమ పార్టీకి అభ్యంతరమేమీ లేదని సోషలిస్టు పార్టీ ప్రతినిధి చెప్పారు. (యు. ఎన్. ఐ)

కాంగ్రెస్, పి. డి. ఎఫ్. ప్రభుత్వంలో చేరిక ఉదం

కలకత్తా, ఫిబ్రవరి 2:—పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్—ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ మిశ్రమ ప్రభుత్వంలో చేరిక ఉన్నదంటూ లోన్సు మంత్రికంలో చేరిన వార్తలను రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడు ఖండించారు.

ఇవ్వ సంఘటన తొమ్మిది నెలల దుష్పరిపాలనతో పశ్చిమ బెంగాల్ ప్రజలపై రుద్దబడిన ఆర్థిక, లక్షిరక విషమ పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వం కృత నిశ్చయంతో, సహకారంతో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈమిశ్రమ ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రభావం వివిధ ప్రజా జీవితరంగాలపై యిప్పటికే పడిందని, ఆర్థికపర్య దృష్టిని సృష్టిస్తూన్నా కొందరు ఈ పురోగతిని కించ పరచ చూడడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

గుజరాత్ మంత్రివర్గంపై అభిశంసన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 2:—శ్రీ హితేంద్ర దేశాయ్ మంత్రివర్గాన్ని అభిశంసించగోరే ఒక తీర్మానం సోమవారం నాడు గుజరాత్ శాసన సభలో ప్రవేశ పెట్టబడుతున్నది.

పర్యాటక కేంద్రంపై నింద

కాంగ్రెసేతర ప్రభుత్వాల సమస్యలకు పరిష్కారం కావాలని ప్రధాని హితవు

త్రివేంద్రం, ఫిబ్రవరి 2:

ప్రతిదానికీ కేంద్రాన్ని నిందించడంవల్ల కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్యలు సరిష్కృతం కావని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడి అన్నారు.

"పరిస్థితిని మరింత పెద్దమనిషి తరహాగా పరిశీలించాలనిచెబుతూ" "అయితే, యితరులపై నింద వేయడం కొందరికి సౌకర్యంగా వుండవచ్చునని" ప్రధాని పేర్కొన్నారు.

బియ్యంఫర యిటీవల పెంచినందున సబ్సిడీని పెంచవలసి రావడంవల్ల, ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని పెంచడంవల్ల అభివృద్ధి పథకాలకు ప్రభుత్వంవద్ద డబ్బు లేదని కేరళ ప్రభుత్వం చేసిన ప్రకటనను విలేకరుల సమావేశంలో ఒక విలేకరి ప్రధాని దృష్టికితేగా ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు.

ఈ పరిస్థితి నుంచి బయట పడడానికి ధరల స్థిరీకరణ, ఉత్పత్తి పెంపుదల ఒక్కటే మార్గమని ప్రధాని అన్నారు. తుంబారాకెట్ కేంద్రాన్ని సమితికి అంకితం చేసిన అనంతరం ఆమె విలేకరులతో కొద్దిసేపు మాట్లాడారు.

భాషా సమస్యపై అన్ని పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం గురించి యింత వరకు ఎట్టి నిర్ణయం జరుగలేదని ప్రధాని అన్నారు. అయితే అలాంటి సమస్యలపై ప్రజలతో చర్చలకు తాము ఎల్లప్పుడూ సుముఖులమేనని ఆమె చెప్పారు.

మొత్తం దేశాన్ని దృష్టిలో వుంచుకొని ఈ రాంటి సమస్యలను పరిశీలించ వలసివున్నదని ఆమె చెప్పారు. ప్రతి రాష్ట్రమూ తాము ప్రత్యేక భాగంగా భావించుకొంటే వాటికి శ్రేయోదాయకంగాని ఫలితాలు సంభవిస్తాయని ఆమె హెచ్చరించారు.

అస్సాంఅల్లర్లలో పాక్ మార్క్సిస్టుల పాత్ర

బలరాజ్ మధోక్ ఆరోపణ

గౌహతి, ఫిబ్రవరి 1: పబ్లిక్ డిమాండ్ సంఘం గౌహతిలో జరిగిన అల్లరులన్నీ వెనుక ఒక వ్యవస్థీకృత శక్తి, విశ్వాసి సుప్రీంకోర్టు న్యాయమూర్తి పేర ప్రభుత్వ నిధిపంచడాని ఏర్పాటైన సంఘం ఆయనను బలరాజ్‌మధోక్ నేడిక్కడ పేర్కొన్నారు.

అల్లరులకు విద్యార్థులు కారణమని తాము నమ్మలేదని విలేకరుల సమావేశంలో ప్రకటిస్తూ శ్రీ మధోక్ అన్నారు.

పాకిస్తాన్ అనుకూలురు, అతివాద కమ్యూనిస్టులు తెరవెనుక ఉండి ఇవి జరిపించినట్లు తాము అనుమానిస్తున్నట్లు శ్రీ మధోక్ అన్నారు.

దీర్ఘ రోగులకు చికిత్స

యే రోగమైనను యెంతకాలముగా నున్నను మాసలహాతో ఆరోగ్యమును పొందండి

ప్రతి రోగాన్ని, అనుభవ ప్రజ్ఞా తీక్షణములతో నివారించగలము.

కవిరాజు మోహన్.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలము వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనును సంపాదింప సంసిద్ధులగుటకును లుడిపిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్

6, స్ట్రాంగర్స్ వీధి, మద్రాసు—1.

ది ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ మద్రాస్—1968 కి వచ్చువారికి అత్యంత ఆధునిక వసతుల నిలయ భవనము.

"వివేకా టూరిస్ట్ హోమ్"

27/2&27/3, వాల్స్‌రోడ్, ఎగ్మూరు, మద్రాసు—8. (ఫోన్: 84198)

అన్ని రూములకు బాత్ అటాచ్‌మెంటు, కార్లకు విశాలమైన పార్కింగు వసతులు.

ఎజెంట్లు కావలెను

క్రింది పూర్ణలో ఆంధ్రప్రతిక దినపత్రిక సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై క్రయించుటకు న్యూస్ వెం ర కావలెను.

	జిల్లా
చిట్‌యాల	— నల్గొండ
యాదగిరిగుట్ట	— "

మేనేజర్ ఆంధ్రపత్రిక

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్

'పెలి—నేషనల్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రు. 20 వంతున

నెలవారి వాయిదాలపై చెల్లించి పొందండి. రైసెన్సు ఉచితం. మీ ఆర్డరు నేడే వ్రాయండి.

International Traders (AP)
Post Box 1335, Delhi-6.

అనంతపూరు మునిసిపాలిటీ

వేలము ప్రకటన

అనంతపురం పురపాలక సంఘమునకు చెందిన పాతపూరిలోని సంతమార్కెట్టు, దినము జరుగు కాయగూరల మార్కెట్టు మరియు క్లాక్‌టవరువద్దనున్న దినము జరుగు కాయగూరల మార్కెట్టు, వధశాలలు, బస్సుస్టాండ్‌లోగల ఖాళీస్థలము మరియు పాతపూరిలోని 13 మార్కెట్టు స్టాలులు, వాటి రుసుము, అద్దెలు వసూలు చేసుకొను అధికారము, వాడుకొనే హక్కు మొదలగునవి 19—2—68 వ తేది ఉదయం 11 గంటలకు మునిసిపల్ ఆఫీసు అవరణలో సెక్రెటరీవల్లగాని అందుకు గాను వారిచే అధికారముపొందిన మరియొకరిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. ఆ దినము వ

గంటల పంచాంగం

శ్రీ ప్లవంగనామ సం. మాఘ శు. షష్ఠి :
1968 సం. ఫిబ్రవరి 4 ఆదివారం.
ఆది : షష్ఠి : రా : 1.53, రేవతి : సా. 6.27, శే.వ్జం : 6.25 వరకు.
1968 సం. ఫిబ్రవరి 5 సోమవారం.
సోమ: సప్తమి : తె. 4.29, అశ్విని. రా. 9.25, వర్జ్యం : సా. 4.55 మొదలు 6.43 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవథము ల కెల్లన్.
మహాభారతము.

శ్రీ ప్లవంగనామ సం. మాఘ శు. షష్ఠి :
ఆదివారం

తుంబా రాకెట్ క్షేత్రం

—:o:—

తుంబా రాకెట్ క్షేత్రం సమితికి, అంతర్జాతీయ సౌకర్యానికి అంకితం చెయ్యబడింది. ఇది పెద్ద విషయం. శాస్త్ర విద్యలలో అంతర్జాతీయ సహకారం యొక్క వైభవాన్ని ఇచ్చట చూస్తున్నాము. ఈ అంకితోత్సవానికి ఆయా దేశాల నుంచి శాస్త్రవేత్తలు బహుమంది రావడమే ఇందుకు ఉదాహరణంగా చెప్పవచ్చు. అంతేకాదు, సమితి, ఇంకా ఇతర దేశాలు ఈ రాకెట్ కేంద్రం అభివృద్ధి విషయంలో చేస్తున్న సహాయం కూడా ఇందుకు నిదర్శనమే.

అయితే విజ్ఞానశాస్త్రం అన్ని సందర్భాలలోను ఈ రకమైన సహకారానికి, ఏకార్థమతిత్వానికి దారితీయడంలేదు. విరోధాలకో, విభేదాలకో కూడా కారణం అవుతున్నది. ఈ విషయాన్ని ప్రధానమంత్రి ఆమె అంకిత ప్రసంగంలో కూడా పేర్కొన్నారు. ఇందుకు ఎన్నో కారణాలు ఉండవచ్చు. కాని మనుష్యులు పరస్పర భయానుమానాలతో ఆ సహకారాన్ని సాధించుకోలేక జంకుతున్నారు. ఇచ్చట మానవుని యాక్కి మేధస్సుకు, అతని ఆచరణకు మధ్య గల అంతరం విద్యమానం అవుతున్నది. దీనిని సాధించుకోగలిగితే అప్పుడు లోకానికి నిజంగా శ్రేయస్సు ఒనగూడి వస్తుంది.

ఇప్పుడు ఈ తుంబా ప్రాజెక్టు మానవునిలో సహకారాన్ని ఉద్దీపింప చేస్తున్నప్పటికీ, అందువల్ల భారత దేశంలో ఏదో మహాసాంకేతిక విప్లవం వచ్చినట్లు చెప్పడానికి ఆస్కారం కనిపించదు. సాంకేతిక విజ్ఞానాభివృద్ధి లేనిదే దేశం అభివృద్ధి చెందదు అనే మాట నిజమే అయినా, ఇటువంటి అభివృద్ధి నిజమైన అభివృద్ధికి వర్తమానంలో రోహణం చేస్తుంది అనలేము. అభివృద్ధి వ్యవహారంలో భవిష్యత్తు ఎంత ప్రధానమో, వర్తమానం అంతకంటే ప్రధానమైన విషయాన్ని గ్రహించకపోవడంవల్ల ప్రపంచంలోని వర్థమాన దేశాలు చాలా అవస్థల్లో పడుతున్నాయి. ఇప్పుడు వర్థమాన దేశాలకు, ముఖ్యంగా భారత దేశంవంటి 52 కోట్ల జనాభాకు, ముప్పూటలా సరిపడైన ఆహారాన్ని సంపాదన చేసిపెట్టడం అన్న బాధ్యతను వహించవలసిన దేశానికి టెలివిజన్‌లు, టెలిపిజన్ కేంద్రాలు ముఖ్యాలుకావు. దారిద్ర్యాన్ని నివారించడం ముఖ్యం.

సాంకేతిక విజ్ఞానం మూలంగా ఆ దారిద్ర్యాన్ని జయించవచ్చునన్న మాట నిజమే అయినా ఆ విజ్ఞానం కూడా అన్ని దేశాలలోను, అన్ని దశలలోను ఉపయోగపడదు. కాబట్టే దేశం యొక్క స్థితిగతులను, పరిస్థితులను ఎరిగి ఆ విజ్ఞానాన్ని క్రియాసక్తం చెయ్యవలసి ఉంటుంది.

ఇట్లా ఆలోచిస్తే, మనం ఇట్లా మన పరిస్థితులలో క్రియాదక్షమైన సాంకేతిక విజ్ఞానాన్ని, ప్రయోజనకరమైన సాంకేతిక విద్యలను ఎంతవరకు సాధించుకో గలిగాము అన్న ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి సమాధానం ఇంతవరకు నడచిన మన అభివృద్ధి చరిత్రలో కనిపించడం లేదు. విజ్ఞాన శాస్త్రంలో నేమి, సాంకేతిక విజ్ఞానంలో నేమి, మనం సాధించిన ఘనకార్యాలు అట్టే కనిపించడం లేదు. ఒకవేళ అటువంటి ఘనకార్యాలు ఏమన్నా ఉన్నా, అవి ప్రజల దాకా రావడం లేదు. దేశంలో ముఖ్యంగా కావలసిన అనేక విషయాలలో కొరతలు, పెద్ద కొరతలు కనిపిస్తున్నాయి. వీనిలో చాలా సాంకేతిక విజ్ఞానాభివృద్ధి మూలంగా పరిష్కారం చేసుకోగలట్టివే. అయితే ఇతర దేశాల సహాయం లేనిదే, ఆ కొరతలు తీరే ఎత్తు కనిపించడం లేదు. అనగా మన సాంకేతికాభివృద్ధి మన అభివృద్ధి పద్ధతి లాగానే అసమంగా, "అరాచకం"గా సాగుతూ ఉన్నదని అర్థం చేసుకోవలసి వస్తున్నది. సంపన్న దేశాల విషయం ఏమోగాని, వర్థమాన దేశాలలో తత్కాల ప్రయోజనసాధన సమర్థమైన సాంకేతిక విద్యలకు, శాస్త్ర విద్యలకు అధిక ప్రాధాన్యం ఉండాలన్నది నిర్వివాద విషయంగా తోస్తుంది. ఈ విషయం సంగతి చూచుకొంటూ, తక్కిన సాంకేతిక విజ్ఞాన విషయాల సంగతిని పట్టించుకోవడం అంటూ జరిగినప్పుడు, అప్పుడు సమతూకంలో దేశంలో అభివృద్ధి సాధించడానికేగాక విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక విజ్ఞానరంగాలలో మనం సాధిస్తూ ఉన్న అభివృద్ధికి ఒక అర్థము, ఒక సార్థకత ఏర్పడతాయి.

—:o:—

ఏ రాష్ట్రంపట్ల విచక్షణ లేదు

త్రివేంద్రంలో ప్రధాని ఇందిరాగాంధీ వివరణ

త్రివేంద్రం, ఫిబ్రవరి 3 : అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఒకేవిధంగా చూస్తున్నదని, రాజకీయ కారణాలదృష్ట్యా ఏ రాష్ట్ర ప్రభుత్వంపట్లనైనా విచక్షణచూపే ప్రశ్నే లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం తనను కలుసుకున్న పిడుగురు సభ్యులకల ఐక్యసంఘటన ప్రతినిధివర్గానికి తెలియజేశారు.

కేంద్రం—రాష్ట్రాలమధ్య సంఘీభావం సత్సంబంధాలు నెలకొనాలని తాను వాంఛిస్తున్నానని, దేశవాసులను వారి సమస్యల పరిష్కారానికి సమీకృతం చేయాలని శ్రీమతిగాంధి అన్నారు.

ప్రధానమంత్రి మద్రాసు బయలుదేరి వెళ్ళడానికిముందు ఆమెను కలుసుకున్న ఈ ప్రతినిధివర్గం ఒక విజ్ఞాపిత్రం సమర్పిస్తూ, కేరళకు 75 వేల టన్నుల బియ్యం సప్లయి చేయాలని, ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై భారంతో అదనపు సబ్సిడీని రాష్ట్రం భరించవలసరావడం లేకుండా బియ్యంధర తగ్గించాలని, ఆహారోత్పత్తి పెంపుదలకై వివిధ నీటిపారుదల పథకాల అమలును కేరళకు ప్రత్యేక కేటాయింపులు చేయాలని కోరారు.

శ్రీయుతులు అచ్యుతమేనన్, పి. హెచ్. కాదర్, సయ్యద్ అబ్దుల్ రహ్మాన్, జాన్ మండూరన్, శ్రీకంఠన్‌నాయర్, నూహన్ నాయర్, థామస్ ప్రభృతులు ఈ ప్రతినిధి వర్గంలో కలరు.

మనకు మంచిరోజులు వస్తున్నాయా?

కాంగ్రెస్‌పార్టీ యొక్క ఆర్థిక విధానాన్ని గురించి ఇటీవల ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన చూస్తే పరిస్థితి అత్యంత ఆశాజనకంగా ఉన్నట్టు కనబడుతున్నది. హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభలలో మాట్లాడుతూ శ్రీ దేశాయ్ ఆర్థిక వ్యవస్థ గడ్డురోజులను దాటుకున్నదని సూచించే అనేక అంశాలను నొక్కివక్కాణించారు.

కాని పరిశీలిస్తే అయన అనేక పెద్ద లక్ష్యాలను కూడా పేర్కొన్నట్టు స్పష్టం అవుతుంది. ఈ పెద్ద లక్ష్యాలు ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థలో ఉన్నాయి. అవి చాలా బలమైనవి కూడా. శ్రీ దేశాయ్ పేర్కొన్న శుభలక్షణాలకన్నా పెద్ద లక్షణాలే ఎక్కువగా ఉన్నాయి.

మొట్టమొదట, శ్రీ దేశాయ్ దృష్టిలో పరిస్థితి బాగావడటానికి దారితీస్తున్న అంశాలేమో చూద్దాం. ఈ విధమైన వ్యవసాయోత్పత్తి ఎన్నడూ లేనంత ఎక్కువగా ఉంటుందని అంచనా. పారిశ్రామిక కార్యకలాపాలు పుంజుకుంటున్నాయి. ఎగుమతులు పెరుగుతున్నాయి. ఈ అంశాలన్నీ మనకు భరోసాను యిస్తున్న మాట నిజమే. భారత రైల్వేలు సామర్థ్యం విషయంలో ఉపయోగకరంగా ఉండడ్డాయని కూడా శ్రీ దేశాయ్ చెప్పారు. కాని డబ్బు విషయంలో రైల్వేలు ఆర్థికమంత్రికి ఘోరమైన అశాంతాన్ని కలిగిస్తున్నాయి. రైల్వేల సామర్థ్యాన్నిగురించి శ్రీ మొరార్జీ ఆనర్గళంగా ఉపన్యసించారు. ఇదేమిటంటే ఆ సమయంలోనే వర్తమాన సంవత్సరం ఎకరుకు రైల్వేలకు రు 18 కోట్ల లోటు రేపబోతున్న వార్త కెటికి పొయింది.

పరిస్థితిలో కనబడుతున్న పెద్దలక్షణాలు ఎంతటలంగా ఉన్నాయంటే ఆర్థిక వ్యవస్థ కోలుకునే అవకాశం ఉన్నట్టుకన బడదు. 1967 అక్టోబరు నెలలో ధరలు 5 శాతం తగ్గినమాట నిజమే. కాని ఇటీవల ఈ సమయంలో ధరలు తగ్గటం మామూలే. ఆమాటకొస్తే 1967 అక్టోబరులో ధరలు తగ్గుదల అనుకున్నదానికన్నా తక్కువకాలమే ఉన్నది. ఒకవేళ ప్రభుత్వం ఆహార ధరలకు సబ్సిడీని తొలగించటంవల్ల ధరలు మళ్ళా పొందరలోనే పెరిగిపోయాయేమో.

ద్రవ్యోల్బణానికి ప్రధాన కారణమైన అంశం ఆహార పదార్థాల ధరలు. ఈ విషయాన్ని గురిస్తే రాసున్న మాసాలలో ధరల స్థాయి ఏవిధంగా ఉంటుందో వూహించటం కష్టతరమే. ధరలు ఎంతగా పెరిగాయో సూచించటానికి ఒకేఒక ఉదాహరణ చాలు. గడచిన రెండేళ్ళ కాలంలో ఒక్క ఆహార ధాన్యాల ధరలే 48 శాతం పెరిగిపోయాయి. ఆ వ్యవధిలోనే తృణధాన్యాల ధరలు 34.4 శాతం పెరిగిపోయాయి. రెండేళ్ళ కాలంలో కనబడిన ఈ పెరుగుదల, అంతకు ముందు దశాబ్దంలోని మొత్తం పెరుగుదలకన్నా ఎక్కువగా ఉన్నది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకునిచూస్తే ప్రస్తుత ధరలు తగ్గుముఖం పట్టవా, అని ఇటీవల ధరలలో వచ్చిన విపరీతమైన పెరుగుదలను తుడిచిపెట్టలేదని స్పష్టం అవుతుంది.

ఏతేరకూ కూడా భారతదేశం అంతకన్నా ఎక్కువగా ఆర్థికాభివృద్ధికి స్థానిక ద్రవ్యధారాలను సమీకరించలేదని ఆర్థికమంత్రి ప్రగల్భాలు పల్కారు. శ్రీ దేశాయ్ కేవలం పరిమాణం దృష్ట్యా మాట్లాడినంతవరకు ఇది నిజమే కావచ్చును. కాని మనదేశం చాలా పెద్దది. అందువల్ల ఎంత చిన్న ప్రయత్నమైనా మొత్తంమీద వచ్చే ఫలితాన్నిబట్టి చూస్తే పెద్దదిగా కనబడవచ్చును. అంటే ప్రస్తుతకి మన జాతీయ ఆదాయం ఎంత, సమీకరించిన ద్రవ్యం ఎంతో దగ్గిరదగ్గిర పెట్టి చూస్తే ఆయన మాటలలో నిజం లేదని బోధపడుతుంది. అప్పుడు మనకన్న ఇతరదేశాల కృషి తప్పకుండా బాగుండి పుంటుందని స్పష్టం అవుతుంది. కేవలం ద్రవ్యధారాలను సమీకరించటం ఒక్కటే చాలదు. ఈ సేకరణ తొందరగా అభివృద్ధి సాధించటానికి, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచటానికి ఎంతవరకు తోడ్పడింది అన్నది అసలు గీటురాయి. ఈ ప్రశ్నకు సమాధానం ఎంతో ఆశాభంగాన్ని కలిగిస్తున్నట్టు కనబడుతుంది. జాతీయాదాయం పెరగటానికి బదులు 3.2 శాతం తరిగింది. పరిణామం తలసరి రాబడి 7 శాతం మేరకు తగ్గింది. ఈవిధంగా ప్రజలంతా, మన ఆర్థిక ప్రణాళికలు ఉద్దేశించిన దానికి భిన్నంగా, మరింత విరుద్ధంగా పోతారు.

ద్రవ్యోల్బణానికి దారితీసే అంశాలు అధమపక్షం మీదు ఉన్నాయి. అవి విజృంభిస్తాయన్న నెమ్మదిగా ఉపయోగించుకోవటం ప్రభుత్వ ఆదాయాన్ని తక్కువగా సేకరించటం, రాష్ట్రాలు కోవర్ డ్రఫ్టులను తీసుకుంటూ వుండటం.

ఈ మూడు అంశాలను పరోక్షంగా పరిశీలిద్దాం. విదేశీ సహాయాన్ని ఉపయోగించుకోవటంలో తాబేటనడకను చూపిస్తే కేంద్ర ప్రభుత్వానికి సరఫరా అయ్యే డబ్బు సుమారు రు 150 కోట్లు తగ్గిపోవచ్చును. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం తగ్గిపోతున్నది. 1967 అక్టోబరులో ఎక్సైజ్ సుంకాల రూపం 99.93 కోట్ల ఆదాయం రాగా, క్రిందటేడు నవంబరులో ఆ ఆదాయం రు 80.63 కోట్లకు తగ్గిపోయింది. ఇదేవిధంగానే దిగుమతిసుంకాల ఆదాయం మొదటి త్రైమాసంలోనే సుమారు అంచనాలకన్నా దాదాపు రు 100 కోట్లు తగ్గిపోవచ్చును. రాష్ట్రాలు కోవర్ డ్రఫ్టులను తగ్గించు కుంటాయని ఆర్థికమంత్రి పెట్టుకున్న ఆశ నెరవేరుతుందని ఎదురుచూడలేం. ఈ వ్యవహారానికి ప్రభుత్వం కనీసం 80 కోట్ల రూపాయలైనా సమకూర్చవలసి వుంటుంది. క్రిందటేడు బడ్జెటును తయారు చేసినప్పుడు ఈ పరిస్థితి వస్తుందని అనుకోలేదు. ఈ అంశాలన్నీ చేరి బడ్జెటులో మొత్తం రు 300 కోట్ల పైచిలుకు లోటును రెచ్చిపెడుతున్నాయి.

క్రింటటసారి శ్రీ దేశాయ్ కొద్ది మినహాయింపులను చూపిస్తూ బడ్జెటును తయారు చేశారు. లోటుదారి ద్రవ్య విధానాన్ని సమర్థించేసిట్టు ఆయన గొప్పగా చెప్పుకున్నారు. లోటుదారి ద్రవ్య విధానం అనే భూతం త్వరలోనే ఇంత ప్రమాదమైన ఎత్తుకు పెరిగిపోతుందని ఆర్థికమంత్రి కొంచెం కూడా వూహించ వుండరు.

హైదరాబాదు కాంగ్రెసు సమావేశాలకు ముందుగానే ఈ వైరుధ్యాన్ని కనిపెట్టాలి. లోటుదారి ద్రవ్య విధానాన్ని అణచిపెట్టటానికి తన పథకాలు ఏమిటో శ్రీ దేశాయ్ చెబుతారని ప్రజలు ఆశించారంటే అది సబబైన విషయమే.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నంగా విఫలమైన స్థితిలో కాంగ్రెసు పైచేయిగా ఉండటంలో సమావేశమైంది. ఈ పైచేయిని కాంగ్రెసు నాయకత్వం తెలివిగా ఉపయోగించుకున్నది. రాజకీయాల దృష్టితో చూస్తే ఇది అద్భుతంగానే ఉన్నది. కాని శ్రీ దేశాయ్ ఎటువంటి పర్యవసానాలను తీసుకోదలిచారో ఆయన నిర్దిష్టమైన సూచన లేవైనా యిస్తారేమో ఆయన నోటనుండి వినాలని ప్రజలు తహతహలాడారు. రక్షణ రంగంలో పొదుపు చేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. అంతకు మించి ఆయన ఎటువంటి సూచనా యివ్వలేదు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకు అప్పులిచ్చాలనే నియమం యివ్వబడుతుందని, మాటలో మాటగా ప్రయివేటురంగంలోని పరిశ్రమలు తమకు కావలసిన సహాయం చేసుకోవాలని కూడా శ్రీ మొరార్జీ చెప్పారు. ప్రభుత్వరంగం నిధులు తగ్గటంవల్ల, లాభాలు, సామర్థ్యం పెరుగుతుందని ఇందులో ప్రభుత్వరంగానికి సాయంచేయటానికి బదులు ప్రభుత్వం దన్నుపాటు చేసుకుంటున్నదేమో. పరిపాలకులు వోటులు చూసిస్తున్న సానుభూతితోనే ప్రయివేటు రంగం తృప్తిపడలేని వుంటుంది.

సూక్ష్మంగా చెప్పాలంటే, హైదరాబాదు సభలలో ఆర్థికమంత్రి ఆర్థిక విధానానికి సంబంధించిన ప్రకటనలో ఏలా విషయాలను చెబుతారని ఆశించినవారు చాలా తక్కువ విషయాలను మాత్రమే వినగల్గారు.

—:o:—

భారత్‌లో చమురు ఉత్పత్తి

1971 నాటికి రెట్టింపు కాగల అవకాశం

మాస్కో, ఫిబ్రవరి 3 : 1971 నాటికి భారత్ వీటా 65 లక్షల టన్నుల చమురు ఉత్పత్తి చేయగలదని, ఇది ప్రస్తుత ఉత్పత్తి కంటే రెట్టింపు కాగలదని సోవియట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

సోవియట్ అధికారి ఒకరు ఈ విషయాన్ని వెల్లడిస్తూ, చమురు పరిశోధనను తీవ్రం చేయడానికి పరికరాలు, నిపుణుల సరఫరా విషయంలో భారత్‌కు రష్యా తోడ్పడగలదని, ఈ ఏడాదికి కొంతమేరకు పరికరాలు అప్పుడే పిల్లికి పంపడం జరిగిందని చెప్పారు.

భారత్‌లో సోవియట్ సహాయంతో 14 చమురు నిక్షేపాలు కనుగొన్నట్టు ఆయన తెలిపారు. పశ్చిమబెంగాల్, మధ్యదేశం, పంజాబ్‌లలో పరిశోధనా కార్యక్రమం ప్రారంభించడగల దన్నారు.

భూటాన్ రాజు భారత్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : భూటాన్‌రాజు భారత్‌లో అయిదు రోజుల పర్యటన నిమిత్తం ఫిబ్రవరి 8వ తేదీన ఇక్కడకు వస్తున్నట్టు తెలియవచ్చింది.

త్రిభాషా సూత్రంపట్ల ఉత్తరాదిరాష్ట్రాల నిర్లక్ష్యం

మంత్రి పి. వి. విమర్శ : హిందీ వ్యతిరేక ఉద్యమానికి కారణం ఇదేనని వివరణ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఫిబ్రవరి 2 : రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యిటీవల ఇక్కడి ఎస్. కె. బి. ఆర్. కాలేజిలో ఆంధ్ర అభ్యుదయోత్సవాల ముగింపు సమావేశంలో మాట్లాడుతూ, త్రిభాషా సూత్రాన్ని సమర్థించారు. అంటే, ప్రస్తుత చట్టం ప్రకారం దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు రక్షణ కలుగజేయవలసి ఉన్నదన్నారు.

స్వాతంత్ర్యోద్యమం నాటినుంచీ హిందీకి గల స్థానాన్ని మంత్రి వివరించారు. రాష్ట్రంలో తెలుగును అధికార భాష చేయడానికి తీసుకున్న చర్యలను కూడా ఆయన వివరంగా తెలియజేశారు.

నెహ్రూ సూచించిన త్రిభాషా సూత్రాన్ని అందరూ అంగీకరించారు గాని దీనిని అమలు చేయడంలో ఉత్తరాది రాష్ట్రాలవారు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. ఏదో ఒక నెపంపై దీనిని అమలుచేయడాన్ని ఎగనేయడానికి వారు చూస్తున్నారనీ, దాని ఫలితమే దక్షిణాదిలో హిందీ వ్యతిరేకోద్యమమని ఆయన అన్నారు. అసలే వారి ఇంగ్లీషు ప్రమాణాలు చాలా తక్కువస్థాయిలోఉన్నాయని, ఈ ప్రమాణాన్ని పెంచాలంటే ప్రాథమికవిద్యనుంచీ ఇంగ్లీషును బోధించాలనీ, ఇదిసాధ్యంకాదనీ, అందువల్ల ద్విభాషా సూత్రాన్ని అమలుచేయాలని రాజ్యాంగాన్ని సూచించడం కుదరదని అన్నారు.

ఇప్పుడు జరగవలసిందల్లా— కేంద్ర ఉద్యోగాలు సరిగా పంచిక కావడమనీ, ఇది ప్రధానంగా ఉద్యోగాల సమస్యయేకాని భాషా సమస్య కాదనీ అన్నారు. ఇప్పుడు ఐ. ఎ. ఎస్. 131 స్థానాలలో మద్రాసుకు 70 స్థానాలు, ఆంధ్రకు 2 స్థానాలు లభిస్తున్నవనీ, యీ వ్యత్యాసాన్ని తొలగించాలనీ అన్నారు.

ఈ సభకు విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సోమసుందరం అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ శ్రీ జి. పి. రామేశం వార్షిక నివేదికను చదివారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి బహుమతులను పంచారు.

అనంతరం విద్యార్థులు నాటికలను ప్రదర్శించారు.

కేంద్ర ఆయుర్వేద మండలి

రాజోలు, జనవరి 31: ప్రముఖలయుర్వేద వైద్యులు రాజోలు పట్టణ వాస్తవ్యులు డా. పరుపూడి విశ్వేశ్వరరావు కేంద్ర ఆయుర్వేద పరిశోధనామండలిలో ఆంధ్రప్రాంతపు ప్రతినిధిగా నియమింపబడిరి. ఫిబ్రవరి 3న న్యూఢిల్లీలో జరుగుచున్న మండలి ప్రథమ సమావేశమునకు శ్రీ విశ్వేశ్వరరావు హాజరగుచున్నారు. (స్వ. వి)

శ్రీ ఎం. ఎస్. దాబ్కే

మనవాడు ఎంతో ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. జాతీయాదాయం పెరగటానికి బదులు 3.2 శాతం తరిగింది. పరిణామం తలసరి రాబడి 7 శాతం మేరకు తగ్గింది. ఈవిధంగా ప్రజలంతా, మన ఆర్థిక ప్రణాళికలు ఉద్దేశించిన దానికి భిన్నంగా, మరింత విరుద్ధంగా పోతారు.

ద్రవ్యోల్బణానికి దారితీసే అంశాలు అధమపక్షం మీదు ఉన్నాయి. అవి విజృంభిస్తాయన్న నెమ్మదిగా ఉపయోగించుకోవటం ప్రభుత్వ ఆదాయాన్ని తక్కువగా సేకరించటం, రాష్ట్రాలు కోవర్ డ్రఫ్టులను తీసుకుంటూ వుండటం.

ఈ మూడు అంశాలను పరోక్షంగా పరిశీలిద్దాం. విదేశీ సహాయాన్ని ఉపయోగించుకోవటంలో తాబేటనడకను చూపిస్తే కేంద్ర ప్రభుత్వానికి సరఫరా అయ్యే డబ్బు సుమారు రు 150 కోట్లు తగ్గిపోవచ్చును. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం తగ్గిపోతున్నది. 1967 అక్టోబరులో ఎక్సైజ్ సుంకాల రూపం 99.93 కోట్ల ఆదాయం రాగా, క్రిందటేడు నవంబరులో ఆ ఆదాయం రు 80.63 కోట్లకు తగ్గిపోయింది. ఇదేవిధంగానే దిగుమతిసుంకాల ఆదాయం మొదటి త్రైమాసంలోనే అంచనాలకన్నా దాదాపు రు 100 కోట్లు తగ్గిపోవచ్చును. రాష్ట్రాలు కోవర్ డ్రఫ్టులను తగ్గించు కుంటాయని ఆర్థికమంత్రి పెట్టుకున్న ఆశ నెరవేరుతుందని ఎదురుచూడలేం. ఈ వ్యవహారానికి ప్రభుత్వం కనీసం 80 కోట్ల రూపాయలైనా సమకూర్చవలసి వుంటుంది. క్రిందటేడు బడ్జెటును తయారు చేసినప్పుడు ఈ పరిస్థితి వస్తుందని అనుకోలేదు. ఈ అంశాలన్నీ చేరి బడ్జెటులో మొత్తం రు 300 కోట్ల పైచిలుకు లోటును రెచ్చిపెడుతున్నాయి.

క్రింటటసారి శ్రీ దేశాయ్ కొద్ది మినహాయింపులను చూపిస్తూ బడ్జెటును తయారు చేశారు. లోటుదారి ద్రవ్య విధానాన్ని సమర్థించేసిట్టు ఆయన గొప్పగా చెప్పుకున్నారు. లోటుదారి ద్రవ్య విధానం అనే భూతం త్వరలోనే ఇంత ప్రమాదమైన ఎత్తుకు పెరిగిపోతుందని ఆర్థికమంత్రి కొంచెం కూడా వూహించ వుండరు.

హైదరాబాదు కాంగ్రెసు సమావేశాలకు ముందుగానే ఈ వైరుధ్యాన్ని కనిపెట్టాలి. లోటుదారి ద్రవ్య విధానాన్ని అణచిపెట్టటానికి తన పథకాలు ఏమిటో శ్రీ దేశాయ్ చెబుతారని ప్రజలు ఆశించారంటే అది సబబైన విషయమే.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నంగా విఫలమైన స్థితిలో కాంగ్రెసు పైచేయిగా ఉండటంలో సమావేశమైంది. ఈ పైచేయిని కాంగ్రెసు నాయకత్వం తెలివిగా ఉపయోగించుకున్నది. రాజకీయాల దృష్టితో చూస్తే ఇది అద్భుతంగానే ఉన్నది. కాని శ్రీ దేశాయ్ ఎటువంటి పర్యవసానాలను తీసుకోదలిచారో ఆయన నిర్దిష్టమైన సూచన లేవైనా యిస్తారేమో ఆయన నోటనుండి వినాలని ప్రజలు తహతహలాడారు. రక్షణ రంగంలో పొదుపు చేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. అంతకు మించి ఆయన ఎటువంటి సూచనా యివ్వలేదు. ప్రభుత్వ

ప్రభుత్వ ఆర్థికస్థితి పరిశీలించాలి

ఎన్. జి. ఒ. లకు ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. రాజు నిన్న సాయంత్రం సచివాలయం దగ్గిరకబయలు సందు జరిగిన సచివాలయ ఎన్.జి.ఒ.ల సమావేశంలో ప్రసంగించారు. ప్రభుత్వకార్యదర్శులు, అదనపు కార్యదర్శి, ఉపకార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, ఇతర గెజిటెడ్ సిబ్బంది కూడా సభకు హాజరయ్యారు.

శ్రీ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏటా కరువుభత్యం రూపంలో 44 కోట్లు ఇస్తున్నదని, ఉద్యోగులు తమకు లభిస్తున్న కరువు భత్యం తగినంతగా ఉన్నదీ లేనిదీ పరిశీలించుకునే ముందు, జీతభత్యాల కింద ప్రభుత్వం చేస్తున్న ఖర్చు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి సముచితమైన నిష్పత్తిలో ఉన్నదేమో చూడాలనీ అన్నారు. ప్రభుత్వం రనకు వచ్చే రు.180 కోట్లు ఆదాయంలో రు. 107 కోట్లు సిబ్బంది జీతభత్యాలకిందనే ఖర్చు చేస్తున్నదనీ, అందువల్ల ప్రస్తుత తరుణంలో ప్రభుత్వము అదనపు ఖర్చు భరించగలిగే స్థితిలో ఉన్నదేమో నారు ఆలోచించుకోవాలనీ తెల్పారు.

ఇప్పుడు అదనంగా ఇచ్చిన కరువుభత్యములో సగ భాగాన్ని ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్‌లో చేర్చే నిర్ణయంపట్ల ఎన్.జి.ఒ.లు ఆందోళనచెందరాదని శ్రీ రాజు విజ్ఞప్తి చేశారు. పరిస్థితి బాగుపడగానే మొత్తం కరువుభత్యము లొక్క రూపంలో ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంలో కొందరు ఇతర రాష్ట్రాలలో తమను పోల్చుకోవడం జరుగుతున్నదనీ చెబుతూ ప్రతి రాష్ట్రానికి సొంత సమస్యలు, పరిస్థితులుకలవనీ, అందువల్ల ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రంతో పోల్చలేనిదనీ ఆయన చెప్పారు.

ఏది నిలావున్నా రాష్ట్ర ఉద్యోగుల స్థితిని తాము అంచనా వేస్తున్నట్టు భావం ప్రభుత్వోద్యోగులకు అవసరమనీ, వారికి అలాంటి భావం రేపితే ప్రభుత్వ యంత్రాంగం ప్రయోజనకరంగా పనిచేయజాలదనీ, ప్రజల సానుభూతిని పొందడం ద్వారా ప్రభుత్వోద్యోగులు పని అనీ, తాము ప్రజాసేవకులు మన్న విషయం వారు జ్ఞాపకం ఉంచుకోవలసి వస్తుందనీ కూడా చెప్పారు.

ప్రభుత్వోద్యోగుల సాధకబాధకాలను గూర్చి మూలంకషంగా చర్చించుటకుగాను సెప్టెంబరు నెలలో సంఘాలు ఉన్నచో శ్రీ రాజు తెలిపారు. ప్రభుత్వంలో సంపూర్ణంగా సహకరించవలసినదనీ, ప్రభుత్వ ప్రయత్నాలు దెబ్బతినే ఏ పని చేయకూడదనీ ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తిచేశారు.

లేఖలు

గాంధీ శతజయంతి : ఒక విజ్ఞప్తి

ఆర్యా !

ఫిబ్రవరి 12 (మహాత్ముని అష్ట నిముజ్జనం జరిగిన రోజు) పుణ్యదినమున గాంధిజీ నామ స్మరణ చేయుటేగాక సత్యాహింసలకు ప్రతీకమైన చరఖా యజ్ఞమును ఆఖండముగా జరిపి భారతీకి పుట్టినిల్లయిన ఆంధ్రప్రదేశములో నున్న నిర్మాణ కార్యకర్తలు, సంస్థలు, ఖాదీ కార్యకర్తలు, భక్తిపూర్వకముగా సూత్రాంజలి సమర్పించాలి. ఇంటింట రాట్నము పెట్టించి వస్త్రస్వావలంబన దీక్ష పూనాలి. విజయవాడ 'గాంధి పర్వతము' పీఠ సత్యాగ్రహ సమర యోధులు, భక్తులు సమావేశమై బాపి కార్యక్రమము రూపొందించుకొన్నారు.

అలాగే—మహాశివరాత్రి, 26 మాలి పున్నూరిబా నిర్యాణ దినము గనుక 'బా బాపూ' సంస్మరణ గావించి స్త్రీ జనోద్ధరణ కార్యక్రమమును జయప్రదము గావించుటకై కస్తూరిబా నిధికై భక్తి పూర్వకముగా విరాళము లిచ్చి తోడ్పడుట ప్రతి ఆంధ్రుని కర్తవ్యము. పరమ ధర్మము. కస్తూరి మాతవలె మహిళలందరు స్త్రీ జనాభ్యుదయమునకయి దీక్ష వహించాలని విజ్ఞప్తి.

దనుర్మాసములో మనము ధర్మ పరాయణులమై సంక్రాంతి వేడుకలు జరుపుకున్నట్లే స్వతంత్ర భారతమంతా సువర్ణాక్షరాలతో లిఖింపదగినది మహాత్ముని దండి ప్రస్థానము. మార్చి 12 జాతీయ సప్తాహ ప్రారంభ దినము ఏప్రియలు—అహింసా సంక్రాంతి కిది మూలము. ఉప్పు శాసనోల్లంఘనము చేసిన శుభదినము. దండి కురుక్షేత్రములో నవణాసురి సంహారము. ఉప్పు కల్లలో సామ్రాజ్యానికే ముప్పు, నూలు పోగుతో స్వరాజ్య స్థాపన! మనకో దాస్య విముక్తి! స్వతంత్ర భారత సాక్షాత్కారము!! ఇది బాపూజీ లీల!!

ఇక మన కర్తవ్యమేమి? గాంధిజీ కలలు గన్న గ్రామ స్వర

భాషాసమస్యపై కేంద్రానికి ముఖ్యమంత్రి నివేదన తెల్పాలి

ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, ఫిబ్రవరి 2: "ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, రాష్ట్ర శాసనసభను అత్యవసరంగా సమావేశపరచి, కేంద్ర ప్రభుత్వ భాషా విధానానికి వ్యతిరేకంగా నిరసన తెల్పి, అధికార భాషా చట్టం వల్లను, తీర్మానం వల్లను సంభవించే అన్యాయాన్ని, అసమానత్వాన్ని తొలగించేందుకు సకల చర్యలు తీసుకొనగలమని విద్యార్థులకు హామీ ఇచ్చే వరకు తరగతులకు హాజరు కారాదు"ని ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘాల సమిష్టి కార్యాచరణ సంఘం నేడు ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి నిర్ణయించింది.

"అలాంటి సంతృప్తికరమైన హామీ రానప్పుడు, ఆంధ్ర ప్రజానీకానికి సంగతి సందర్భాలు తెలియజెప్పడం మా విద్యుక్త ధర్మమని మేము భావిస్తున్నాం" అని కూడా సమావేశం తెలియజేసింది.

"అధికార భాషా చట్టం వల్లను, దానికి సంబంధించిన తీర్మానం వల్లను హిందీ భాషేతర రాష్ట్రాలలో విద్యావంతులైన యువజనులకు అపారమైన హాని సంభవించగలదని, స్వర్గీయ ప్రధానమంత్రులు పండిట్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి హిందీ భాషేతర వర్గాలవారికి ఇచ్చిన హామీలకు అవి విరుద్ధంగా వున్నాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు భావిస్తున్నారు" అని విద్యార్థుల సమిష్టి కార్యాచరణ సంఘం ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

కేంద్ర ప్రభుత్వం ఈ దిగువ చర్యలు తీసుకోవాలని ఆ తీర్మానం కోరింది. 1) జాతీయ భాషా ప్రతిపత్తిని ఏ ఒక్క భారతీయ భాషకు ఇవ్వరాదు. రాజ్యాంగం గుర్తించిన అన్నిభాషలకు సమాన ప్రతిపత్తి ఇచ్చి జాతీయభాషలుగా గుర్తించాలి. (2) రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలకీ—కేంద్రానికి మధ్య జరిగే లేఖల ప్రత్యుత్తరాలకు ఇకపొడట కూడా ఇంగ్లీషు భాషనే అనుసంధాన భాషగా కొనసాగించాలి (3) హిందీకి ఇతర భారతీయ భాషల కంటే అధిక హోదా ఇవ్వరాదు. (4) యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్ పరీక్షలను ఇంగ్లీషులోనూ, ప్రాంతీయ భాషలలోనూ నిర్వహించాలి. ప్రతి అభ్యర్థి మొత్తం పత్రాలలో సగం పత్రాలకు ఇంగ్లీషులోనూ, మిగతా సగం పత్రాలకు రాజ్యాంగం గుర్తించిన ఏదో ఒక ప్రాంతీయ భాషలోనూ సమాధానాలు వ్రాసే అవకాశం ఏ అభ్యర్థికి ఇవ్వరాదు. ఈ చర్య వల్ల ప్రాంతీయ భాష, మరేభాషపైన అక్కసు వెళ్లని ఆరోగ్యకర లేకుండానే వృద్ధి చెందుతుంది అంటేకాక ఇంగ్లీషును నిర్లక్ష్యం చేసినట్లు కూడా కాదు. (5) సర్వీసులలో ఏ దశలోనూ ఏ ఉద్యోగానికైనా హిందీభాషా పరిజ్ఞానాన్ని నిర్బంధం చేయరాదు (6) హిందీ భాషేతర ప్రాంతాలలోని విద్యా సంస్థలలో హిందీ బోధనను నిర్బంధం చేయరాదు. వివిధ ప్రాంతీయ భాషలను నేర్చుకొనడానికి సదుపాయాలు కల్పించాలి. 7) ప్రాంతీయ భాషలో పరిపాలన సాగించేందుకు అన్ని దశలలోనూ ప్రాంతీయ భాషను బోధనాభాష చేసేందుకు ప్రతి రాష్ట్రానికీ స్వేచ్ఛ ఉండాలి.

—:o:—

సాంకేతిక గ్రంథాల తర్జుమా

ఏటా రు.50లక్షలు కేటాయించాలని పి. వి. జి. రాజు సూచన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నము, ఫిబ్రవరి 1 : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము కనీసము సంవత్సరమునకు 50 లక్షల రూపాయలు ఇంగ్లీషుభాషలో వున్న సాంకేతిక గ్రంథములను తెలుగులోకి భాషాంతరీకరణము చేయుటకు బడ్జెటులో కేటాయించాలనీ, ప్రస్తుతము కేటాయించిన ఒక లక్ష రూపాయలు ఏ విధముగాను సరిపోవని శ్రీ పి. వి. జి. రాజు యం. ఎల్. ఏ (మాజీ విద్యామంత్రి) నిన్న సాయంత్రము లక్కవరపుకోటలో అన్నారు. శ్రీ రాజుగారు, "రాజమందిర్" లక్కవరపుకోట హైస్కూలు భవనమునకు ప్రారంభోత్సవము చేశారు. ఈ భవనమును శ్రీ రాజుగారు లక్కవరపుకోట హైస్కూలుకు బహూకరించారు.

ఈ సందర్భములో జరిగిన సభకు రాజా సాగి సూర్యనారాయణరాజు యం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. బిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా సాగి సీతారామరాజుగారు ఈ సభకు హాజరైనారు.

లక్కవరపుకోట పంచాయతీ అధ్యక్షులు సంగం సంజీవరావుగారు, విజయనగరం రాజుగారికీ, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా సాగి సీతారామరాజు, శ్రీ రాజాసాగి సూర్యనారాయణ రాజుగార్లకు, సన్మానపత్రములు సమర్పించారు.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు ఉపన్యసిస్తూ, విద్యార్థులు హిందీ వ్యతిరేకోద్యమములో ఆస్తిపాస్తులను నష్టములు కలుగచేయుటను విచారకరమన్నారు. జిల్లాకు గోదావరి నీళ్లు తరలించుటకు ముఖ్యమన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు భాషాసమస్య విషయం ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ కలయికకు ఒక భాగ వుండటం అవసరమన్నారు. తెలుగుభాష విషయం ప్రస్తావిస్తూ, ఇప్పటికీ తెలుగుభాషలోవున్న గ్రంథములు చాలా తక్కువ అనీ, ఇంగ్లీషుభాషలో కొట్ల పుస్తకములు, ముఖ్యముగా సాంకేతిక విషయములను గురించి [illegible]

రైతు రక్షణ పక్షోత్సవం

జనసంఘ్ నిర్ణయం

వరంగల్, ఫిబ్రవరి 2: ఈ నెల 4వ తేదీ నుంచి 18 వరకు రైతు రక్షణ పక్షోత్సవాలు జరపాలని వరంగల్ జిల్లా జనసంఘ కార్యవర్గం నిశ్చయించింది.

ఈ కార్యవర్గ సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ జంగారెడ్డి అధ్యక్షత వహించారు. (స్వ.వి.)

క్రషింగ్ కర్మాగారం

జైలదిల్లాలో ప్రారంభం

జగదల్‌పూర్, ఫిబ్రవరి 2 : గంటకు 2500 టన్నుల ముడిఇనుమును చిటుకు కొట్టగల బ్రహ్మాండమైన హోల్‌క్రషింగ్ కర్మాగారాన్ని జైలదిల్లా ముడియునుము కర్మాగారంలో గతవారం ప్రారంభించారు. ఈ క్రషింగ్ కర్మాగారం ఆసియాలోకెల్లా పెద్దదని భావిస్తున్నారు.

హిందూ కాలేజీవిద్యార్థుల సమ్మె

బందరు, ఫిబ్రవరి 2 : నేడు కూడా హిందూకాలేజి విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్నారు.

హిందూ హైస్కూల్ మానేజరుగా పని చేస్తున్నది. నోబుల్ కాలేజీ పనిచేస్తున్నది. నోబుల్ హైస్కూల్, లేడీ యూనిక్ హయ్యర్ సెకండరీ స్కూల్ సమ్మె చేస్తున్నవి. యితర పాటశాలలు మామూలుగా పని చేస్తున్నాయి. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగలేదు. (సం. వి)

సకు—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము—తెలంగాణలోకి సాంకేతిక గ్రంథములు తర్జుమా చేయుటకు సంవత్సరమునకు ఒక లక్ష మాత్రమే వినియోగిస్తోందనీ కనీసము యాభైలక్షల రూపాయలు అయినా ఖర్చు చేయాలన్నారు. ఈ విషయమునకు ప్రభుత్వపరమే ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.

శ్రీ పి. యల్. శివరాం, వ్యవసాయాభివృద్ధిని సాధించి—అధికోత్పత్తికి జిల్లాలో జరిగే కార్యక్రమములో రైతులూ ప్రజా ముందంజ వేయాలన్నారు. ప్రతి చిన్న విషయమునకూ ప్రజలు ప్రభుత్వముమీద ఆధారపడకుండా వీలయినంత మట్టుకు స్వయంపోషితో, సామూహికంగా ప్రజలు చాలావరకు తమ కార్యములను నిర్వర్తించుకునే బాధ్యత అలవరచుకోవాలన్నారు. తక్కిన సాంకేతిక విషయములలో తక్కిన లోటుపాటులలో ప్రభుత్వము ఎంతయినా సాయపడుతుం దన్నారు.

ఇంతకుపూర్వము లక్కవరపుకోట పంచాయతి భవనమునకు శ్రీయుతులు శివరాంగారు ప్రారంభోత్సవము చేశారు. ఈ భవన నిర్మాణమునకు రూ. 8 వేలు అయింది.

రాష్ట్ర వార్తలు

గుంటూరు బడ్జెట్

పురపాలక సంఘం ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 1 : స్థానిక పురపాలక సంఘం జనవరి 27వ తేదీన శ్రీ సి.హెచ్. హనుమయ్య అధ్యక్షతన సమావేశమై 1967—68 సవరించిన బడ్జెట్, 1968—69 సంవత్సర బడ్జెట్‌ను ఆమోదించారు. ప్రతిపక్ష సభ్యులు బడ్జెట్‌కు నిరసనగా సమావేశంనుంచి నిష్క్రమించారు.

శ్రీ ఎం. ఎ. నలాం బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, గత 4 ఏండ్లలో చేపట్టిన కార్యక్రమాలను అభివృద్ధిని వివరించారు. ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు కనపర్తి నాగయ్య, కె. మల్లయ్యలింగం, కోట వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, అధికారపక్షం అవినీతి చర్యలను ఎండగడ్తున్నదని ఆరోపించారు.

శ్రీయుతులు ఎస్. ఎస్. ఎస్. శర్మ, చావలి సూర్యనారాయణ, కె. వెంకటేశ్వరరెడ్డి, ఎస్. అంకమ్మనాయుడు ప్రభృతులు ప్రసంగించారు. ప్రజారోగ్యం నానాటికీ క్షీణిస్తున్నందుకు పలువురు సభ్యులు విమర్శించారు.

శ్రీ హనుమయ్య సమాధానమిస్తూ, ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలను ఖండించారు.

1968—69 సంవత్సర బడ్జెట్‌లో రు.14,39,759 లు ప్రారంభనిల్వ చూపబడినది. ఆదాయం రు. 74,16,423 లు. వ్యయం రు. 79,86,280లు.

1968—69 సంవత్సర బడ్జెట్‌లో, లైటింగ్‌కు రు. 157600 లు ప్రాథమిక విద్యకు రు. 10,70,550 లు, మంచినీటి సప్లయి, మురుగు పారుదల ఖర్చులకు రు.8,28,650 లు కేటాయించారు. ట్రావెలర్స్ బంగళాకు రు. 130 వేలు, రహదార్లకు రు. 670 వేలు, ప్రజారోగ్యానికి రు.2,35,000లు, మార్కెట్ల అభివృద్ధి, దుకాణాల నిర్మాణానికి రు. 243 వేలు,మునిసిపల్ ఉద్యోగులకు గృహనిర్మాణానికి 3 లక్షల రూపాయలు కేటాయించారు.

మెప్మ పంచాయతీ సమితి బడ్జెట్

సాంఘిక సంక్షేమంక్రింద రు 170 వేలు మంజూరు

మెప్మ, ఫిబ్రవరి 1 : కృష్ణాజిల్లా, మెప్మ పంచాయితీసమితి 67—68 సవరణ బడ్జెటు 68—69 అంచనాల బడ్జెట్ ఇటీవల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. సమావేశమునకు సమితి అధ్యక్షులు శ్రీ లాలా వెంకటస్వామి అధ్యక్షత వహించారు. బి.డి.ఒ. శ్రీ కె.పి. గురువాచార్యులు బడ్జెట్ సంగ్రహ రూపాన్ని తెలియజేశారు. వ్యవసాయం రు. 65,600 లు. ప్రాథమిక విద్య రు.830644, రహదారులు రు. 83,420, పశుపోషణ రు. 14,600, మంచినీటి సరఫరా రు. 35,350, సాంఘిక సంక్షేమం రు. 1,70,945, స్త్రీ సంక్షేమం రు. 17,080 బడ్జెట్‌లో కేటాయించటం జరిగింది.

సాంఘిక సంక్షేమం క్రింద హెచ్చు నిధులు కేటాయింపబడినవి. ప్రాథమిక విద్యకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది.

తూర్పుగోదావరిజిల్లా పరిషత్ సంగీత నాటక పోటీలు

కాకినాడ, జనవరి 31: తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఆధ్వర్యాన 5 రోజులపాటు సంగీత, నాటకపోటీలు నిర్వహించ బడ్డాయి. ఈ పోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణ యిటువంటి పోటీలు ప్రజలలో కళాభిరుచి పెంపొందించగలవని విశదంచేసి యిందుకు బాగా దోహదం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

వక్తృత్వం, సంగీతం, పాటలు, నృత్య నాటికలు మొదలగు అంశాలలో పోటీలు జరిగాయి. జిల్లాలోని హైస్కూళ్ళకు యీ పోటీలు పర్తిస్తాయి. జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్, టి.బుల్లయ్య (రాజమహేంద్ర వరగురుకులం), పి. హెచ్. ఎన్. బి. శర్మ (ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్), శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి(జిల్లా విద్యాశాఖాధికారిణి) మొదలగు వారు ఒక్కొక్కరోజు ముఖ్య అతిథులుగా హాజరయినారు.

జిల్లా పరిషత్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తిరుపతి కాలేజీలకు విద్యార్థుల హాజరుపాట్లు

తిరుపతి, ఫిబ్రవరి 1 : వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాలలు, తిరుపతి దేవస్థానం కళాశాలలు నేడు తిరిగి తెరిచారు.అయితే విద్యార్థులు ఎవరూ కళాశాలలకు హాజరు కాలేదు. దేవస్థానం కళాశాల విద్యార్థులు ప్రార్థనకు మాత్రం హాజరై వెళ్లిపోయారు.

పద్మావతి స్త్రీలకళాశాలకు చెందిన 800 మంది విద్యార్థినులలోనూ 120 మంది స్థానిక విద్యార్థినులు మాత్రమే హాజరైనారు.

ఆంధ్ర శాసనసభ సమావేశమై ద్విభాషా సూత్రం అమలుచేయాలన్న సిఫారుచేసేవరకు మూడు విశ్వవిద్యాలయాల విద్యార్థులు విద్యా సంస్థలకు హాజరుకాబోరని విద్యార్థులు పేర్కొన్నారు. (స్వ.వి.)

అంబాజీపేటలో వీధిపైట్ల సమస్య

అంబాజీపేట, జనవరి 31 : రమారమి 12 వేలుకుపైబడిన జనాభాగలిగిన మొదటి తరగతి మేజర్ పంచాయతీ అంబాజీపేట అనాదిగా మాలపరం పంచాయతీ అనుపేరుతో వ్యవహరించబడుతూంది. 1965వ సంవత్సరంలో ఈ పట్టణానికి వీధులలో నీళ్ళాటు చేయుటకై సర్కార్లు రైట్సును ప్రభుత్వం వారు మంజూరు చేశారు.

అయితే డివిజనల్ ఇంజనీరువారి కార్యాలయంవారు ఇప్పటివరకు ఆ డీపులు అమర్చలేదు. ఇది ఏమని పంచాయతీవారు ఎన్నిసార్లు వారికి వ్రాసినా, రైట్సు స్టాకులేవు అని సమాధానం వస్తూంది. తీరా ఏదారింపగా పెర్కొన్నట్టి రైట్సు సప్లయిచేసి కంపెనీ ప్రభుత్వమువారు సొమ్ము బదులు ఉన్నదనుకంపెనీవారు రైట్సు సప్లయి చేయడం నిలుపుదల చేసినట్లు తెలిసింది. మూడు తాలూకాలు కేంద్రమైన అంబాజీపేటలో 2 వీధులకింద కూడా మెర్కురీ రైట్సును, కొంచెపర్చుటు చేయడం అర్థావశ్యకమని పట్టణ పౌరులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాల పరిస్థితి మెరుగుదల

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31:— 1967 నవంబరులో రాష్ట్రంలో ఉద్యోగావకాశాల పరిస్థితి, 1966 నవంబరు నెలతో పోల్చితే మెరుగుపడింది.

రెవిన్యూ శాఖలో ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ పెద్ద ఎత్తున జరిగింది. ఉద్యోగాలకు గిరాకీ పెరగడం, వాటిని భర్తీ చేయడం కూడా మెరుగుపడింది.

హైదరాబాద్ ప్రాంతంలో రిక్రూట్‌మెంట్ బాగా జరిగినందున అక్కడి పరిస్థితి సంతృప్తికరంగా ఉంది.

కర్నూల్ ప్రాంతంలో కూడా రెవిన్యూ శాఖలో హెచ్చు సంఖ్యలో రిక్రూట్‌మెంట్ జరిగింది. నిజామాబాద్ ప్రాంతంలో హెచ్చు సంఖ్యలో రిక్రూట్‌మెంట్ జరిగింది. విజయవాడ ప్రాంతంలో భాలీల భర్తీ విషయంలో కొంత తగ్గుదల కనిపించింది. కాని అంగబలం గిరాకీ పెరుగుతూనే ఉన్నది.

విశాఖపట్నం ప్రాంతంలో గత మాసంలో భాలీల భర్తీ తగ్గుదల కనిపించింది. అంగబలం గిరాకీ పెరుగుతూ ఉన్నది.

వరంగల్లు ప్రాంతంలో రెవిన్యూ శాఖలో అధిక సంఖ్యలో రిక్రూట్‌మెంటు జరిగినందున, అంగబలం గిరాకీ తగ్గుముఖంపట్టింది.

గత మాసంలో అంగ వైకల్యంగలవారుగురికి ఉద్యోగాలు లభించాయి. మాసాంతానికి ఇటువంటి వారి పేర్లు 433 రిజిస్టరై ఉన్నాయి.

రాష్ట్రంలోనిఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిల ద్వారా మొత్తం 2305 ఉద్యోగాలలో రిక్రూట్‌మెంట్ జరిగింది.

క్రిందటి మాసంలో 1975 ఉద్యోగాలకు రిక్రూట్ మెంట్ జరిగింది.

భారత్—రష్యా సాంస్కృతిక ప్రదర్శనం

బాలిగనగర్, జనవరి 31 : భారత్—సోవియెట్ సాంస్కృతిక ఉత్సవాల సందర్భంలో గతరాత్రి ఆంధ్ర సంస్కృతిని సోవియెట్ సంస్కృతిని ప్రతిబింబించే చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

రష్యన్ ప్రతినిధివర్గంతో వచ్చిన కళాకారులు అర్మీనియన్, తాష్కెంట్ ప్రాంతాలకు చెందిన జానపద గేయాలు పాడి ప్రేక్షకులను మెప్పించారు. తాష్కెంట్‌లో భారత్—పాకిస్తాన్ మైత్రికి జరిగిన కృషిపై ఒక రష్యన్ కవి వ్రాసిన చిన్న గేయాన్ని రష్యన్ భాషలో పాడినప్పుడు కరతాళధ్వనులతో ప్రేక్షకులు అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ రష్యన్ భాషా విభాగంలోని తెలుగు విద్యార్థులు రష్యన్ జానపదగేయాలు పాడినప్పుడు సభలోని రష్యన్ ప్రతినిధివర్గ సభ్యులు కరతాళధ్వనులతో తెలుగు విద్యార్థులను అభినందించారు.

తెలుగు సంస్కృతిని పూర్తిగా తెలియజేసే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు ప్రముఖ నర్తకుడు శ్రీ సంపత్‌కుమార్ బృందంవారు ఇచ్చారు. కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శించి రష్యన్ కళాకారుల అభినందనలు పొందారు. శ్రీ సంపత్‌కుమార్ ప్రదర్శించిన "విప్లవ శంఖం" అనే నృత్య—నాటిక మొత్తం కార్యక్రమంలో అగ్రస్థానం వహించింది. శ్రీ శ్రీ రచించిన ఈ రచనకు విజయనగరం కళాకారులు చేసిన రూపకల్పన ప్రేక్షకులను ముగ్ధులనుచేసింది. శ్రీ సంపత్ కుమార్ చేసిన "ఆంధ్ర జాలరి"కూడా ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించింది. కేవలం తబలాధ్వనులతో ప్రదర్శించే ఈ నృత్యాన్ని శ్రీ సంపత్‌కుమార్ చేయగా శ్రీ టి.వి. రామమూర్తి తబలాతో సహకరించారు. వివిధ రకాల ధ్వనులనూ ఒక్క తబలాపై పుష్టించిన శ్రీ రామమూర్తిని ప్రత్యేకంగా ప్రశంసించవలసి ఉంది. తరువాత వీరి బృందంలోనివారిచే "క్షీరసాగర మథనం"కూచిపూడి యక్షగానం ఫణితి కుమారి శారద "తివాణ", కుమారి అన్నపూర్ణ "మండూక శబ్దం", కుమారి శారద "మథురా నగరిలో", శ్రీమతి మహాలక్ష్మి "తరంగం" అదిలాబాద్ జిల్లాలోని గిరిజనులకు సంబంధించిన జానపద నృత్యం లంబాడి నృత్యం ప్రదర్శించి కార్యక్రమంలో కొంత వైవిధ్యాన్ని చూపారు.

కుమారి కనకదుర్గ (విజయవాడ) ఒకే ఒక నృత్య ప్రదర్శన "దశావతారం" కూచిపూడి సాంప్రదాయంలో ప్రదర్శించి ప్రశంసలు అందుకుంది. ఆమె నృత్యప్రదర్శన కాలంలో లైట్లు, మైకు అనేకసార్లు ఆగిపోవుటవలన కార్యక్రమాన్ని చాలిచుకోవలసి వచ్చింది.

ప్రముఖ మోనో యాక్టర్ డా. చంద్రశేఖరం రాష్ట్రపతి జూబిలీహాస్పిటల్, భారత చెప్పి ప్రసంగం ముగించారు.

3వ మంది గిరిజనుల అరెస్టు

శ్రీకాకుళంజిల్లా గ్రామంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 2: శ్రీకాకుళం జిల్లా కురూప గ్రామంలో విన్నజరిగిన సంతలో దుకాణాలను లూటీచేసిన నందర్భంగా 32 మంది కమ్యూనిస్టు అనుకూల గిరిజనులను అరెస్టు చేసినట్లు నేడిక్కడికి అధికార వర్తమానం చేరింది.

అనేక మంది అతివాద కమ్యూనిస్టు గిరిజనులు సంతలో ప్రవేశించి లూటీ చేశారని పోలీసు అధికారులు తెలియ జేశారు.

గత బుధవారం నాడు కూడా కొంత మంది గిరిజనులు దుకాణాలు లూటీ చేశారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

పంచాయతీ పాలన అవక తవకలు

మంత్రి రామస్వామి విమర్శ

ఏలూరు, జనవరి 31 : పంచాయతీ సమితులు, ముటాత్వంవల్ల పార్టీవ్యక్తులలో పాట్లాటలవల్ల సరిగా పనిచేయటం లేదని, పంచాయతీ సమితులకు యిచ్చిన అధికారాలను రాష్ట్రప్రభుత్వం వెనక్కి తీసుకోవుచున్నదని, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ రామస్వామి చెప్పారు.

పశ్చిమగోదావరిజిల్లా కానిపాడు గ్రామంలో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, మంత్రి పంచాయతీ సమితులవారు సిఫార్సుచేసే వృద్ధాప్యపు పింఛన్‌లు 90 శాతందాకా తప్పుడు వని ఆయన అన్నారు.

గ్రామస్థులు తమ వోటుహక్కును విజ్ఞతతో జ్ఞానంతో వాడుకోవాలని ఆయన హితవు చెప్పారు.

ఆయుర్వేద పరిశోధనాకేంద్రం

తిరుపతిలో నెలకొల్పాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

తిరుపతి, జనవరి 31 : ఆయుర్వేదం కేవలం ఒక వైద్యశాస్త్రమేకాదు, జీవితానికి సంబంధించిన—ముఖ్యంగా హిందూ పద్ధతి జీవితానికి సంబంధించిన శాస్త్రం— అని మాజీ బీహారు గవర్నరు శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్, గత మంగళవారం ఇక్కడ ఆంధ్ర ఆయుర్వేద వైద్యుల సంఘం, చిత్తూరుజిల్లా శాఖలు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

తిరుపతి ఒక ఆయుర్వేద కళాశాల, ఆస్పత్రి పెట్టేందుకు మాత్రమే తగినస్థలం కాదనీ, ఇక్కడ యీ పురాతన వైద్యవిధాన సర్వతోముఖాభివృద్ధికి ఒక పరిశోధనా కేంద్రం కూడా నెలకొల్పుటకు యిది యోగ్యమైన స్థలం అనీ, తుదకు ఇక్కడ ఒక ఆయుర్వేద విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా యిది యోగ్యమైనస్థలం అనీ, శ్రీ అయ్యంగార్ సూచించారు. ఈ పథకం నిర్వహణా బాధ్యత స్వీకరించవలసిందిగా ఆయన తిరుపతి దేవస్థానం వారిని అభ్యర్థించారు.

కృష్ణాజిల్లా అంతర్ పాఠశాలల ఆటలపోటీలు

ఆకునూరు సబ్‌డివిజన్

ఆకునూరు, జనవరి 31 : ఆకునూరు సబ్‌డివిజన్‌లో ఈ నెల 19నుంచి 23 వరకు జరిగిన కృష్ణాజిల్లా అంతర్‌పాఠశాలల ఆటల పోటీలలో ఈ క్రిందివారు ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందారు.

గేమ్సు సీనియర్స్—వాలీబాల్ : 1. జి.ఎం. బాలయోగి హెచ్.ఆర్.ఎస్. స్కూలు, విజయవాడ, 2. పరిషత్ హైస్కూలు, మేడూరు.

బాల్‌బాడ్మింటన్: 1.పరిషత్ హైస్కూలు పెనమకూరు, 2. పరిషత్ హయ్యర్ సెకెండరీ స్కూలు, పునాదిపాడు.

కో. కో : 1. పరిషత్ హైస్కూలు, గొడవర్రు, 2. పరిషత్ హయ్యర్ సెకెండరీ స్కూలు, పునాదిపాడు.

కబడీ : 1. పరిషత్ హైస్కూలు, ప్రొద్దుటూరు, 2. పరిషత్ హైస్కూలు, తాడువుగల్లు.

సాఫ్ట్‌బాల్ : 1. పరిషత్ హైస్కూలు, ఉయ్యూరు, 2. పరిషత్ హైస్కూలు, ముదునూరు.

ఇంటర్స్— కబడీ : 1. పరిషత్‌హైస్కూలు ప్రొద్దుటూరు, 2.పరిషత్‌హైయర్ సెకెండరీ స్కూలు, పునాదిపాడు.

బాల్‌బాడ్మింటన్ : 1. పరిషత్ హైస్కూలు, మానికొండ, 2. పరిషత్ హైస్కూలు, మేడూరు.

కో. కో : 1. పరిషత్ హైస్కూలు, మానికొండ, 2. పరిషత్ హైస్కూలు, గొడవర్రు

జూనియర్స్— కో. కో: 1. పరిషత్ హైస్కూలు, తొట్లవల్లూరు, 2. పరిషత్ హయ్యర్ సెకెండరీ స్కూలు, పునాదిపాడు

కబడీ : 1. పరిషత్ హైస్కూలు, ఉయ్యూరు, 2. పరిషత్ హయ్యర్ సెకెండరీ స్కూలు, పునాదిపాడు.

100 మీ. పరుగు— 1. డి. సాంబశివరావు (తాడంకి) 2. ఆర్. రమేష్‌బాబు (మేడూరు)

200 మీ. పరుగు : 1. డి. సాంబశివరావు (తాడంకి), 2. బి. వెంకటేశ్వరరావు (తాడంకి).

లాంగ్‌జంప్ : 1. పి.హెచ్. శేషగిరిరావు (కపిలేశ్వరపురం), 2. కె. భాస్కరరావు (పునాదిపాడు).

జావలిన్ విసరుట : 1. డి. సాంబశివరావు (తాడంకి), 2.ఎ. నాంచారయ్య(కపిలేశ్వరపురం)

ట్రిపుల్‌జంప్ : 1. బి. ప్రసాదరావు (ముదునూరు) 2. జె. ఎస్. రామారావు (తాడంకి)

పోల్‌వాల్ట్ : 1. జె.ఎస్. రామారావు (తాడంకి), 2. జె.కె. ప్రసాద్ (తాడం)కి.

ఎత్తు దూకుట : 1. జె.ఎస్. రామారావు (తాడంకి), 2. బి. ప్రసాదరావు (ముదునూరు).

డిస్కస్‌త్రో : 1. టి. సాంబశివరావు (ముదునూరు), 2. జి. దేవనత్యం (ముదునూరు).

షాట్‌పుట్ : 1. టి. సాంబశివరావు (ముదునూరు), 2. డి. సాంబశివరావు (తాడంకి).

400 మీ. పరుగు : 1. డి. సాంబశివరావు (తాడంకి), కె. శివరామకృష్ణ (విజయవాడ).

800 మీ. పరుగు : 1. కె. శివరామకృష్ణ (విజయవాడ), 2. కె. పాండురంగారావు (తాడంకి).

ఇంటర్స్ — బ్రాడ్‌జంప్ : 1. డి. రాఘవేంద్రరావు (కపిలేశ్వరపురం), 2. అజీమ్ ఖాన్ (మేడూరు).

100 మీ. పరుగు : 1. డి. రాఘవేంద్రరావు (కపిలేశ్వరపురం), 2. జి. జయపాల్ (తాడంకి).

ఎత్తు దూకుట : 1. ఎం. నాగేశ్వరరావు (విజయవాడ), 2. ఎ. నారాయణస్వామి (మేడూరు).

200 మీ. పరుగు : 1. బి. వెంకటేశ్వరరావు (విజయవాడ), 2. జి. జయపాల్ (తాడంకి).

400 మీ. పరుగు : 1. జి. జయపాల్ (తాడంకి), 2. పి. జక్రయ్య (విజయవాడ).

షాట్‌పుట్ : 1. ఎం. నాగేశ్వరరావు (విజయవాడ), 2. ఎ. రామమోహనరావు (తాడంకి).

జూనియర్స్— షాట్‌పుట్ : 1. కె. కృష్ణారావు (తాడంకి), 2. కె. బాలకృష్ణ (తాడంకి)

బ్రాడ్‌జంప్ : 1. పి.హెచ్. బాబూజీ (తాడంకి), 2. ఎస్. కుమారస్వామి(తాడంకి).

200 మీ. పరుగు : 1. పి.హెచ్.బాబూజీ (తాడంకి), 2. ఎ. సుబ్రహ్మణ్యం(విజయవాడ)

ఎత్తు దూకుట : 1. జి. వీరభద్రరావు (తాడంకి), 2. కె.వి. బాబూరావు (ఆకునూరు).

100 మీ. పరుగు: 1. పి.హెచ్. బాబూజీ (తాడంకి), 2. ఎ. సుబ్రహ్మణ్యం(విజయవాడ).

వరంగల్ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని సమగ్రం చేయాలి

— జిల్లా ప్రముఖుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

వరంగల్, ఫిబ్రవరి 2 : ఇక్కడి పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని అభివృద్ధిపరచి, వచ్చే విద్యాసంవత్సరంనుంచి దీనిని సమగ్రకేంద్రంగా చేయాలని రాష్ట్రప్రభుత్వానికి, విశ్వవిద్యాలయ అధికారులకు వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు, పట్టణ పురపాలకసంఘ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని వరంగల్ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడిస్తూ ఇలా అన్నారు : "ఇక్కడ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని నెలకొల్పారు కాని అది సమగ్రమైనదికాదు. ప్రస్తుతం నాలుగు సబ్జక్టులు మాత్రమే బోధిస్తున్నారు. ఈ కేంద్రం కోసం 1200 ఎకరాలను ఎన్నిక చేశారు. ఈ భూమిసేకరణకు చర్యలను తీసుకుంటున్నారు. ఈ కేంద్రాన్ని నెలకొల్పడంలో ఉద్దేశం దీనిని క్రమంగా కాకతీయ విశ్వవిద్యాలయంగా మార్చడానికే. విశ్వ విద్యాలయ స్థాపనకై ఇక్కడిప్రజలుఎంతకాలంగానో కోరుతున్నారు."

ఈ విజ్ఞప్తిపై శ్రీయుతులు పి. ఉమారెడ్డ

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ ఆఫిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన ది 3—2—68 వాడు ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 202పౌర పౌనులు (నంచి, ఖర్చులు, పన్నులు మినహా ధరలు రూ.లు, పైసలలో.

1. ధాన్యం:— నంబర్లు జి. ఇ. బి.—24 కిడి ఎస్.కె.కె మొత్తపన్నాలు
55.00 55.00 55.00 55.00 55.00
మొలగొలుకులు అక్కుళ్లు 46.00 నన్నాలు

2. బియ్యం:—నంబరు జి. ఇ. బి—24 కిడి ఎస్.కె.కె. మొత్తపన్నాలు
86.42 86.42 86.42 86.42 86.42
మొలగొలుకులు అక్కుళ్లు 72.69 నన్నాలు

3. నూనెలు:— 1వ రకం 2వ రకం 3వ రకం
విజయవాడ — — —
అమలాపురం — — —
కలకత్తాలో ఆస్సాం బాటం 105.83

4. పేరుశనగ—కాయలు పప్పు నూనె
విజయవాడ 91.30 131.25 278.50
వంద్యాల 112.50 142.00 277.50
ఆదోని — — —
కడప 100.00 137.50 —
చిత్తూరు 95.00 135.00 294.00
అనంతపురం 105.00 141.66 285.00
విజయనగరం — — —
అమలాపురం — — —
మచిలీపట్నం — — 295.00
తెనాలి 96.80 — 290.00
నరసరావుపేట — — —

5. అవరాలు: కందులు మినుములు పెసలు శనగలు
విజయవాడ 130.00 130.00 120.00 150.00
గుంటూరు — — — —
రాజమండ్రి 120.00 130.00 135.00 —
విజయనగరం — — — —
పార్వతీపురం 110.00 135.00 120.00 —
అమలాపురం — — — —
ఒంగోలు 136.00 142.00 139.00 —

6. జీడిపప్పు అమెరికన్ ఇండియన్ బద్దలు ముక్కలు
మోరి — — — —
నేటిధరలు 1018.18 909.09 763.63 581.81

7. బెల్లం: 1వ రకం 2వ రకం 3వ రకం
అవనిగడ్డ 161.90 143.00 129.50
హిందూపురం 175.00 160.00 130.00
చిత్తూరు 154.00 125.00 116.00
తాడేపల్లిగూడెం 150.00 130.00 120.00
తుని — — —

8. పసుపు:— కొమ్ములు దుంపలు
దుగ్గిరాల — —
కడప — —

9. తిప్పదీగ: లావురకం నన్నరకం
విజయవాడ 25.00 35.00
ఏలూరు — —
రాజమండ్రి 32.50 —

10. నువ్వులు:— ఎర్రని నల్లని
తుని — —

11. చింతపండు:—హిందూపురం చిత్తూరు తుని
1వ రకం 2వ రకం
215.00 150.00 200.00

12. పొగాకు:(ఉత్తరాదివాటురకం 200.00

13. నిమ్మకాయలు:(1000కి పెద్దవి చిన్నవి
విజయవాడ 40.00 30.00
తెనాలి 22.00 17.00
ఏలూరు — —
నెల్లూరు — —
రాజమండ్రి — —

14. ఉల్లిపాయలు:— బళ్లారి నాటు తిరుపూరు చిల్లిపాయ
తాడేపల్లిగూడెం — — 17.50 15.00
హిందూపురం 25.00 20.00 —
కడప 17.86 — —

15. బొన్నలు:—తెల్లవి పచ్చవి
అనంతపురం 54.00 52.00
నరసరావుపేట — —

16. వెయ్యి:— గుంటూరు — ఒంగోలు 820.00

17. మిర్చి:— జి. 2 1వరకం జి.2 2వ రకం లావురకం చిన్నవి 1వరకం2వరకం
గుంటూరు — — — —
కడప — — 170.00
తుని — — — —

18. కొబ్బరికాయలు:(1000కి) క్రొత్తవి పాతవి
విజయవాడ 380.00 500.00
రాజమండ్రి 445.00 530.00
పాలకొల్లు —

19. పత్తి:—ముంగారి పారం లక్ష్మి కొక నాడన్ ఎ. 216 ఎస్.

కృతజ్ఞతలు

రిపబ్లిక్ దినోత్సవ శుభ సమయాన,
నన్ను "పద్మశ్రీ"గా రూపొందించిన
అఖిలభారత అధ్యక్షులకు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధినేతలకు,
నన్ను పెంచి పెద్దచేసిన నా తల్లికి,
నన్ను తీర్చిదిద్దిన నా సినిమా తల్లికి,
యీ ఆనంద సమయంలో శుభాకాంక్షలందించిన
నిర్మాతలకు, సాంకేతిక నిపుణులకు,
సాటి కళాకారులకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు,
ఇరవైనాల్గుసంవత్సరములుగా నన్ను ప్రోత్సహిస్తూ
యీనాడు ఆశీర్వదిస్తున్న అశేష ప్రజానీకానికి,
పాత్రికేయులకు,
నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి.

-అక్కినేని నాగేశ్వరరావు

NVKRS

కొరియా యుద్ధ విరమణ సంఘం రహస్య సమావేశం

సియోల్, ఫిబ్రవరి 3 : కొరియా యుద్ధ విరమణ సంఘం నిన్న పన్‌మున్‌జమ్‌లోని ఒక గ్రామంలో రహస్య సమావేశం జరిపినట్లు, అధ్యక్షభవనం ప్రతినిధి నేడు పేర్కొన్నారు.

సమితి సైనికబలంలోని సీనియర్ అమెరికన్ అధికారి రియర్ అడ్మిరల్ జాన్ స్మిత్ ఉదయం 11 గంటలనుండి నాలుగు గంటల సాటు ఉత్తరకొరియా సైనికాధికారి మేజర్ జనరల్ చాంగ్‌కాక్‌పాల్‌తో ముఖాముఖి చర్చలు జరిపినట్లు హికాక్‌ఇల్బో అనే దినపత్రిక పేర్కొన్నది.

ఈ సమావేశంలో ఎటువంటి ఒప్పందం కుదరలేదనీ, తిరిగి రెండు మూడు రోజుల్లో కలుసుకొనటానికి అంగీకారం కుదిరిందని ఆ పత్రిక వ్రాసింది.

ఈ సమావేశాన్ని గురించి వ్యాఖ్యానించటానికి సమితి సైనిక కార్యాలయం నిరాకరించింది.

సమావేశం జరిగిన అనంతరం కొన్ని గంటలకు నిస్సైనికమండలంలో పశ్చిమప్రాంతంలో నాలుగుసార్లు అమెరికా, కమ్యూనిస్టుదళాల మధ్య కాల్పులు సాగినట్లు అమెరికన్ సైనిక కార్యాలయం పేర్కొన్నది.

బ్రెజిల్‌తో తొలి వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:

భారత్—బ్రెజిల్ దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికై నేడు తొలి ఒప్పందంపై రెండు దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

రెండు దేశాలు ఒకదానికొకటి వాణిజ్యం టారిఫ్‌లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ ఒప్పందంలో పేర్కొన్నారు. ఈ ఒప్పందం మూడు సంవత్సరాలు అమలులో ఉంటుంది.

ఒప్పందంపై భారతదేశం తరపున వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్, బ్రెజిల్ తరపున విదేశాంగ వ్యవహారాలమంత్రి జోస్‌డిమగల్ హాస్ సంతకాలు చేశారు.

రియోడిజనేరియాలో ఒప్పంద పత్రాలు మార్పిడి చేసుకున్న తరువాత ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది.

ప్రస్తుతం భారత్—బ్రెజిల్‌దేశాల మధ్య వాణిజ్యం అతి తక్కువగా ఉన్నది. ప్రతి సంవత్సరం భారతదేశం ఒక కోటి రూపాయల సరుకులను ఎగుమతిచేస్తుంది. బ్రెజిల్‌నుండి 3 కోట్ల రూపాయల దిగుమతి చేసుకుంటున్నది.

సంతకాలు జరుగకముందు ఇరుదేశాల మంత్రులు వాణిజ్య విస్తృతం గురించి చర్చలు జరిపారు. భారత్ బ్రెజిల్ సమిష్టి సంస్థల ఏర్పాటుకై పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఇరుదేశాల మంత్రులు అంగీకరించారు.

సంతకాల ఉత్సవంలో శ్రీ దినేష్‌సింగ్ ప్రసంగిస్తూ రెండు దేశాల ఆర్థిక వ్యవస్థ ఒకే రకంగా ఉన్నప్పటికీ పరస్పర సహకారానికిఎక్కువఅవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

వేల్స్ క్రికెట్

భారత్ విజయం

న్యూకాజిల్, ఫిబ్రవరి 3 : ఇక్కడ భారత్, వార్విక్‌షిర్ న్యూసౌత్‌వేల్స్ జట్లమధ్య జరుగుతున్న రెండురోజుల క్రికెట్ పోటీలో నేడు చివరి రోజున భారత్‌జట్టు వేల్స్‌జట్టుపై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది.

తుదిస్కోరు : వార్విక్‌షిర్ న్యూసౌత్‌వేల్స్ మొదటి ఇన్నింగ్స్ 225, రెండవ ఇన్నింగ్స్ 7కి 186 డిక్లేర్.

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్ 7కి 182 పరుగులకు డిక్లేర్, రెండవ ఇన్నింగ్స్ 8కి 231.

టీ నిరామసమయానికి వేల్స్‌జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 104 నిమిషాలలో 186 పరుగులు చేసింది. ఎం. హెన్ 30 నిమిషాలలో 52 పరుగులు చేశాడు. కెప్టెన్ బార్లీబాకెర్, తే ల్‌లు కలసి 20 నిమిషాలలో 50 పరుగులు చేశారు. 186 పరుగులుచేసి వేల్స్‌జట్టు డిక్లేర్ చేసింది. అప్పటికి భారత్‌జట్టు గెలవాలంటే 110 నిమిషాలలో 230 పరుగులు చేయాలి.

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 3

వెండి కిలోగ్రాం	రు. 536—00
వెండి విల్లిరధర 10 గ్రాములు	రు. 5—40
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 515 00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.[illegible]

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 158 5

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడి	రు. 288—00

వేరుశనగ రాయలు

80 కిలోగ్రాములు	116.00

కొబ్బరినూనె

	రు. 106—00
	రు. 105—[illegible]0
	రు. 105—50

సమితి వాణిజ్యమహాసభలో ప్రాక్పశ్చిమదేశాల పోటాపోటీ

వర్ధమాన దేశాలపై ప్రాబల్యానికి అమెరికా, రష్యాల విశేషప్రచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : ఇక్కడ జరుగుతున్న ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభకు సంబంధించిన వివిధ వేదికలలో అమెరికా ఆధ్వర్యాన పశ్చిమ రాజ్యాలు, సోవియెట్ యూనియన్ ఆధ్వర్యాన సోషలిస్టు రాజ్యాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగానుకూడా ఒకదానితో ఒకటి తలపడుతున్న సూచనలు ఇక్కడ గట్టిగా కానవస్తున్నవి.

ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి ద్వితీయ మహాసభను వట్టి చర్చా వేదికగా మాత్రమే రూపొందించాలని పశ్చిమరాజ్యాలు ప్రయత్నిస్తున్నవనీ, మహాసభ సిఫార్సులు అమలుజరపాలని నిష్పాక్షాభిప్రాయం వాటికి లేదని మాస్కో విమర్శించగా, చక్కెరవంటి ప్రాథమిక ఉత్పత్తుల స్వేచ్ఛావాణిజ్యం తగ్గింపచేయడానికై, వీటిని కమ్యూనిస్టు దేశాలు అధికంగా దిగుమతి చేసుకొంటున్నవని అమెరికా ఆరోపించింది.

అభివృద్ధి సభలోని దేశాలకుగాను ఢిల్లీ సభలో ప్రకటించడం సంభవమయ్యే కొన్ని మినహాయింపులను గురించి సూచనల ద్వారా ప్రజలను మోసపుచ్చాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని మాస్కో పేర్కొంటున్నది.

వర్ధమానదేశాలలో నెలకొని ఉన్న శోచనీయమైన ఆర్థిక పరిస్థితులకు బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టివేయడానికిగాను ఉభయ వర్గాలు ఈ మహాసభకు పోజరైన ప్రతినిధులు తమతమ వైఖరులను బలపరచేటట్లు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నవి.

సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభలో జరిగే చర్చలపట్ల అమెరికా అంతగా సంతృప్తి కోపడం లేదన్న సూచనను అమెరికా ప్రతినిధి వర్గం తీవ్రంగా ఖండిస్తున్నది.

మొన్న అమెరికన్ కాంగ్రెసులో అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రకటన వెనుక వాస్తవ లక్ష్యం ఏదియున్నప్పటికీ, ఈ మహాసభ కాలంలో వర్ధమాన దేశాలకు కొన్ని మినహాయింపు సౌకర్యాలు కలిగిస్తూ అమెరికా ఆశ్చర్యకరమైన ఒక ప్రకటన చేయగలదని ఇక్కడ భావించబడుతున్నది.

ఈ ప్రకటనవల్ల వర్ధమాన దేశాలకు స్వల్ప ప్రయోజనం మాత్రమే లభించినా, వర్ధమాన దేశాలను తనవైపు లిప్తుకోడానికి, సోవియెట్ యూనియన్‌కంటే ఎక్కువ ప్రచార అవకాశాలను పొందడానికి అమెరికాకు వీలు కలుగుతుంది.

సమితి, ద్వితీయ వాణిజ్య, అభివృద్ధి మహాసభ సత్రంలో సూచించిన లక్ష్యం ఆయనకు సంతోషం కలిగించిందని అమెరికా ప్రతినిధి వర్గం పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ పంపిన సందేశం, ఇందిరా మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్వాగతోపన్యాసంపట్లకూడా వీరు హర్షం తెలిపారు.

మహాసభ అజెండాలో సూచించిన పెక్కు ప్రాధాన్యపు అంశాలు ఆర్థిక ప్రగతి లక్ష్యానికి దోహదంచేసేటట్లు చూడడంలో అమెరికా సహకరించగలదని ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ రోస్టోవే అన్నారు. సరళమైన షరతులపై అధికంగా ఋణాలు మంజూరు చేయడం అమెరికా ఆర్థిక సహాయం విధానమని ఆ ప్రతినిధివర్గం సూచించింది.

స్వయం సహాయం ద్వారాను, ప్రయివేటు, ప్రభుత్వరంగాలలో నిదేశాలపెట్టుబడులనులంగీకరించడంద్వారా మాత్రమే వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధి సాధ్యమని మహాసభలో పాల్గొంటున్న ప్రతినిధులకు నచ్చజెప్పాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. (యు.ఎస్.ఐ.)

ప్రపంచమంతటా ఎలసతత్వం నుంచి కొత్తగా విముక్తిచెందిన దేశాలు తమ జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకొనడంలోను, "సామ్రాజ్యవాదుల దాడినుంచి" తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించుకొనడంలోను "విస్తృతమైన మైత్రీపూర్వకమైన సహాయాన్ని" అందజేయగలమని సోవియెట్ ప్రధాని కోసిగిన్ హామీయిచ్చారు.

ఆయన సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభకు ఒక సందేశం పంపుతూ, అంతర్జాతీయ ఆర్థిక సహకారాన్ని విస్తృతంచేయడానికి తమ దేశం కృషిచేస్తుందనీ, 1964 జెనీవాసభలో రూపొందించిన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు, విధాన సూత్రాలను గట్టిగా అమలు జరుపుతుందని అన్నారు. అన్ని దేశాలు సక్రమంగా, సమాన ప్రాతిపదికపై ఆర్థిక సంబంధాలను నెలకొల్పుకొనడంలో ఫలప్రదమైన సహకారం అందజేసుకొనడంపై ఈ మహాసభ విజయం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

అంతర్వేది ఆలయం

రాజోలు, ఫిబ్రవరి 1 : అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానమునకు నీడుగురు ధర్మకర్తలను దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ ఆకెళ్ల సత్యనారాయణమూర్తి నియమించారు. శ్రీయులు రుద్రరాజు భీమరాజు, గోపరాజు సుందరరాజు, ముప్పర్తి వీరస్వామి, దెల్లంకొండ బాబూరావు అనే శ్రీయులు గతంలో పనిచేయుచున్నవారు. నూతనముగా శ్రీయులు కరుపూరి సత్యనారాయణరాజు, నడుమిలి స్వామి, చొప్పదండి శ్రీరాములు నియమించబడిరి. ఎలక్ట్రోరల్ ధర్మకర్తగా మొగుల్తూరు రాజా శ్రీ కలిదిండి కుమార రామచంద్రరాజా పాల్గొని ఉండియున్నారు. (స్వ. వి)

భాషా సమస్యపై రాజీ పథకం

ఉత్తర, దక్షిణాదివారి మధ్య సమష్టి చర్చల ద్వారా సాధ్యమని ప్రధాని స్పష్టీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 3 : భాషాసమస్యపై చర్చకు దిగడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు నిరాకరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి అండమాన్‌కు బయలుదేరడానికి ముందు, పత్రికా విలేకరులు ఆమెను కలుసుకొని, భాషాసమస్యపై మద్రాసు శాసనసభ ఆమోదించిన తీర్మానంపై ఏమైనా వెబుతారా ? అని ప్రశ్నించగా, శ్రీమతి ఇందిరా గాంధి ఇలా అన్నారు : "ఇక్కడ దీనిని గురించి చర్చించడానికి ఇది సమయమని నేను అనుకోవడంలేదు. నేను బెంగుళూరులో చెప్పినట్లు, మనమంతా, ముఖ్యమంత్రులు, శ్రీ కామరాజు, ఉత్తర, దక్షిణాది ప్రజలంతా కలసి కూర్చుని, దేశసమైక్యతను పరిరక్షించేది, యువకులందరికీ ఉద్యోగావకాశాలు లభించి, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొనేటట్టు చేసే ఒక పరిష్కారాన్ని కనుగొనాలి."

భాషాసమస్యపై చర్చించడానికి ముఖ్యమంత్రుల సమావేశం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, ఎప్పుడు కోరితే అప్పుడని బదులు చెప్పారు.

మీరు ఈ విషయంలో చొరవ తీసుకుంటారా? అని ప్రశ్నించగా, వారు కోరిన పక్షంలో అలాగే చేస్తానని సమాధానమిచ్చారు.

అధికారభాషా సవరణ చట్టంతోపాటు పార్లమెంటు ఆమోదించిన తీర్మానాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా వ్యతిరేకిస్తున్నారన్న అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తేవడం జరిగింది. ఇబ్బందులేమైతే వున్నవో, వాటిని గురించి చర్చించవచ్చునని పార్లమెంటు ఉభయసభలలో కూడా తన ప్రసంగంలో దేశీయాంగమంత్రి స్పష్టం చేశారని ప్రధాని అన్నారు

ఒప్పందానికి వచ్చేదృష్ట్యితో భాషాసమస్యపై దక్షిణాదిరాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధనకు తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో మీరు ఏమైనా చర్చించారా ? అని ప్రశ్నించగా, లేదని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

మళ్లీ మద్రాసు ఎప్పుడు వద్దామనుకొంటున్నారు అని అడగ్గా, "ముఖ్యమంత్రి కోరినపుడు" అని ప్రక్కనే కూర్చున్న శ్రీ అన్నాదురైవేపు చూస్తూ బదులు చెప్పారు.

ప్రధానమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతున్నప్పుడు మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు కూడా వున్నారు.

ప్రధానమంత్రి వెళ్లిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాను ప్రధానమంత్రితో మాట్లాడినపుడు, తనను కలుసుకొనడానికి ఎప్పుడు వీలుపడుతుందని ఆమె అడిగారని, అండమాన్ దీవులనుంచి వచ్చినతర్వాత తాను ఆమెతో సంప్రతించి, తేదీ నిర్ణయించగలనని బదులు చెప్పానని అన్నారు. ఈ సమావేశం ఇష్టాగోష్ఠిగా జరిగేదేనని, ముఖ్యమంత్రుల సభతో దీనికి ఎలాంటి సంబంధం వుండదని ఆయన అన్నారు.

10 మాసాల వ్యవధిలో రెండుసార్లు కవలలు జననం

వాషింగ్టన్, ఫిబ్రవరి 2 : 19 సంవత్సరాల వయస్సుకల ఒకవనిత పది మాసాల వ్యవధిలో రెండుసార్లు కవల పిల్లలను కన్నది. శ్రీమతి వర్జీనియాస్కూరోర్ అనే ఈ స్త్రీ పది మాసాలక్రితం ఇద్దరు బాలురను కన్నది. మళ్లీ జనవరి 24వ తేదీన ఇద్దరు ఆడపిల్లలను కన్నది. ఇదేమీ అసాధ్యమని తాను అనుకోవడం లేదని, అయితే మరికొన్ని సంవత్సరాలపాటు పిల్లలు పుట్టకుండా తాము ఏర్పాట్లు చేసుకొనగలమని ఆమె తెలిపింది. 20 సంవత్సరాల వయస్సుకల టామ్ ఆమె భర్త.

దావాంగ్‌పై దాడి

(1వ పేజీ తరువాయి)

దాడులను విరమించే సూచనలేవీ కానరాలేదు.

స్థానిక కాలమానం ప్రకారం నేటి ఉదయం 1—30 గంటలకు సైగాన్‌లో తీవ్ర పోరాటం సాగుతున్నదని, అమెరికన్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. చోలాన్ స్థావరం వద్ద వియత్‌కాంగ్ విమాన విధ్వంసక ఆయుధాలను స్వాధీనం చేసుకొనడం జరిగింది. సైగాన్‌కు ఉత్తరంగా ఒక మైలు దూరం ప్రాంతంలో ఒక విమానాన్ని వియత్‌కాంగ్‌లు కూల్చివేశారు.

సైగాన్‌లో ఇంతవరకు 88 మంది పౌరులు మరణించారని, వెయ్యిమంది గాయపడ్డారని ఆ ప్రతినిధి అన్నారు. చోలాన్ ప్రాంతం రక్తపాతంతో నిండి ఉన్నది. తుపాకుల మోతలు అవిరామంగా వినవస్తున్నవి. భయభ్రాంతులైన పౌరులు తమ ఇండ్లనుంచి కదలకుండా లోపలే తలదాచుకొంటున్నారు.

సైగాన్‌లో ఉద్రిక్త పరిస్థితి

వియత్కాంగ్‌ల వెన్నెముక విరిగిపోయిందని అధ్యక్షుడు థియూ, అమెరికా జనరల్ విలియం వెస్ట్‌మోర్‌లాండ్ ప్రకటనలు చేసినప్పటికీ సైగాన్‌లో పరిస్థితి గత రెండు రోజులకన్నా నేడు ఎక్కువ ఉద్రేకంగా ఉంది.

పట్టణంలోని వీధులలో భీకర పోరాటం నిలిచిపోయింది. కాని పరిసరాలలో పోరాటం జరుగుతోంది.

పగటివేళలో మొదటిసారిగా నేటి ఉదయం ప్రజలు ఇళ్లలోనుంచి వీధులలోనికి వచ్చారు. కానీ వారు తమ వాకిళ్లు దాటి కొన్ని గజాలు మించిపోలేదు.

అమెరికా సైనికులతో కూడిన లారీలు వీధులలో తిరుగుతూనే ఉన్నాయి. అనుమానం ఉన్న భవనాలపై తుపాకులను గురిపెట్టి ఈ శకటాలలో వెడుతున్నారు.

గెరిల్లాలను వెదికేందుకు సైనికులు తుపాకులతో వచ్చే సమయంలో ప్రజలు తమ తమ ఇళ్లలోనికి పోతున్నారు. పట్టణంలోని వియత్కాంగ్‌లపై బాంబులు వేయడానికి అమెరికా విమానాలు చాలా క్రిందికి వస్తున్నాయి.

వందలాదిమంది వియత్నాం ప్రజలు చుట్టూ నిలబడి, ఆశ్చర్యంతో చూస్తున్నారు. ఏమి పట్టణం ఏమవుతుందో వారు వూహించలేకుండా ఉన్నారు.

సలుసట్టణాలలో తీవ్రపోరాటం

నేడు అయిదవ రోజున దక్షిణ వియత్నాంలోని అనేక కీలక పట్టణాలలో తీవ్రపోరాటం జరుగుతోంది. ఈ పట్టణాలలో 12,701 మంది వియత్కాంగ్‌లను చంపినట్లు అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలు పేర్కొన్నాయి.

ఉత్తరాదిన హ్యూపట్టణంలో భీకర పోరాటం జరుగుతోంది. ఇక్కడి విమానాశ్రయాన్ని వియత్కాంగ్‌లు వశపరచుకున్నట్లు తెలుస్తున్నది.

ఇక్కడ జరిగిన పోరాటంలో మిత్రరాజ్యాల వారు విమానధ్వంసక తుపాకులనుకూడా ఉపయోగించారు. ఈ పట్టణంలో గత రాత్రి బ్లాక్ అవుట్ ప్రకటించారు. ఇక్కడ వియత్కాంగ్‌లకు దక్షిణ వియత్నాం ప్రభుత్వ వ్యతిరేక విద్యార్థుల మద్దతు ఉంది. పట్టణంలో చాలా భాగం వియత్కాంగ్‌ల అధీనంలోనే ఉంది.

మాక్‌నమారా ప్రకటన

దక్షిణ వియత్నాంలోని వియత్కాంగ్‌ల దాడులు వారి తుది చర్యయేమో చెప్పలేమని అమెరికా రక్షణమంత్రి మక్‌నమారా నిన్న వాషింగ్టన్‌లో అన్నారు.

పట్టణప్రాంతాలపై 44 పట్టణాల రోడు, స్థావరాలపై దాడులప్పటికీ, వియత్కాంగ్‌లు సాధించినది ఇంతవరకూ నీరీక్షణే, ఖచ్చితమైన ఫలితాలు భవిష్యత్తులో అమలుజరగాలి అన్నారు.

స్వతంత్రపార్టీలో విలీనానికి జనసంఘ విముఖత : మసానీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : స్వతంత్రపార్టీతో జనసంఘం విలీనానికి జనసంఘం నాయకత్వం మొత్తంమీద సుముఖంగా లేదని, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం.ఆర్. మసానీ నేడిచ్చట పేర్కొన్నారు.

రెండుపార్టీల ఆర్థిక, విదేశాంగ విధానాలు ఒకేవిధంగా వున్నందున యీ రెండు పార్టీలు ఎప్పుడో ఒకప్పుడు విలీనం కాకతప్పదని, జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ మదోక్ యిటీవల గౌహతిలో చేసిన ప్రకటనపై శ్రీ మసానీ వ్యాఖ్యానిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

జనసంఘంతో ఇతోధికంగా సహకారానికి స్వతంత్రపార్టీ అనేక సంవత్సరాలుగా ఎంతో కృషిచేస్తున్నది. 1967 మార్చిలో ఒక సమిష్టి సమావేశానికి రావలసిందిగా శ్రీ దండేకర్, స్వర్గీయ చరణజిత్‌రాయ్‌లు జనసంఘంను, డి. ఎం. కె. పార్టీని కోరారు. అయితే దురదృష్టవశాత్తూ, ఆ రెండుపార్టీలూ యీ ఆహ్వానాన్ని అంగీకరించలేదు అని శ్రీ మసానీ అన్నారు.

ఈ విషయమై తమ పార్టీ నాయకులకు శ్రీ మదోక్ నచ్చ చెప్పలేకపోతున్నారు. పార్లమెంటులో స్వతంత్రపార్టీ, జనసంఘం, డి. ఎం. కె. పార్టీల సమిష్టి వర్గం ఏర్పాటుకై స్వతంత్రపార్టీ చేసిన కృషి ఫలించి వుంటే ఇప్పటి వర్గానికి 100 మందికిపైగా సభ్యులుండేవారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు యిది మంచి అవకాశం అయ్యేదని శ్రీ మసానీ పేర్కొన్నారు.

మీరట్ అల్లరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : ఇటీవల మీరట్‌లో జరిగిన అల్లరులలో జనసంఘం పాత్ర కలదని కొందరు చేసిన ఆరోపణ నిరాధారమని జనసంఘ నాయకుడు శ్రీ బలరాజ మదోక్ (ఎం.పి.) నేడు తిరస్కరించారు.

WANTED

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఫీల్డ్‌మ్యాన్ II గ్రేడుగను పనిచేసే నెల 1కి రు. 130/- (కరువుభత్యము చేరి) నుండి 180 సంపాదించు అర్హతను పొందుటకు IV ఫారం ప్యాస్ లేక ఇంతకుపై బడి విద్యార్హత కలిగిన విద్యార్థులకు నుండి స్వల్ప వ్యవధి అగ్రికల్చర్ కోర్సునకు శిక్షణనిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే నిర్వహింపబడు పరీక్షలలో ఉత్తీర్ణులగుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము గ్యారంటీ. హాస్టలు వసతులు కలవు. ఇక కొద్ది సీట్లు మాత్రమే ఉన్నవి. ఇదివరలో అప్లికేషనులు తెప్పించుకున్నవారు మరియు తెప్పించుకోబోవువారు వెంటనే నేరుగా వచ్చి చేరవచ్చును. ప్రాస్పెక్టస్‌ను మరియు అప్లికేషన్ ఫారాలకుగాను రు. 1—50 M O చేయవలెను.

G. Nagabhushanam, B. E.
Principal, S. C. Engineering College, Bellary. Phone No. 507.
Registered by the Government.

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణమహోత్సవం

కళ్యాణము ఫిబ్రవరి 9 శుక్రవారం, రథోత్సవము 10వ తేదీ శనివారం జరుగును. ఆదివారం ఆదివారం, పౌర్ణమి బుధవారం సముద్ర స్నానములకు పవిత్ర దినములు. భక్తులు ఈ అవకాశము వినియోగించుకొని తరించ ప్రార్థన.

ఇట్లు, భవదాగమనాభిలాషులు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మరియు
దేవస్థానం ట్రస్టీ బోర్డు.

అద్భుత వ్యాధి నివారణ

శ్రీ కలగర సుబ్బారావుగారు (గుంటూరు జిల్లా)

మునిపల్లె ఆశ్రమమున వారు నా కేరుగదెల్పునూ చూపిన అద్భుతములు చూచితిని. నేనునూ అనుభవించితిని. నాఆత్మ దేహములకు లాభము గల్గినది. వారిద్వారా ఏసుప్రభువు స్వస్థపరచుచున్నారని నమ్ముచున్నాని.

10, వి. కె. అయ్యరు రోడ్
మద్రాసు—28.

డాక్టర్ సి యస్. సుందరం
రైల్వే మెడికల్ ఆఫీసరు (రి)

ప్రకటన

ది సోమసుందరం మిల్స్ ప్రయివేటు లిమిటెడ్
కోయంబత్తూరు.
మా సెల్లింగ్ ఏజంట్లుగా

మెసర్స్. జె. వి. ఎల్. టెక్స్‌టయిల్స్ ఏజన్సీస్, సికిందరాబాదు వారిని తెలంగాణా, రాయలసీమ, మరియు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు.

మెసర్స్. నూనె విశ్వనాథం, చీరాల వారిని, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు నియమించడమయినది.

మా అభిమాన మిత్రులైన టోకు వ్యాపారులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాము.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor [illegible] Prasad. Phone : Vijayawada 566 [illegible] 5/26

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం ఫిబ్రవరి 4, 1968

రేడియో ఐసోటోపులు-వాటి ప్రయోజనాలు

పరమాణువు విస్తారమైన శక్తిని జనింప చేస్తుంది. అదుపులో పెట్టి వాడితే పరమాణువు మానవుడికి శ్రేయస్సును కలుగ చేస్తుంది. అణువిద్యుచ్ఛక్తికి సంబంధించిన విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం ఈ విషయాన్ని సూచిస్తున్నాయి.

పరమాణువు యొక్క నిర్మాణం ఏంక్లిష్టమైనది. పరమాణువు వివిధంగా నిర్మింపబడిందో శాస్త్రజ్ఞులు పరిశీలన జరిపి తెలుసుకున్నారు. ఈ సమాచారం రేడియో ఐసోటోపుల ఉపయోగానికి దారి తీసింది. రేడియో ఐసోటోపులను కృత్రిమంగా తయారు చేస్తారు. వాటిని అనేక రంగాలలో అనేక కార్యాలకు ఉపయోగిస్తున్నారు. వైద్యం, పరిశ్రమ, వ్యవసాయం, శాస్త్రపరిశోధనల్లో వాటిని వాడుక చేస్తున్నారు.

భారత అణుశక్తి కార్యక్రమం యొక్క ప్రధానలక్ష్యం అణువిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటం. ఈ దేశలో చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించారు. అనతి కాలంలోనే, మనము భారీ అణువిద్యుత్ కర్మాగారాలను పని చేయిస్తారని అనుకుంటున్నారు. మరో ముఖ్యమైన లక్ష్యం ఏమిటంటే రేడియో ఐసోటోపులను ఉత్పత్తి చేసి వాటిని వివిధ ఐసోటోపులను ఉత్పత్తి చేసి వాటిని వివిధ క్షేత్రాలలో ఉపయోగానికి పెట్టడం 1959 వ సంవత్సరం నుండి ట్రాంబేలోని భాభా అణుపరిశోధనా కేంద్రంవారు ఎరుపనా అనేకరకాల రేడియో ఐసోటోపులను ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్నారు. వాటిని దేశంలోని వివిధ క్షేత్రాలలో ఉపయోగిస్తున్నారు. అది వైద్యరంగంలో బ్రహ్మాండమైన అభివృద్ధికి దారితీసింది. పరిశ్రమలలో విస్తారంగా పనులు చేయగల్గారు. వ్యవసాయ రంగంలో ఉన్నతమైన పద్ధతులను ప్రవేశపెట్టగల్గారు. ప్రతి దిక్కులైన పరిశోధనలో అనేక కొత్త విషయాలను సాధించారు. భవిష్యత్తులో రేడియో ఐసోటోపులను ఉపయోగించుకోవటానికి కల అవకాశాలు విస్తృతంగా, అపారంగా ఉన్నాయి. ఈ వ్యాసం ధార్మిక శక్తిని ప్రసరం చేసే ఐసోటోపులు (రేడియో యాక్టివ్ ఐసోటోపులు) కథను చెబుతుంది.

వస్తువులన్నీ మూలపదార్థాలు అని పిలువబడే పరిశుద్ధమైన పదార్థాలతో తయారైనాయి. ఈమూల పదార్థాలు నూటపాలుగు ఉన్నట్టు మనకు తెలుసు. ప్రతి మూల పదార్థానికి దాని ప్రత్యేక లక్షణాలు ఉంటాయి.

పరమాణువులు

మూలపదార్థంలో అతిచిన్నదైన విడి రేణువుకు మూలపదార్థం యొక్క పరమాణువు అనిపేరు. పరమాణువులో ఆమూల పదార్థం యొక్క ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాలు ఉండే విధంగా పరమాణువును ఇంకా చిన్నదిగా విడగొట్టలేం. వివిధ మూలపదార్థాల పరమాణువులు చేరి వివిధ మిశ్రమ పదార్థాలను సృష్టిస్తాయి. ఒక మిశ్రమ పదార్థంలోని అతిచిన్నదైన విడి రేణువును అమిశ్రమ పదార్థం యొక్క అణువు (మాలిక్యూల్) అంటారు. అవిధంగా నీటి అణువులో రెండు ఉదజని పరమాణువులు, ఒక ఆమ్లజని పరమాణువు ఉన్నాయి.

అనగా పరమాణువు యొక్క నిర్మాణమే చాలా చిక్కుగా ఉంటుంది. పరమాణువులో మధ్యభాగం బరువుగా ఉంటుంది. దీనికి కేంద్రం (న్యూక్లియస్) అనిపేరు. కేంద్రంలో పరమాణువు యొక్క బరువు కేంద్రీకృతమై వుంటుంది. కేంద్రంలో ప్రోటాన్లు, న్యూట్రాన్లు అనే రేణువులు ఉంటాయి.

ప్రోటాన్లలో ధన విద్యుత్ ప్రవహిస్తుంది. న్యూట్రాన్లలో ఏవిద్యుచ్ఛక్తి రాసులలో తేడా ఉండటానికి కారణం పరమాణువుల కేంద్రాలలో ఉన్న న్యూట్రాన్ల సంఖ్యల్లో తేడా ఉండటమే.

కొన్ని ఐసోటోపుల కేంద్రాలు అస్థిరంగా ఉంటాయి. అవి వాటంతట అవే తమ అదనపు శక్తిని బైటికి విడిచి పెడతాయి. దానితో అవి కొంత స్థిరత్వాన్ని సంపాదించుకుంటాయి. సిద్ధాంతంగా ఈ అదనపు అణుశక్తి, అల్ఫా లేక బీటా రేణువులు అని పిలువబడే శక్తివంతములైన రేణువుల రూపంలోకాని గామా ధార్మిక శక్తి (గామా, రేడియేషన్) రూపంలో కాని విడుదల అవుతుంది. ఇలా స్వచ్ఛందంగా అణుశక్తి విడుదల అయ్యే క్రియకే రేడియో యాక్టివిటి ఐసోటోపులు అని పిలుస్తారు. ఐసోటోపులు అనిపేరు. ఈ లక్షణాన్ని ప్రదర్శించే ఐసోటోపులను ధార్మికశక్తిని ప్రసరం చేసే ఐసోటోపులు (రేడియో యాక్టివ్ ఐసోటోపులు) లేక రేడియో ఐసోటోపులు అంటారు.



ట్రాంబేలోని రియాక్టర్ పైరన్ దృశ్యం.

అల్ఫా రేణువులు హీలియంలోని కేంద్రాలు. ఈ కేంద్రంలో రెండు ప్రోటాన్లు, రెండు న్యూట్రాన్లు ఉంటాయి. ధన విద్యుత్ ప్రవాహాలు రెండు ఉంటాయి. అలా రేణువు రాసి నాలుగు యూనిట్లు. బీటారేణువు, శక్తి విడుదల అవుతున్నప్పుడు లేక ధార్మిక శక్తి నశించిపోతున్నప్పుడు కేంద్రంనుండి ఏచ్చే ఎలక్ట్రాను.

గామా కిరణాలు, ఎక్స్‌రేలను పోలిన దీనిలో ఒక ప్రోటాను, ఒక న్యూట్రాను అధికమైన శక్తికల ధార్మిక శక్తి (రేడియేషన్). ధార్మికశక్తిని ప్రసారంచేసే ఐసోటోని యొక్క కేంద్రం అదనపు శక్తిన్ని విడుదల చేస్తుంది, నశిస్తుంది. లేక భిన్నభిన్నమై పోతుంది. దానితో చివరకు సుస్థిరమైన కేంద్రం ఏర్పడుతుంది. నశించిపోయే ఈ కార్యంలో అల్ఫారేణువు కాని బీటారేణువు కాని విడుదలైతే మొదట మూల పదార్థం యొక్క కేంద్రం మరొక మూల పదార్థం యొక్క కేంద్రంగా మారిపోతుంది.

రేడియో ఐసోటోప్ క్షీణించిపోవటం ఒక రెండు ప్రకారం జరుగుతుంది. ధార్మిక శక్తిని ప్రసరంచేసే మూల పదార్థమేదైనా తీసుకుందాం. ఆ మూల పదార్థంలో పరమాణువులు చాలా ఎక్కువగా ఉంటే, ఈ పరమాణువులన్నీ ఒకే మాదిరిగా ఉన్నప్పటికీ అవి ఒక ఇచ్ఛితమైన వేగాన్ని అనుసరించి నశిస్తాయి. ప్రారంభంలో ఉన్న మొత్తం పరమాణువులలో సగం ఆ ప్రత్యేక రేడియో ఐసోటోపు యొక్క అర్ధ జీవితం అని పిలువబడే కాలవ్యవధిలో నశించిపోతాయి. రెండు అర్ధ జీవితాల ఆధారున, మొదట ఉన్న ధార్మిక శక్తి పరమాణువుల సంఖ్యలో నాలుగోవంతు మాత్రమే మిగిలివుంటాయి. ఉదాహరణకు శుద్ధమైన రేడియో ఫాస్ఫరస్ (రాసి సంఖ్య 32) ను కొంత మొత్తాన్ని తీసుకుందాం. సుమారు పద్నాలుగు రోజుల ఆధారున పరమాణువులలో సగం నశించిపోతాయి. ఆవిధంగానే సుమారు 28 రోజుల ఆధారున మొదట ఉన్న పరమాణువులసంఖ్యలో నాలుగోవంతు సంఖ్య పరమాణువులుమాత్రమే మిగిలి వుంటాయి.

ప్రకృతిలో సుమారు నిజ రేడియో ఐసోటోపులు ఉన్నాయి. ఇవి చాలావరకు సీసం, బిస్మత్, థోరియం, యురేనియం వంటి బరువైన మూల పదార్థాల ఐసోటోపులు.

కృత్రిమంగా ఉత్పత్తి

రేడియో ఐసోటోప్‌లో పెక్కింటిని కృత్రిమంగా ఉత్పత్తి చేయవచ్చును. ఇందులకు అణు సంబంధమైన ప్రక్రియలను ఉపయోగిస్తారు. నుస్థిరమైన కేంద్రాలపై ఎక్కువ శక్తితో నిండివున్న రేణువులను— ప్రోటాన్లు అల్ఫారేణువులు లేక డ్యూటెరాన్లు (హైడ్రోజన్ యొక్క బరువైన ఐసోటోప్— అతి ముఖ్యమైన అణు రియాక్టర్‌లో

(II వ పేజీ చూడుడు)



పుట్టుకురుపు మొదలయిన వ్యాధితులపై ఐసోటోపులు ప్రసరింపజేసే కోబాల్ట్ చికిత్సాయంత్రం.

దేశోద్ధారకుని దివ్య సూక్తులు

లీలా సూత్రధారుని మహా నాటక ప్రదర్శన కాద్యంతములు కనుపట్టవు.

* * *

దివ్యదృష్టితో మహాకాల స్వరూపము నవలోకించునపుడు భరత రణక్షేత్రమునందు విజయునకు గలిగిన విషాదయోగమే భౌతికయోగబద్ధమైన మానవ హృదయమునందు గలుగుచుండును.

* * *

పరమేశ్వరుడు వ్యక్తులను, జాతులను పరాపేక్ష లేకయే సుఖముల ననుభవించుటకు సదుపాయములను గల్పించినను, మానవ హృదయమునకు పరావలోకనమే సుఖసాధనముగ గన్పించుచున్నది.

* * *

ప్రపంచమునందు సకల జీవములును స్వకర్మానురూపమైన ఫలము ననుభవించుచున్నవి.

* * *

ప్రకృతి సంపన్నములైన పాశ్చాత్య దేశములు తత్త్వాన్వేషణమునకు పూనుకొనుటయును ప్రకృతి సంపద్విలసితములైన ప్రతీచి దేశములు ప్రకృత్యన్వేషణమునకును బూనుకొనుటయును సహజము.

* * *

ప్రపంచావృతమైన మహామతములకు ఆసియాఖండము జనన స్థలము.

* * *

ఆసియాఖండ వాసులయిన బుద్ధదేవుడు, లావోత్సే, ఏసుక్రీస్తు, మహాత్ముడు పరమేశ్వర సామ్రాజ్య స్థాపకులు.

* * *

ప్రపంచ సంస్కారమునందు భారత సంస్కార మపూర్వము. అతిప్రాచీనమయిన భారత సంస్కారము విఘ్నపరంపరలు సంప్రాప్తమైనను అవిచ్ఛిన్నముగ భారత హృదయమునందు ప్రవహించుచు సనాతన ధర్మచైతన్యమును సంరక్షించుచున్నది.

* * *

ప్రాచీన కాలమునందు అస్సీరియనులు యవనులు రోమనులు స్థాపించిన మహాసామ్రాజ్యము లంతరించినను సామ్రాజ్యముల సంస్కార స్వభావము ప్రపంచ ప్రవృత్తియందు గోచరంబగుచున్నది.

* * *

ఆదిమగ్రంథమైన వేదమును నిర్దుష్టముగ ననేక శతాబ్దములుగా పాడగలిగిన ప్రతిభయే భారత సంస్కార చైతన్యమునకు నిదర్శనము.

* * *

భారత సంస్కారమునకు సాత్త్వికమైన జైన బౌద్ధ మత సంస్కారవాసనయును, ప్రచండమైన జైన బౌద్ధ మతసంస్కార వాసనయును, రాజసమైన క్రైస్తవమత సంస్కార వాసనయును సంక్రమించినవి. ఆ సంక్రమణము భారత సంస్కారమున కనిర్వచనీయమైన శోభను గలుగజేసినది.

(దుందుభివారి సంవత్సరాది పంచిక ప్రస్తావన—1922)

నిద్రలో విదేశ భాషలబోధన

నిద్రలోవున్న సమయంలో విదేశ భాషలను విజయవంతంగా నేర్చుకోవచ్చునని మాస్కో ప్రచురణలు రుజువు చేసారు. కాని యీ పద్ధతికి విద్యార్థులు నిగల పూటకూడా శ్రద్ధతో పాటు పడడం అవసరం.

మాస్కోలోని వాస్తోపీడియా లేబోరేటరీలో విద్యార్థులు వారానికి నల్గురాత్రులు గడిపి కొన్ని ఇంగ్లీషుపదాలను మనసం చేస్తారు. ఈప్రయోగాలు సెప్టెంబరు మాసంలో ప్రారంభింప బడ్డాయి. పరీక్షలు జరుపబడ్డాయి. టెలిఫోన్ల మీదకూడా వారు ఇంగ్లీషు భాషలో సంభాషణలు జరుపగలిగారు.

ఈప్రయోగం యిలా జరుపబడింది రేకోరేటరీలో రాత్రి తొమ్మిదిగంటల కల్లా నిశ్శబ్దంగా వుంటుంది. ప్రతి పడకదగ్గర వుండే ఏంప్లిఫయర్‌మీద శబ్దం వినుకుతుంది. "ఈ పదాలు మనసం చేసుకోండి...." విద్యార్థులు పుస్తకాలు చేతనుచ్చుకొని పడుకుంటారు. టేప్‌కార్డులలో విన బడే పదాలను పలుకుతూ వుంటారు. ఒక పావుగంట తర్వాత దీపాలు ఆరిపోతాయి. అతర్వాత కూడ టేప్ రికార్డులోని ఇంగ్లీషు పదాలు విన బడుతూనే వుంటాయి.

విద్యార్థులు మేల్కొనడానికి ముందు 20 నిముషాలముందు కూడా మళ్లీ టేపురికార్డులోని ఇంగ్లీషు పదాలు వినిపింపబడుతాయి. మేల్కొనగానే విద్యార్థులు తమకు ఆపదాలు చక్కగా గుర్తున్నట్లు తెలుసుకొంటారు. వీరిని పరీక్షించిన డాక్టరు, యీ పద్ధతివల్ల విద్యార్థుల ఆరోగ్యానికి యేవిధంగానూ దెబ్బ తగులటం లేదని అంటున్నారు.

ప్రొఫెసర్ డరోతీ హాడ్జ్‌కిన్

ఎ. డబ్ల్యు. హాన్‌లెట్

పదార్థంలో అణువుల సంస్థితిని పరిశీలించేందుకు ఎక్స్‌రే క్రిస్టలోగ్రఫీ పద్ధతిని ఉపయోగించే వారిలో అనన్య లక్షణాలు కొన్ని ఉండడమవసరం. విశేషించి పరిశీలించవలసిన అణువులు చాలా వుండి, వాట యేర్పాటు ఎవరికీ తెలియనిదయిన సందర్భాలలో యీ విశిష్ట లక్షణాల అవసరం మరీ యెక్కువ.

పరిశీలన కవ్వితంగా జరగాలి. క్లిష్టమైన లెక్కలంటే భయపడరాదు. ఆంతేకాదు, ఊహాశక్తి అవసరం. వారాలూ, నెలలూ కాక సంవత్సరాల పాటు అవిరళ కృషి చెయ్యాలి. రసాయన శాస్త్రం కొద్దిగా తెలిసి వుండాలి. ఉండడానికి వీలులేదని సాధారణంగా లోకమంతా అనుకునేవి కూడా ఉండే అవకాశముంటుందన్నదమ్మకమిముండలి ఈశాస్త్రంలో కృషి చేసేవారికి.

ప్రొఫెసర్ డరోతీ క్రోఫుట్ హాడ్‌కిన్‌లో యీ లక్షణాలన్నీ ఉన్నవి. వీటన్నింటి కంటే ముఖ్యమయినది నిశిత పరిశీలనా దృష్టి. ఈ దృష్టి కారణంగానే మిగతా శాస్త్రవేత్తల కంటే ఆమె మిన్న అయినది. పలురకాల జీవపదార్థాలలోని అణు నిర్మాణాన్నీ, ఇతర పదార్థాలలోని అణువులనూ ఆమె 35 సంవత్సరాల పరిశీలించే కృషిలో ఈ నిశిత దృష్టియే ఆమెకు సహాయపడినది. ప్రయోజనకరమైన గడ్డు సమస్యలను పరిష్కరించడానికే ఎప్పుడూ యత్నించడం ద్వారా తన సామర్థ్యాలకు ఆమె పదును పెట్టినారు.

నిజమే— యీ అలవాటు ఆమెకు సహాయ పడింది ఇంతవరకూ ఎక్స్‌రే క్రిస్టలోగ్రఫీ ఆమె కృషిలోనూ, ఎక్స్‌రే స్పటిక పరిశీలన పడివుంటుంది. పిల్లలు రకరకాల వాద్యాలతో ఏమంత పెద్దశాస్త్రం కాదు. అయితే నలను కూడా మైలురాళ్లనదగినవి— పెన్సి కాలక్షేపం చేస్తూండగా పెద్దలు జబర్లు యీ శాస్త్రం పుస్తకాలు బ్రిటన్‌లోనే యేర్పడినవి చాలావరకూ. 1942 లో నిరాటంకంగా కొనసాగించేది. మరణించిన సర్ విలియమ్ బ్రాగ్, వారి కుమారుడు సర్ లారెన్స్ బ్రాగ్ ఈ శాస్త్రం లో కృషి ప్రారంభించారు. 1915 నోబెల్ బహుమతి వీరిద్దరూ పంచుకున్నారు. ఈ శాస్త్రంలో యీనాడు జరుగుతున్న పరిశోధనలలో చాలావాటిలో వారి ప్రభావం కనిపించుతుంది. ప్రొఫెసర్ హాడ్జ్‌కిన్ తొలుత కేంబ్రిడ్జ్‌లో జెన్నలతో కలిసి పనిచేశారు. జెర్నల్ సర్ విలియమ్ పద్ధ పనిచేశారు. 'మాంసకృత్తు' స్వరూపాన్ని విశదంచేసే మొదటి బొమ్మను ప్రొఫెసర్ హాడ్జ్‌కిన్, జెర్నల్ 1933 లో రూపొందించారు.

ప్రొఫెసరు హోడ్జ్‌కిన్ విజయాలలో గణనీయమయినది ఏ పదార్థం యొక్క నిర్మాణాన్నయినా ఎక్స్‌రేల సహాయంతో విశదం చేసే పద్ధతిని కనిపెట్టడం. ఒక పదార్థంలోని రసాయనాలను సాధారణంగా, రసాయన శాస్త్రవేత్తలు నిర్ధరిస్తారు. అణువులు ఏ పద్ధతిన నిర్మితమయివున్నదీ ఆ తరువాత కనిపెడ్తారు.

మాంసకృత్తు మధ్యలోని అణువు ఎట్లా వుంటుందీ?— 1949 లో బి 12 విటమిన్ గురించి ప్రొఫెసర్ హాడ్జ్‌కిన్, ఆమె సహచరులు పరిశోధనలు ప్రారంభించేనాటికి ఎవరికీ తెలియదు. బి 12 విటమిన్ నిర్మాణం వివరాలను అన్నింటినీ కనిపెట్టడానికి వారికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది. క్రిస్టలోగ్రఫీలో వారు సాధించిన ఘన విజయమిది. వైద్య శాస్త్రానికి ఉపయోగపడుతున్న ఫలితాలను వారు సాధించారు. మందులను తయారు చేయడానికి మాత్రమేకాక, మానవ శరీరాంతర్భాగాల నిర్మాణం వివరాలను తెలుసుకొనడానికి కూడా ఉపయోగపడుతున్నవి ఈ ఫలితాలు.

వైద్య శాస్త్రంలో చాలా ప్రాముఖ్యం వున్న 'ఇన్సులిన్' మాంసకృత్తిని గురించిన పరిశోధనలను ప్రొఫెసర్ హాడ్జ్‌కిన్ 1936 లోనే ప్రారంభించారు. ఆ పరిశోధనలు కొన్ని సంవత్సరాలు జరిగినవి. హెమోగ్లాబిన్ వివరాలను కనిపెట్టడానికి డాక్టరు పెరుటజుకు 30 సంవత్సరాలు పట్టినది— ప్రొఫెసర్ హాడ్జ్‌కిన్ పరిశోధనలు అంతకంటే కూడా క్లిష్టంగా తయారయినవి. ఇప్పుడు కూడా యీ పరిశోధనలు చేస్తున్నారు.

త్రాగుబోతులు - వ్యాధులు

మద్యం విపరీతంగా సేవించేవారు పలు వ్యాధులకు గురికావచ్చివుంటుంది. వారు త్రాగేది స్కాచ్, సోడా, మార్టిని, జిన్, బిట్టర్స్ కావచ్చును. లేదా ఉత్తరీకరయిన కావచ్చును.

ఏది త్రాగినా త్రాగుబోతులకు కాలేయానికి వ్యాధివస్తుంది. వారికి రక్తపుపోటు విపరీతంగా ఉంటుంది. వీటితోపాటు వారికి ఇతర వ్యాధులుకూడా తరచు వస్తుంటాయి ఈ వ్యాధులలో ఉబ్బసం, మధుమేహం, వ్రణాలు ఎముక్కగునవి ఉన్నాయి.

అమెరికా వైద్యసంఘంవారు, ఇటీవల సమావేశమైనప్పుడు విపరీతమైన త్రాగుడు దీర్ఘవ్యాధులమధ్య సంబంధం ఉన్నదని నిరూపించే వివరాలను ప్రకటించారు. సుమారు రెండువేలమందిని పరీక్షించి వారి నిర్ధారణకు వచ్చారు. వీరిలో సమస్యగా తయారైన త్రాగుబోతులు (అనగా విపరీతంగా త్రాగేవారు) మొదలుకుని అసలు త్రాగనివారు, మితంగా త్రాగేవారివరకు ఉన్నారు.

(ఏ. ఏ. ఎన్. ఎస్. ప్రతినిధి)

త్రాగేవారిని, త్రాగనివారిని సరిసమాన సంఖ్యలో ఎన్నుకున్నారు. ప్రపంచంలోని బ్రహ్మాండమైన పారిశ్రామిక సంస్థలలో బ్రహ్మాండమైన పారిశ్రామిక సంస్థలలో ఒకటైన డ్యూపాంట్ కెమికల్‌కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులారులే పనివారిలో నుండి వీరిని ఎంపికచేశారు. ఇందులో వయస్సు, లింగభేదం, ఒకేరకమైనవృత్తిలో ఉండటంవంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్నారు.

సుమారు వెయ్యిమంది త్రాగుబోతులలో మూడింట ఒక వంతుమందికి రక్తపుపోటు ఎక్కువగా వున్నది. త్రాగనివారు, మితంగా త్రాగేవారిలో వెయ్యిమందిని పరీక్షించిచూస్తే వారిలో ఒక్కరి సూటవలైనా ఎనిమిదుగురికి మాత్రమే ఇటువంటి బాధ ఉన్నది.

కాలేయానికివచ్చే 'సిర్రాసిస్' వ్యాధి (ఇది ప్రాథమికంగా త్రాగటంవల్ల వచ్చే వ్యాధి అని అన్ని దేశాలవారు గుర్తించారు) తప్పకత్రాగే ఇరవై తొమ్మిదిమందికి ఉన్నదని గుర్తించిన వర్గంలో ఒకే ఒక వ్యక్తికి ఈ జబ్బు ఉన్నది.

త్రాగటంవల్ల మరో పదకొండు జబ్బులకు తక్కువ లేకుండా వస్తాయని ఈ పరిశీలనవల్ల తేలింది. ఈ జబ్బులలో రొమ్ము పడిపోవడం, ఎంఫిసెమా (ఊపిరితిత్తులకు సంబంధించిన ఒక వ్యాధి), మధుమేహం మున్నగునవి ఉన్నాయి. వీటికితోడు త్రాగనివారిలోకన్న త్రాగేవారిలో వ్రణాలు (అల్సర్) రావటం రెండు రెట్లు ఎక్కువ.

హృద్రోగాలు త్రాగనివారిలోకన్నా త్రాగేవారిలో 30 శాతం ఎక్కువ. త్రాగనివారు, మితంగా త్రాగేవారికన్నా విపరీతంగా త్రాగేవారిలో ఉబ్బసం 70 శాతం ఎక్కువగా కనబడుతున్నది.

అనగా అసలు త్రాగకపోయినా, మితంగా త్రాగినా ఎటువంటి ఇబ్బంది ఉండదనే అభిప్రాయం మనకు కలుగుతుంది. తప్ప త్రాగేవారికే ఈ అనర్థాలు వాటిల్లుతాయి.

ఈ పరిశీలనను వైద్య సంఘం సభ్యులైన డాక్టర్ సిట్నిపెల్, డాక్టర్ పి. ఎ. డి. ఆలోంజోలు జరిపారు.

ఆయుర్దాయంపెరగడానికిసూచనలు

(ఏ. ఏ. ఎన్. ఎస్. ప్రతినిధి)

ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహించని దేశాలల్లోనే క్షయ, మలేరియా, గ్రహణిపింట జబ్బులవల్ల మనుష్యులు విపరీతంగా మరణిస్తుండే వారు. ఐరోపాయొక్క 'సంవత్సరయుగం' అని పిలువబడుతున్న ఈయుగంలో శాస్త్ర పరిశోధనలు జరిపి ఈ వ్యాధులను అదుపులో పెట్టగల్గారు. కాని వైద్యులకు ఇప్పుడు మరొక తెలివచ్చి పడింది. అది 'ప్రయాస' (స్ట్రెస్) పల్ల కలుగు తున్నది.

హృద్రోగాలు, మానసిక వ్యాధులు, ఇతర వ్యాధులు ఈనాడు ఎక్కువై పోయాయి. అందువల్ల పలువురు ఇదివరలో కన్న ఎక్కువ కాలం జీవించవచ్చును కాని ఆయుః ప్రమాణాన్ని పెంచుకోలేరు.

పలువర్ధమాన దేశాలలో మనిషి సగటు ఆయుర్దాయం సుమారు పాపుతూండం పెరిగింది. కాని ఈనాడు ఏభై యైదు సంవత్సరాల మనిషి, సూర్యోదయం అదే వయసులో ఎంత ఆయుర్దాయం మిగిలివున్నదో అంతకు రెండుమూడేళ్లు మించి గ్రాలడు.

విద్యావంతులు ఎక్కువ చేరితే అక్కడి 'ప్రయాస' లో మార్పు వస్తుంది. సూక్ష్మంగా చెప్పుకోవాలంటే దీని అర్థం మనిషి మొత్తం 'అలిగి, శిథిలమై పోవటం' జీవితంలో కలిగే అనుభవాలు, అవయవాలు సక్రమంగా పనిచేయక పోవటం, మనస్సుపై పని చేసే ప్రభావాలు—ఇవన్నీ చేరి మనిషిని ఈ స్థితికి తెస్తాయి. సవరణకు పట్టుతాలోళక టాలు ఎప్పుడూ రోదచేస్తూ ప్రయాసలు చేస్తుంటాయి. అందువల్ల మనిషి 'తనంతటనే అలిగి పోవాడు' అని పలువురు సిద్ధాంతీకరించారు.

నిజానికి ఇప్పుడు ఈ సిద్ధాంతంలో నిజం లేనట్టు కనబడుతున్నది. వన్నాళ్ళాయుష్కం మరో కట్టుకథను కూడా నమ్మకూడదన్నది. ఎప్పుడూ మనిశాంతి లేకుండా ఉండే నగర వాసుల కన్నా గ్రామస్థులకు మానసికవ్యాధులు తక్కువ అని అనుకునేవాళ్ళం. కాని నిజానికి గ్రామస్థులకే మానసిక వ్యాధులు ఎక్కువ అని స్పష్టం వారులు గ్రామీణవాసులపై జరిపిన పరిశీలన తెల్పింది.

పూర్వం రోజుల్లో 'నత్తెలుబారి వారి తంతి లిక్క' లనే పదాన్ని ప్రయోగిస్తుండేవారు. ఇప్పుడు వైద్య సంబంధమైన స్థితిగతులగతరకు గుర్తింప బడుతున్న దానికే ఈ పదాన్ని ప్రయోగిస్తుండే వారు.

అమెరికా డాక్టరు బకరు అనేక ప్రయోగాలు జరిపి 'ప్రయాస' మనిషి ఆయుః ప్రమాణాన్ని తగ్గించటానికి ఉపయోగపడుతుందని తెలుసుకున్నారు.

శ్రీ జార్జి అల్లెన

'స్ట్రెస్' అనే పదాన్ని పరిసర వాతావరణంలో నడే నడే మార్పులు రావటం అని ఒకయన నిర్వచించారు.

ఒహియోలోని క్లెవిలాండ్ మానసికరుగ్మతల సంస్థలో పని చేస్తున్న డాక్టర్ జె. ఎం. ఆర్డీ ఎలుకల పై ఈప్రయోగాలు జరిపారు. ఒకయన వాటిని ప్రయాస కలిగించే క్లిష్ట పైన పరిస్థితులలో ఉంచారు.

అనుకున్నట్లుగానే శూన్యపరిస్థితులు ఎలుకల నడవడికలో, దేహంలోని రసాయనిక ప్రక్రియలలో మిటబాలిక్ ప్రక్రియలలోమార్పులు తెచ్చాయి. కాని 'ప్రయాస' కు లోనైన ఎలుకలు మామూలు ఎలుకల కన్నా ఎక్కువ కాలం జీవించాయి.

ఎన్నో ఎలుకలను తీసుకుని వాటిపై పెద్ద మోతాదులో ధార్మికశక్తిని ప్రయోగించారు. అప్పుడు ఈఫలితం వచ్చింది. [illegible] ధార్మిక శక్తి ప్రయోగింపబడని ఎలుకల కన్నా ప్రమాణం తక్కువగ ఉన్నమాట నిజమే. కాని ధార్మిక శక్తిప్రయోగింప బడిన ఎలుకలను మాత్రమే తీసుకుంటే వాటిలో 'ప్రయాస' కు లోనైన ఎలుకలు అంతకన్నా ప్రశాంతంగా బ్రతికిన ఎలుకల కన్నా ఎక్కువ కాలం బ్రతికాయి.

మానవుల వృద్ధాప్యాన్ని గురించి పరిశీలన జరుపుతున్న ప్రపంచ శాస్త్రజ్ఞులు ఈ ప్రయోగాలలో తిరిగి తమ పరిశోధనను మొదలెట్టారు. ప్రారంభించివున్నారు.

అందుకు కారణం ఏమిటి? ఈప్రయోగాలు జరిగి, 'శిథిలమైపోయే' సిద్ధాంతాన్ని రోసే రాజనులమై కాకుండా వృద్ధాప్యానికి సంబంధించిన మరో సిద్ధాంతంపై కూడా వెలుగును ప్రసరింప చేస్తున్నది. ఈ సిద్ధాంతం వృద్ధాప్యం ((ప్రమాణాలు లేక జబ్బులను మిటోకాండ్రియా) పూర్తిగా జనన శాస్త్రానికి (జెనెటిక్స్) సంబంధించిన విషయం అని, [illegible] తల్లిదండ్రులవలనే వస్తుంది అతడిలో యౌవనం సిద్ధాంతం పరిశీలించబడుతుంది

(II వ పేజీ చూడుడు)

గ్రీకులతో సంబంధాలు

మహమ్మదీయుడు పరిపాలించిన అలెగ్జాండర్ ది గ్రేట్ భారతదేశపు వాయువ్య ప్రాంతంపరకు తన సైన్యాలను నడిపించాడు. కాని పలువురు ఇతర గ్రీకుసేనానులు, రాజులకు భారతదేశంతో నున్న హితమైన సంబంధాలు ఉండేవన్న సంగతి ఎవరికీ అంతగా తెలియదు. ఆ సంబంధాలు సృష్టించిన ఒరవడి నేటికీ నిలిచేవున్నది.

మగధ ఉత్తరభారతంలో మౌర్య సామ్రాజ్య పీఠంగా ఉండేది. ఆరోజుల్లో మగధలో గ్రీకురాయబారి ఉండేవాడు. ప్రపంచంలో సక్రమంగా ఏర్పాటు చేయబడిన మొట్ట మొదటి రాయబారులలో గ్రీకురాయబారి ఒకరు. ఆకాలంగురించి మనకు తెలిసినదాంట్లో చాలాభాగం అతడు గ్రీసుకు పంపిన వార్తలవల్లనే తెలుస్తున్నది. కాని ఇటువంటి రాయబారుల వరుసలో అతడు మొట్ట మొదటివాడు మాత్రమే.

క్రీస్తుశకం ప్రారంభం కావటానికి సుమారుగా మూడువందల సంవత్సరాల ముందు పశ్చిమ వంశంలోని ప్రముఖులలో ఒకడైన చక్రవర్తి చంద్రగుప్తుడికి ఒక గ్రీకురాకుమారి రాణి అయింది. అతోకుండా గ్రీకో—బాక్ట్రియన్ స్త్రీలు తమ యువనీలు గ్రీకులు స్థాపించిన బాక్ట్రియా దేశానికి చెందినస్త్రీలు—ఈదేశం ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో చేరిపోయింది) భారతచక్రవర్తులకు 'ప్రియపాత్రమైన కానుకలు'గా ఉండేవారని, భారత చక్రవర్తుల పరివారికులుగా వారు సంస్కృత నాటకాలలోకి ఎక్కారని సర్‌డబ్ల్యు.డబ్ల్యు.హాంటర్ తన గ్రంథం 'ది గ్రీక్ ఇన్ ఇండియా' లో వ్రాశారు.

క్రీస్తుశకం మొదట శతాబ్దంలో గ్రీకు సేనాని మెనాండర్ ఇప్పటి అఫ్ఘనిస్తాన్‌నుండి భారతదేశంలో ప్రవేశించాడు. అతడు వోడి పోయాడు. కాని భారతదేశంలో ఉండిపోయాడు. బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

పలువురు ఇతర భారత్—గ్రీకు రాజులు మందిరాన్ని నిర్మించారు. ఆయన హాంట్ సినాట్ ఆశ్రమం నుండి వచ్చారు. కుల కథాలో గ్రీకుల సంఖ్య పెరిగిపోవటంతో గ్రీకులు చేస్తున్న చర్చిని నిర్మించదలచి విరాళాలు విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ గవర్నరు జనరల్ వారైనా హేస్టింగ్స్ రు 2000 విరాళం యిచ్చారు. మరో అంత సొమ్మును బ్రిటిష్ జాతికి చెందిన తతిమా వారు యిచ్చారు. గ్రీసుకు జాతీయులు ఎనిమిది వేలు యిచ్చారు. ఈవన్నిందు వేలలో 1780 లో ఒక చర్చిని నిర్మించారు.

కాని బ్రిటిష్ ఇండియాలోని మారు మూల ప్రాంతాలలో పని చేస్తుండే గ్రీకువ్యాపారుల ప్రయోజనాలు, స్థానిక బ్రిటిష్ వ్యాపారుల ప్రయోజనాల మధ్య సంఘర్షణ ఏర్పడింది. ఈ బ్రిటిష్ వ్యాపారులలో ఈస్టిండియా కంపెనీవారి స్థానిక ప్రతినిధులు కూడ ఉన్నారు. కంపెనీ ఉద్యోగులలోని క్రింది తరగతులవారు ఇటువంటి 'వివేకియుల' పట్ల విద్వేషాన్ని చూపిస్తుండేవారు. గ్రీకులను వెళ్ళగొట్టటానికి వారు ప్రయత్నించారు.

గ్రీకు పర్యకులు ఫాదర్ పార్తినియోకు విజ్ఞప్తులు చేసుకున్నారు. ఫాదర్ పార్తినియో ఆపరియోలోని గ్రీకు ఆస్పాటిక్ చర్చికి పెద్ద ఆయన గ్రీకు వ్యాపారులవిజ్ఞప్తులను పురస్కరించుకొని గవర్నరు జనరల్ హేస్టింగ్స్‌కు ఒక దరఖాస్తు పంపుకున్నారు. అందులో ఆయన ఇలా వ్రాశారు.''భారత దేశంలోని అనేక స్థానాలలో చెల్లా చెదురై వున్న గ్రీకుల సంఖ్య వేలై, తప్పితే వేలై యున్నారుకు మించదు. వారు కష్టపడి పనిచేసే నిరాడంబరులు. వారు అర్బుదారీ మనుష్యులు కారు. వారు తమ వివిధ సామర్థ్యాలు, పరిస్థితులు నీతిమంతులకు వర్తకం చేసే ఇటువంట సామాన్య మార్గాలకే కట్టుపడి పని చేయటం తప్ప సొట్టి పోషించుకోవటానికి తమ చర్చి పోషణకు తోడ్పడటానికి మరో మార్గం లేదు. చర్చిని పోషించడం వారికి తప్పని సరి.''

ఫాదర్ పార్తినియో కలకత్తాలోని ఈస్టిండియాకంపెనీ ఉన్నతాధికారులకు కూడా వారి విషయాన్ని విన్నవించారు.

వారెన్ హేస్టింగ్సుకు స్వయంగా గ్రీకు అంటే సానుభూతి ఉండేది. ఆయన వారి ఇక్కట్లులను తొలగించటానికి ప్రయత్నించారు. ఆవిధంగానే ఆయన సహచరులు, వారసులుకూడా ప్రయత్నించారు.

కాని కంపెనీ ఉద్యోగులలోని క్రింది వార్గాల వారితో సంఘర్షణ కొనసాగుతూ వచ్చింది. గ్రీకుల కష్టాలు ఎక్కువైనాయి. 19వ శతాబ్దం తొలిసంవత్సరాలలో వాణిజ్యం నుండి గ్రీకు వ్యాపారులను నిష్క్రమింపజేయటం జరిగింది.

రేడియో ఐసోటోపులు

(I వ పేజీ తరువాయి)

సుస్థిరమైన మూల పదార్థాల మీద కిరణ్యాట్రాన్లను వంపించటం. వివిధ మూల పదార్థాలకు చెందిన ధార్మిక శక్తిని ప్రసరింపచేసే ఐసోటోపులు సుమారు నూరింటిని, అణురియాక్టరులో తగు లక్ష్యాలపైకి న్యూట్రాన్లను వంపించి ఉత్పత్తి చేస్తున్నారు.

అణు సంబంధమైన ప్రక్రియలద్వారా ఉత్పత్తి చేసే రేడియో ఐసోటోపులను వివిధ ఉపయోగాలకు తగిన బాహ్య లేక రసాయనిక రూపాలకు మార్చాల్సి వున్నది. రేడియో ఐసోటోపులను పరిశుద్ధం చేయటం అత్యంత నైపుణ్యంలో కూడిన క్లిష్టమైన కార్యం. ధార్మికశక్తిని ప్రసరింపచేసే వస్తువులు పెద్ద మొత్తాలలో ఉన్నప్పుడు విషప్రభావాన్ని చూపిస్తాయి. ఆ వస్తువులు ప్రసరింపచేసే ధార్మిక శక్తిని ఇష్టం వచ్చినట్టు దేనికి తగులనిస్తే ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుంది. అందువల్ల దూరం నుంచి అదుపులో పెట్టే పద్ధతుల ద్వారా ప్రత్యేకంగా రూపొందించబడిన రక్షణగల గదులలో పరిశుద్ధమైన రేడియో ఐసోటోపు వస్తువులను తయారు చేయటం, పెద్దమొత్తాన ధార్మిక శక్తిని ప్రసరింపచేసే వస్తువులను తయారు చేయటం జరుగుతున్నది.

ఉపయోగాలు

రేడియో ఐసోటోపులను అనేక కార్యాలకు ఉపయోగిస్తున్నారు.వాటినివైద్యశాల, పరిశ్రమలలో, వ్యవసాయంలో, శాస్త్ర పరిశోధనలో ఉపయోగిస్తున్నారు. ఈ క్షేత్రాలలో రేడియో ఐసోటోపులను ఎక్కువగా జడతేసే వస్తువులు (ట్రేసర్లు)గా ఉపయోగిస్తున్నారు. పెద్ద మొత్తంలో రేడియో ఐసోటోపులను ధార్మిక శక్తిని ప్రసరింపచేసే సాధనాలుగా కూడా ఉపయోగిస్తున్నారు.

ధార్మికశక్తిని ప్రసరింపచేసే ఐసోటోపు, ధార్మికశక్తిని ప్రసరం చేయని ఐసోటోపు రసాయనికంగా ఒకేలా ఉంటాయి. ఐసోటోపు విడివస్తువు, ఒకారచనలో, రసాయనిక ప్రక్రియలలో ఎటువంట మార్పులు వచ్చినప్పటికీ ఐసోటోపు తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ఉదాహరణకు ఇనుము యొక్క ఐసోటోపును. కరిగిన పెద్ద ఉక్కు ముద్దలో పెరిగే ఆ లోహాన్ని చల్లబరిచి, రేకులు తీసి, యంత్రాలలో పెట్టినప్పుడు కూడా ఆ ఐసోటోపు లోపలోనేఉంటుంది. దాని ధార్మికశక్తి లక్షణాలు అలాఉంటాయి.

ధార్మికశక్తిని ప్రసరింపచేసే ఐసోటోపుల నుండి వెలువడే ధార్మికశక్తిని గీజర్‌ముల్లర్ కౌంటర్లు, సింటిలేషన్ కౌంటర్లు మున్నగు విద్యుత్పరికరాలను ఉపయోగించి లేక ఫోటోగ్రాఫిక్ ఫిల్ములను ఉపయోగించి కనిపెట్టవచ్చును, కొలవవచ్చును.

ఆ ఐసోటోపు ఉన్న పరికరాలను కదల్చకుండా బైట నుండి తరచు ఎంతో బాగా తగిలేలా ఈ కొలతలను తీయవచ్చును. ఉదాహరణకు ధార్మికశక్తిని ప్రసరం చేసే బ్రోమైన్ కల ద్రవపదార్థాన్ని భూమిలో పాతిపెట్టబడిన గొట్టం మార్గంలో ఒక కొనలో ప్రవేశపెడితే, భూమిని త్రవ్వకుండా బైట నుంచే కౌంటర్లను ఉపయోగించి యీవస్తు గొట్టం మార్గం గుండా ద్రవ ప్రవాహాన్ని లెక్కపెట్టవచ్చును.

అనేక సందర్భాలలో మామూలు ప్రమాణాలనుసరించి చూస్తే పరిశోధనలకు ఉపయోగించే ధార్మికశక్తి వస్తువు పరిమాణం చాలా తక్కువ. కాని ఆ వస్తువు ప్రసరం చేసే ధార్మిక శక్తిని కనిపెట్టవచ్చును. ధార్మికశక్తి ఎంత ఉన్నదో కొలుచుకోవచ్చును.

ధార్మికశక్తి ఐసోటోపును ఉపయోగించి ఈ విధంగా సంక్లిష్టమైన భాష్య, రసాయనిక, జీవశాస్త్ర సంబంధమైన కార్యకలాపాల్లో వస్తువుల కదలికను, నడవడికను కనిపెట్టవచ్చును.

ధార్మికశక్తి, పదార్థాలలో బాహ్యమైన మార్పులను, రసాయనిక మార్పులను తెచ్చి పెడుతుంది. ఈ మార్పులలో రసాయనిక ప్రక్రియలను ప్రారంభింప జేయటం, సూక్ష్మజీవులు, పుట్టకురుపు కణాలను నశింప జేయటం మున్నగునవి ఉన్నాయి. ఈవిధంగా పెద్దమొత్తాన ధార్మికశక్తిని ప్రసరం చేసే వస్తువులను వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయంలో విస్తారంగా ఉపయోగిస్తున్నారు.

వ్యాధుల చికిత్స

జబ్బులను పోల్చుకోవటంలో ధార్మికశక్తి ట్రేసర్లను విస్తారంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యమైన ఉదాహరణలు—ధార్మికశక్తిని ప్రసరం చేసే సోడియం, క్రోమియమ్‌లతో రక్తం యొక్క ఘనపరిమాణం ఎంత ఉన్నదో, రక్తప్రసారానికి ఎంత వ్యవధి పడుతుందో పరిశీలిస్తారు. ధార్మికశక్తిని ప్రసరం చేసే ఇనుమును ఉపయోగించి రక్తానికి సంబంధించిన జబ్బులను పోల్చుకుంటారు. తీక్ష్ణశక్తి వంట ఎముకలైన దేహ ధర్మాలను పరిశీలిస్తారు.

కాలేయం, మూత్రపిండాల వంట దేహంలోని వివిధ భాగాలు, అవయవాలు ఎలా పని చేస్తున్నాయో రేడియో ఐసోటోపులను ఉపయోగించి తెలుసుకుంటారు. ఆవిధంగా వెన్నెరు, జబ్బులకు సంబంధించిన లక్షణాలను కనిపెట్టవచ్చును. కాలేయం, మూత్రపిండాల యొక్క సైజు, ఆకారాలను పరిశీలించటానికి కూడా రేడియో ఐసోటోపులను ఉపయోగిస్తారు. కణితుల చికిత్సకు ఉపయోగిస్తారు.

రేడియో థెరపీలో ధార్మికశక్తిని ప్రసరం చేసే బడిసను కొన్ని జబ్బుల చికిత్సకు విజయవంతంగా ఉపయోగిస్తున్నారు. రక్తానికి సంబంధించిన పుట్టకురుపు (పోలిసిథెమియావెరా) చికిత్సలో పోస్పరస్ 32ను ఉపయోగిస్తారు. పుట్టకురుపు ఒలిథెరపిలో కోబాల్ట్—60ని పెద్దమొత్తంలో ఉపయోగిస్తారు. ఈ ఐసోటోపు ప్రసరం చేసే గామాధార్మిక శక్తిలో ఎక్స్‌రేలకన్నా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

పరిశోధన సాధనలుగా వైద్యనిజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి రేడియో ఐసోటోపులు తెల్కరేసిన్న అవకాశాలను అందిస్తున్నాయి. వైద్యరంగంలో ప్రస్తుతం ఐసోటోపుల సహాయంతో జరుపబడుతున్న పరిశోధన ప్రధానంగా పుట్టకురుపు, స్పాండిలైటిస్, పుష్టిప్యాలను గురించి పరిశీలించి విజ్ఞానాన్ని సంపాదించటానికి ఉద్దేశింపబడింది.

ఒకటిరెండు సంవత్సరాలలో రేడియో ఐసోటోపులను వ్యవసాయరంగంలో అనేక కార్యాలకు ఉపయోగించారు. ధార్మికశక్తి ట్రేసర్లను ఉపయోగించి పరిశీలనలు జరపటం, వ్యవసాయరంగంలో ఉన్నతస్థాయిని పద్ధతులను ప్రవేశపెట్టడానికి దోహదపడింది.

ఐసోటోపులనుండి వెలువడే ధార్మికశక్తిని వెట్టకు పట్టే పీడను నశింపచేయటానికి ఆహార పదార్థాలను నిల్వచేయటానికి, తదితర అనేక పనులకు ఉపయోగిస్తున్నారు. ఐసోటోపు రేడియోగ్రఫీ మున్నగు వాటిలో, వ్యవసాయ పరికరాల్లో, ఎరువుల కర్మాగారాల్లో ఉపయోగించే పరికరాల్లో ఆటంకులను ఏకమాత్రం పాడుచేయకుండా పరీక్షించడానికి కూడా రేడియో ఐసోటోపులను ఉపయోగిస్తారు.

పరిశ్రమలలో రేడియో ఐసోటోపుల ఉపయోగం ఉన్నతమైన ఉత్పత్తి పద్ధతులను ప్రవేశపెట్టింది. యంత్రాలు ఎంతగా అరిగిపోయాయో కనిపెట్టడానికి కూడా వాటిని ఉపయోగిస్తారు. యంత్ర భాగాలు పాడైపోకుండా యంత్రాలను పరీక్ష చేయటానికి ఐసోటోపు రేడియోగ్రఫీ సులువైన, చౌక పద్ధతి. ఎక్స్‌రే యంత్రాల కన్నా రేడియోగ్రఫీ పరికరాలను పనిచేయించటం తేలిక, చౌక. చమురును అన్వేషణలో కూడా రేడియో ఐసోటోపులను ఉపయోగిస్తున్నారు. రేడియో ఐసోటోపు విద్యుత్ సాధనాలను దూర ప్రాంతాలలో ఉండే ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలలో ఉపయోగిస్తారు. ఉపగ్రహ విద్యుత్ సప్లయీలకు ఉపయోగిస్తారు. అభివృద్ధి చెందిన దేశాలలో కోబాల్ట్—60 నుండి వెలువడే ధార్మికశక్తిని నిల్వధన్యానికి పురుగులు పట్టకుండా ఉంచటానికి, ఆహారాన్ని, మందులను శుద్ధి చేయటానికి ఉపయోగిస్తారు.

జలశాస్త్రం (హైడ్రోలాజీ)లో నదులలో నీటి ప్రవాహాన్ని గురించి తెలుసుకోవటానికి, భూగర్భంలోని నీరు కదలిక, వనరులను గురించి రేవులు, పౌరాణ్యశాలలో మడ్డి కదలికను గురించి తెలుసుకోవటానికి రేడియో ఐసోటోపులను ఉపయోగిస్తారు. డామ్‌లలో సీపేజి మార్గాలను కనుగొనటానికి కూడా వాటిని ఉపయోగిస్తారు.

శాస్త్ర పరిశోధనలో రేడియో ఐసోటోపులను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

టాంబే సంస్థ కృషి

ట్రాంబేలోని భాభా అణు పరిశోధన కేంద్రం ఐసోటోపు విభాగం వారు ఎరువుగా సుమారు 350 వేర్వేరు ఐసోటోపు పదార్థాలను తయారుచేసి సరఫరా చేస్తున్నారు. వీటిలో అనేక రేడియో ఫార్మాస్యూటికల్స్ ఉన్నాయి. వాటిని భారతదేశంలో దాదాపు 60 వైద్య సంస్థలు వాడుతున్నాయి. వీరు తయారు చేస్తున్న అనేక రేడియో రసాయనిక పదార్థాలను, పరిశ్రమలు, శాస్త్ర పరిశోధనలో ట్రేసర్లుగా ఉపయోగిస్తున్నారు. సూపర్‌ఫాస్ఫేట్లు మున్నగు ఎరువులు, మిలాతియన్, పరాతియన్లవంట క్రిమి సంహార కూపధలపై రేడియో ఐసోటోపులను ప్రయోగించి వ్యవసాయ పరిశోధన సంస్థలకు సరఫరా చేస్తున్నారు. జీవరసాయనిక శాస్త్ర పరిశోధనలకు, వైద్య పరిశోధనలకు కావలసిన వస్తువులను కూడా తయారుచేసి సరఫరా చేస్తున్నారు.

ఐసోటోపు విభాగంవారు పారిశ్రామిక ఐసోటోప్ రేడియోగ్రఫీ కూడా పరికరాలను సరఫరా చేస్తున్నారు. రేడియోగ్రఫీ సర్వీసును అందజేస్తున్నారు.

వస్తువులపై గామా ధార్మికశక్తి ప్రభావాన్ని పరిశోధించటానికి పరిశోధన ప్రయోగశాలల్లో ఉపయోగించుకునే నిమిత్తం గామా ధార్మికశక్తిని ప్రసరంచేసే సర్వ పర్పాట్లు ఉన్న కుదిమట్టమైన అరలను కూడా సరఫరా చేస్తున్నారు.

రేడియో ఐసోటోపుల ఉపయోగంలో, వాటితో జాగ్రత్తగా వ్యవహరించటంలో ఐసోటోప్ విభాగంవారు శిక్షణ యిస్తారు. ఐసోటోపు ప్రయోగశాలల స్థాపనకు సహాయం చేస్తారు. వారు వివిధ రేవులు, వౌకాశ్రయాలలో నుండి కదలికను పరిశీలించటానికి భారీ ప్రయోగాలను జరిపారు. క్రీశైలం ఢాం, అలియార్ ఢాంల్లో సీపేజి మార్గాన్ని కనిపెట్టడానికి రేడియో ఐసోటోపులను విజయవంతంగా ఉపయోగించారు.

ఎలక్ట్రాన్స్ పరిశ్రమ అభివృద్ధి చెందుతూ ఉండటంతో పరిశ్రమలలోని వివిధ శాఖలలో రేడియో ఐసోటోపుల ఉపయోగాలు విస్తృతంగా పెరిగిపోగలవని అనుకుంటున్నారు.

ఆహారం పంపిణీలో లోపాలు

శ్రీ ఎం. ఎస్. దాబ్కే

భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు నుంచీ ఆహారసమస్యఉన్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి అధికారులు పరుసగా ఎక్కువ ఆహారాన్ని పండించండి ఉత్పత్తిని నిర్వహిస్తున్నారు. కాని ఈఉద్యమాలు విఫలమైనట్లుగా కన్పిస్తున్నాయి.

కొన్ని సమయాలలో ఆహారోత్పత్తి బాగా పెరుగుతున్నది. అయితే పెరుగుదల మానవ ప్రయత్నంవల్ల కాకుండా వానలు బాగా పడటంవల్ల సంభవిస్తున్నది. మనుష్యులు గట్టిగా ప్రయత్నంచేసి, జనాభా తలసరి వాడకం విపరీతంగా పెరిగిపోవటంవల్ల ఆ ప్రయత్నం కొరగాకుండా పోతే మనం కొంత ఊపశాంతిని పొందవచ్చును. కాని పరిస్థితి అవిధంగాలేదు. 1950నుండి 1965వరకు నడిచిన పదహేనేండ్ల సంవత్సరాలలో భారతవ్యవసాయరంగంలోపాలు సరి పెరుగుదల మొత్తం మీద 3.1 శాతం ఉన్నది. ఇందులో ఉత్పత్తిశక్తి పెరుగుదల 1.6శాతం ఉన్నది. మిగతాది సేద్యభూమి పెరగటంవల్ల ఎర్పడ పెరుగుదల. ఇప్పుడు మరికొంత నేలను సేద్యం క్రింపకి తెచ్చే అవకాశం కొద్దిగా ఉన్నదని కాబట్టి భారతదేశం ఉత్పత్తిశక్తిని పెంచుకోవటంద్వారా ఎక్కువగా ఆహారపదార్థాలు పుట్టవచ్చు.

భారతదేశం యొక్క స్థితి ఇలా ఉండగా, చైనా, తాయ్‌వాన్‌లలో భారతదేశంలో పాలుపరి అభివృద్ధి సుమారు 5శాతం ఉన్నది. మొదటి పంచవర్షప్రణాళికాకాలంలో (1950—51 నుండి 1955—56 వరకు) భారతదేశం సరియైన మార్గంలోనే వెళ్ళుతున్నట్టు కనబడింది. ఆ ప్రణాళికలో వ్యవసాయ రంగం పట్ల తగు శ్రద్ధను చూపించారు. ఆహారోత్పత్తి పెరిగింది. ఎర్వాలు బాగా పడటం అందుకు సాయపడింది. కాని రెండోప్రణాళికలో ఇతర పరిశ్రమలకు ప్రాధాన్యం యిచ్చి వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనితో ఆహారోత్పత్తి పెరుగుదల తగ్గింది. వర్షపాతం 1956, 1960 సంవత్సరాల మధ్య తక్కువ వ్యాంలధరలు సాగానికి సగం పెరిగిపోయాయి. ఈధరల పెరుగుదలకు పూర్తిగా ఆహారకొరతే కారణంకాదు. ఆర్థికవ్యవస్థకు చురుకు పుట్టించడానికి ప్రవేశపెట్టబడిన లోటు దరిద్రవ్య పద్ధతిని భారతదేశంలో మరీఎక్కువగా వాడుకోవటం జరిగింది. ధరల పెరుగుదలకు ఇదికూడా కొంత తోడ్పడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో (1960—61 నుండి 1965—66 వరకు) పరిస్థితి ఇంకా క్షీణించింది. 1963—64 సంవత్సరాన్ని మినహాయిస్తే ఆహారోత్పత్తి బాగా తగ్గిపోయింది. గోధుమలు, బార్లీ, బియ్యం వంటి భారత్‌లోని ప్రధాన ఆహారధాన్యాలన్నిటిలో ఉత్పత్తి తగ్గిపోయింది. దానితో భారతప్రభుత్వం ఆహారధాన్యాలను పద్ధతిమొత్తాలలో దిగుమతి చేసుకోవాల్సిరాగ. ఈ క్లిష్ట పరిస్థితికి స్వచ్ఛందంగ ఆహారవ్యాపారిని నిందించటం ప్రారంభించింది. వర్తకులు సరుకులు దాటివేసి, లాభాలు కొల్లగొడుతున్నారన్న ఆరోపణలను, ముఖ్యంగా కొంతమంది వ్యాపారులు జటువంటి నేరాలను చేస్తున్నప్పుడు, ప్రజలు తేలికగానే నమ్ముతారు. కాని నిజంగా అందరూ మోసగాళ్ళు, ద్రోహులు అని ఆరోపిస్తే ఆరోపణలు కాలంపెట్టి పరీక్షకు తట్టుకుని నిలబడలేవు.

